


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




ఆదిలాబాద్ 04-07-2026 శనివారం | సంపుటి : 13 | సంచిక : 245 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily
Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal
Follow us on



## ఏపి, తెలంగాణలో భారీ వర్షాలు

**మూడు రోజుల పాటు కురిసే అవకాశం**

**తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్,**

**కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో..**

**ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్**

**తీర ప్రాంతాల్లో అల్పపీడనం**

**హైద రాబాద్, జులై 3 (ఎంఎస్) :** ఉత్తర, పశ్చిమ బ ంగాళాఖాత ంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షా లు కురిసే

మిగతా 2లో

**క్వెట్టా, జూలై 3:** పాకిస్తాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బలోచిస్థాన్–ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా సరిహద్దులోని డానా సార్ ప్రాంతంలో వేగంగా వెళ్తున్న ప్రయాణికుల బస్సు అదుపుతప్పి లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ విషాద ఘటనలో 40 మంది ప్రయాణికులు మృతి చెందగా, మరో 8 మంది గాయపడ్డారు. వివరాల ప్రకారం, బస్సు అధిక వేగంతో ప్రయాణిస్తుండటంతో పాటు ప్రయాణికులతో కిక్కిరిసిపోయి ఉండటం ప్రమాద తీవ్రతకు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## 40 మంది ప్రయాణికుల దుర్మరణం

**పాకిస్తాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో**

**శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం**

**అదుపుతప్పి లోతైన లోయలోకి దూసుకెళ్లిన బస్సు**

ప్రయాణికులతో కిక్కిరిసిపోయి ఉండటం ప్రమాద తీవ్రతకు కారణం

# మళ్లీ అదే సీన్ రిపీట్

## కొనసాగిన అధికార, ప్రధాన విపక్ష నేతల మధ్య మాటల యుద్ధం

### పారిపోవడం మా ఇంటా వంటా లేదు

**మంత్రి జూపల్లి, బిఆర్ఎస్ నేత హరీశ్ రావు**

**మధ్య కొనసాగిన మాటల తూటాలు**

**సోమాజీగూడ ప్రెస్ క్లబ్ కు చేరుకొని కెసిఆర్, కెటిఆర్,**

**హరీశ్ కోసం ఎదురు చూసిన మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వారి కోసం మూడు కుర్చీలు వేసిన రాలేదు : మంత్రి**

**లేఖలో ప్రస్తావించిన వాటికి హరీష్ నుంచి సమాధానమేది**

**మీరు ఎందుకు ప్రెస్‌క్లబ్‌కు రాలేదో సమాధానం చెప్పాలి**

**రూ.4.17 లక్షల కోట్ల అప్పు అంటూ హరీశ్ రిటర్న్ లేఖ**

**రూ.8.21 లక్షల కోట్ల అప్పు అని లేఖలో చెప్పా**

**ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసత్యాలు ప్రచారం**



**హైదరాబాద్, జులై 3 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ అప్పులపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఉదయం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు ఆయన సవాల్ విసిరారు. సాయంత్రం 5 గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వస్తానని చెప్పారు. మంత్రి జూపల్లి శుక్రవారం సాయంత్రం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే ప్రెస్‌క్లబ్‌కు వచ్చానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్‌ల కోసం మూడు కుర్చీలు వేశామని, కానీ వారు రాలేదన్నారు. హరీష్ రావు రాసిన లేఖ గురించి ప్రస్తావిస్తూ.. అందులో ఏమీ లేదని విమర్శించారు. 'నేను లేఖలో ప్రస్తావించిన వాటికి హరీష్ నుంచి సమాధానం రాలేదు. అసలు మీరు ఎందుకు ప్రెస్‌క్లబ్‌కు రాలేదో సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు. తాను వెనుకడుగు వేసి పారిపోయే వ్యక్తిని కానన్నారు. యన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు 4 పేజీల చొప్పున లేఖలు రాశా. ముగ్గురికీ వాట్సాప్‌లోనూ ఆధారాలతో లేఖలు పంపించా. రూ.4.17 లక్షల కోట్ల అప్పు అంటూ హరీశ్ రిటర్న్ లేఖ పంపారు. రూ.8.21 లక్షల కోట్ల అప్పు అని లేఖలో చెప్పా. పారిపోవడం మా ఇంటావంటా లేదు. ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.

మిగతా 2లో

### తెలంగాణను సర్వనాశనం చేశారు

బీఆర్ఎస్ హయాంలో అప్పు రూ.8.21 లక్షల కోట్లు

అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారు

అప్పులపై మాజీ సిఎం కేసీఆర్ సమాధానం చెప్పాలి

సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం సమంజసమేనా

అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు : భట్టి విక్రమార్క ఫైర్



**హైదరాబాద్, జులై 3 (వుదయం ప్రతినిధి) :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. శుక్రవారం భట్టి విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని.. అనేక అంశాలపై అబద్ధాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్ధాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్ లెక్కలను మార్చడం లేదు

**అప్పులపై దుష్ప్రచారం చేస్తున్నారు**

**ఇకనైనా అప్పుల అంశంలో**

**తప్పుడు ప్రచారం మానుకోవాలి**

**ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా**

**చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించాను**

**కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా**

**అప్పుల అంకెలను మారుస్తోంది**

**మంత్రి జూపల్లికి హరీశ్‌రావు లేఖ**



**హైదరాబాద్, జులై 3 (ఎంఎస్) :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు.. మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు హరీశ్‌రావు లేఖలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో

### రాముడి విరాళాల చోరీ బాధేస్తోంది

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**నిందితులకు శిక్ష పడే వరకు**

**సంయమనం పాటించాలని భక్తులకు విజ్ఞప్తి**

**అవకాశంగా తీసుకొని కొందరు వ్యక్తులు**

**హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు**

**ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే**




**అయోధ్య, జులై 3 :** అయోధ్య రామ మందిర రాళాల చోరీ ఘటనపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ ఎస్) ఆందోళన వ్యక్తం చేసింది. రాముడి విరాళాలను దొంగిలించడం తమను తీవ్రంగా బాధిస్తోందని ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే విచారం వ్యక్తం చేశారు. తరతరాలుగా భక్తుల త్యాగాలు, అంకితభావం కారణంగా శ్రీరామ జన్మభూమిలోని ఈ భారీ ఆలయం రూపుదిద్దుకుందన్నారు. ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన ను ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించి, ఆలయ నిర్వహణలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దాలని హోసబలే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌ను కోరారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్నందున నిందితులకు శిక్ష పడే వరకు సంయమనం పాటించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను అవకాశంగా తీసుకొని కొందరు వ్యక్తులు హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రామ మందిర విరాళాల దుర్వినియోగం కేసు నేపథ్యంలో రాజీనామా చేసిన అయోధ్య ఆలయ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రాలకు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ షో–కాజ్ నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆలయ అధికారుల మధ్య జులై 6న జరగనున్న కీలక సమావేశంలో ఈ చర్యలు తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

### ప్రజలకు చేరువగా పోలీసింగ్

**సాంకేతికతతో సమర్థవంతమైన సేవలు**

**రాష్ట్రంలోని అన్ని యూనిట్ల అధికారులు,**

**ఎస్‌హెచ్‌వోలతో రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ సమీక్ష**



**విజిబుల్ పోలీసింగ్, సీసీటీఎన్ఎస్, సైబర్ నేరాలు, నార్కోటిక్స్**

**నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణపై కీలక ఆదేశాలు**

**ప్రతి పోలీస్ అధికారి ప్రజలతో మమేకమవ్వాలి**

2



### అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత**

**తెలంగాణలో వ్యవసాయం ఒక పండుగలా మారింది**

**రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి నమోదు**

**భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశాం**

**మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్ నగర్, కోదాడ, జులై 3 (వుదయం ప్రతినిధి) :** ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.పంటల ఎంపికలో జాగ్రత్త వహించాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. వివిధ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో వ్యవసాయం

మిగతా 2లో



### మా షరతులను అంగీకరిస్తున్నట్టు అనిపిస్తోంది

* మేము చర్చలు జరుపుతున్నాం. ఏమి జరుగుతుందో చూడాలి. నాకు అనిపిస్తోంది.. వారు మేము కోరిన దాదా పు అన్నింటికీ అంగీకరించారు అని ట్రంప్ సీఎన్‌బీసీ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అంతేకాకుండా, ఇరాన్ సైనికంగా ఇప్పటికే బలహీనపడిందని, కొన్ని మిసైళ్లు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అవసరమైతే వాటినీ లక్ష్యంగా చేసు కునే సామర్థ్యం తమకు ఉందని హెచ్చరించారు. ఇరాన్ తో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంటోందా? తాజా చర్చల్లో తాము కోరు కున్న దాదాపు అన్ని అంశాలకు ఇరాన్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి.

**శాంతి ఒప్పందం దిశగా పరిస్థితి పూర్తిగా కుదుట పడలేదు**

**మేము చర్చలు జరుపుతున్నాం.. వేచి చూడాలి**

**మేము కోరిన దాదాపు అన్నింటికీ ఇరాన్ అంగీకరించింది**

**ఇరాన్ సైనికంగా ఇప్పటికే బలహీనపడింది**

**కొన్ని మిసైళ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి**

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నర్మగర్భ వ్యాఖ్యలు**

**న్యూయార్క్, జూన్ 3 :** అమెరికా–ఇరాన్ మధ్య కొనసాగుతున్న పరోక్ష చర్చలు కొత్త మలుపు తీసుకున్నాయి. ఖతార్ రాజధాని దోహాలో ఇటీవల జరిగిన తాజా రౌండ్ చర్చల అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

మిగతా 2లో

### 8 రోజులు సజీవంగా..

**140 టన్నుల భూకంప శిథిలాల కింద వెనిజువెలాలో అద్భుతం**

**చికిత్స పొందుతున్న బాధితున్ని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడి పరామర్శ**

**భూకంపంతో ఇప్పటి వరకు 2595 మంది మరణించారు**



**కరాకస్:** వెనిజువెలా భూకంప శిథిలాల కింద 8 రోజులు సజీవంగా ఉన్న ఓ వ్యక్తిని రక్షించారు. గత వారం రెండు సార్లు వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అయితే ఓ మాల్ బిల్డింగ్ ఆ భూకంప తీవ్రతకు కూలింది. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గురువారం ఎమర్జెన్సీ వర్కర్లు హెర్నన్ అల్బర్ట్ గిల్ అనే వ్యక్తిని కాపాడారు. అతని వయసు 44 ఏళ్లు. 9 అంతస్తుల గెలారియస్ ప్లాయా గ్రాండ్ షాపింగ్ సెంటర్‌లో అతను సెక్యూర్టీ గార్డుగా పనిచేస్తున్నాడు. ట్యూబ్ ద్వారా అల్బర్ట్ గిల్‌కు ద్రవాలను అందించారు. అయితే అతన్ని చేరుకునేందుకు రెండు టన్నెల్స్ తొవ్వారు. దాపు 140 టన్నుల బరువున్న శిథిలాల కింద ఆ మృత్యుంజయుడు సుమారు వంద గంటల పాటు సజీవంగా ఉన్నాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గిల్‌ను ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగేజ్ పరామర్శించారు. అతన్ని లివింగ్ మెరాకిల్‌గా ఆమె పోల్చారు. సోషల్ మీడియాలో ఆమె వీడియో షేర్ చేశారు. జూన్ 24వ తేదీన సంభవించిన జంట భూకంపం వల్ల వెనిజువెలాలో సుమారు 2595 మంది మరణించారు. వేల మంది ఆచూకీ ఇంకా తెలియకుండా ఉంది. చిలీ, అమెరికా, పోర్చుగల్, మెక్సికో, కోస్టారికా, వెనిజువెలా దేశాలకు చెందిన రెస్క్యూ బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

# రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

ఒక పండుగలా మారిందన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి నమోదైందని, భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఏడు రకాల సన్న వరిధాన్యాలకు బోనస్ కూడా కొనసాగుతోందని, ఈ చర్యల వల్ల రైతులకు మరింత మేలు జరుగుతుందని చెప్పారు. అయితే ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం తగ్గిందని రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికి అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనపడ్డాయని, 2026 జూన్ నెలలో దేశవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే సుమారు 40 శాతం తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. ఇది ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత పొడి జూన్ నెలల్లో ఒకటిగా నిలిచిందని చెప్పారు. తెలంగాణలో కూడా జూన్ నెలలో సుమారు 22 శాతం తక్కువ వర్షపాతం నమోదవడంతో పలు ప్రాంతాల్లో విత్తనాల విత్తడం ఆలస్యమైందన్నారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఎక్కువ భాగం మహారాష్ట్రలో ఉండటంతో అక్కడ కూడా వర్షాలు తక్కువగా కురవడం వల్ల తెలంగాణకు గోదావరి జలాల ప్రవాహం ఆలస్యమవుతోందని మంత్రి వివరించారు. నీటి లభ్యత అనిశ్చితంగా ఉన్న



ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగలిగే, ఎండలను తట్టుకునే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రిజర్వాయర్లలో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని, ముందుగా తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అనంతరం సాగునీటి అవసరాలను తీర్చేలా ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షపాతం తక్కువగా కొనసాగితే సమర్థవంతమైన నీటి నిర్వహణ ఎంతో కీలకమని చెప్పారు. వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని, పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పొడి వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటూనే నీటి వినియోగంలో సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. సరైన ప్రణాళిక, రైతుల సహకారంతో ఎల్‌నినో సవాళ్లను అధిగమించి తెలంగాణ వ్యవసాయం అభివృద్ధి పథంలో కొనసాగుతుందనే విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా పర్యటనలో భాగంగా గడ్డిపల్లి గ్రామంలో రూ.250 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సమీకృత పాఠశాల (ఇంటిగ్రేటెడ్ స్కూల్) నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. హుజూర్‌నగర్ పట్టణంలో రూ.7.25 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, రూ.4.50 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం పనులను ఆయన పరిశీలించారు. అలాగే చిలుకూరు–జెర్రిపోతులగూడ మధ్య నిర్మించిన బీటీ రహదారిని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

# మా షరతులను అంగీకరిస్తున్నట్టు అనిపిస్తోంది

మొదటి పేజీ తరువాయి

ఇరాన్ మా ప్రభుత్వం కోరుకున్న దాదాపు అన్ని షరతులకు అంగీకరించినట్లు అనిపిస్తోంది అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే ఇంకా తుది శాంతి ఒప్పందం దిశగా పరిస్థితి పూర్తిగా కుదుట పడలేదు కూడా ఆయన అంగీకరించారు. మేము చర్చలు జరుపుతున్నాం. ఏమి జరుగుతుందో చూడాలి. నాకు అనిపిస్తోంది.. వారు మేము కోరిన దాదాపు అన్నింటికీ అంగీకరించారు" అని ట్రంప్ సీఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, ఇరాన్ సైనికంగా ఇప్పటికే బలహీనపడిందని, కొన్ని మిసైళ్లు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అవసరమైతే వాటినీ లక్ష్యంగా చేసుకునే సామర్థ్యం తమకు ఉందని హెచ్చరించారు.ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంటోందా? తాజా చర్చల్లో తాము కోరుకున్న దాదాపు అన్ని అంశాలకు ఇరాన్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. వారు డ్రోన్‌తో ఒక నౌకపై దాడి చేశారు. దానికి నేను ప్రతిస్పందనగా చర్య తీసుకున్నాను. గత వారంలో.. వరుసగా మూడు రాత్రులు, అంతకు ముందు రెండు రాత్రులు తీవ్రంగా దాడులు చేశాం"



అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ట్రంప్ ప్రకటనపై ఇరాన్ ఎలా స్పందిస్తుందో చూడాలి.. ఇదిలా ఉంటే.. దోహాలో జరిగిన చర్చల్లో ఇరాన్ నిధుల విడుదల, హర్ముజ్ జలసంధిలో సముద్ర రవాణా భద్రత వంటి కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. అయితే అణు కార్యక్రమం అంశం ఈ దఫా చర్చల్లో చర్చకు రాలేదని రాయిటర్స్ కథనం వెల్లడించింది. అదే సమయంలో చర్చల్లో "సానుకూల పురోగతి" కనిపించిందని ఖతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొనడం గమనార్హం. జూన్‌లో జరిగిన తాత్కాలిక యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఆధారంగా చేసుకుని ఈ చర్చలు ముందుకు సాగుతున్నాయి అని ఖతార్ ప్రతి నిధి మీడియాకు తెలిపారు. మరోవైపు.. వాషింగ్టన్ వర్గాలు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నాయి. అణు కార్యక్రమంపై చర్చలు తర్వాతి దశలోనే ప్రారంభమవుతాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. ఇప్పటికే అమెరికా, ఇరాన్ ప్రతినిధులు ఖతార్, పాకిస్తాన్ మధ్యవర్తుల సమక్షంలో వేర్వేరు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇదే సమయంలో ఇరాన్ మాజీ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల అనంతరం తదుపరి దశ చర్చలు జరిగే అవకాశం ఉందని ఖతార్ విదేశాంగ శాఖ వెల్లడించింది. మొత్తంగా చూస్తే, ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గే దిశగా కొన్ని సంకేతాలు కనిపిస్తున్నప్పటికీ, అణు అంశంపై స్పష్టత రాకపోవడం వల్ల పరిస్థితి ఇంకా అనిశ్చితంగానే ఉంది.

# ప్రజలకు చేరువగా పోలీసింగ్

**హైదరాబాద్, జులై 3 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్ర పోలీసు శాఖలో ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ శుక్రవారం డీజీపీ కార్యాలయంలో రాష్ట్రంలోని అన్ని యూనిట్ల అధికారులు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్న ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీసీటీఎన్ఎస్, విజిబుల్ పోలీసింగ్, ఫీల్డ్ విజిట్స్, పోలీస్ స్టేషన్ల తనిఖీలు, వాహనాల తనిఖీలు, నార్కోటిక్స్ నియంత్రణ, గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, కేసుల దర్యాప్తు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా విజిబుల్ పోలీసింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి పోలీసు అధికారి ప్రజలతో మమేకమై పనిచేయాలని, యూనిట్ అధికారులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శించి అక్కడి పరిస్థితులు, కేసుల దర్యాప్తు, నేరాల నియంత్రణ చర్యలు, ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. ఫీల్డ్ విజిట్స్ వల్ల స్థానిక సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లలో విజిటింగ్ అవర్స్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని, క్యాంప్ ఆఫీస్ విధానానికి బదులుగా అధికారులు తమ కార్యాలయాల్లోనే అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. కొంతమంది పోలీసు అధికారుల పనితీరుపై ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. భూవివాదాలు వంటి సివిల్ స్వభావం గల వ్యవహారాల్లో పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకోరాదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యాపించే తప్పుడు ప్రచారాలు, పుకార్లపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు.

**సాంకేతిక వినియోగం..** సాంకేతికత వినియోగంలో సీసీటీఎన్ఎస్, ఈ–సాక్ష్యం, లాటీ యాప్ వంటి డిజిటల్ వ్యవస్థలను



పూర్తిస్థాయిలో ఉపయోగించాలని డీజీపీ సూచించారు. ప్రతి ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన ఆధారాలను ఈ–సాక్ష్యం పోర్టల్‌లో సకాలంలో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సీసీటీఎన్ఎస్ అప్‌డేషన్ 60 నుంచి 70 శాతం వరకు పూర్తయిందని తెలిపారు. ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు ఈ ప్రక్రియలో ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. ఈ–సాక్ష్యం వినియోగంలో భూపాలపల్లి 55 శాతం, సిద్ధిపేట 39 శాతం, నల్గొండ 31 శాతం పురోగతి సాధించాయని తెలిపారు. ఈ–సమన్ల అమలులో కామారెడ్డి 92.86 శాతం, వనపర్తి 92 శాతం పనితీరు కనబరిచాయని పేర్కొంటూ మిగతా జిల్లాలు కూడా ఇదే స్థాయిలో పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పోలీసు అధికారులు నిరంతరం సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, కొత్త అంశాలపై తరచూ ప్రత్యేక శిక్షణలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని నాలుగు కమిషనరేట్ల పరిధిలో సుమారుగా 70 శాతం పై గా నమోదవుతున్న సైబర్ నేరాల కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నార్కోటిక్స్, గంజాయి నిర్మూలనకు అన్ని జిల్లాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం పోలీసుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ అండ్ సేఫ్టీ కమిటీలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈగల్ విభాగం చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను అభినందిస్తూ, ఇప్పటివరకు 825 మంది విద్యార్థులకు కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించినట్లు సమావేశంలో వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు మరణాల సంఖ్య తగ్గినట్టుగా డీజిల్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అత్యవసర సేవల స్పందనను మరింత వేగవంతం చేయాలని డీజీపీ ఆదేశించారు. 112 అత్యవసర సేవలను డ్రోన్ ఇంటిగ్రేషన్‌తో అనుసంధానించే కార్యక్రమాన్ని త్వరలో ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**ప్రతిభ కనబరిచిన పోలీసులకు రివార్డు ప్రకటించిన డిజిపి**

విధుల్లో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు అధికారులను ఈ సందర్భంగా డీజీపీ అభినందించారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ అన్వర్ బేగం డయల్ 100 అత్యవసర కాల్‌కు వేగంగా స్పందించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయిన వ్యక్తి ప్రాణాలను కాపాడినందుకు ప్రశంసించారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారి నరేష్ నేపాలీ దొంగల ముఠాను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్ష పడేలా చేసిన సీఐ రమాకాంత్, దర్యాప్తు అధికారి కె. నవీన్ కుమార్, సీఐ శ్రీనివాసులను అభినందించారు. మెదక్ జిల్లా శివంపేట హత్య కేసులో సమగ్ర దర్యాప్తు నిర్వహించి యావజ్జీవ కారాగార శిక్ష పడేలా చేసిన సీఐ శ్రీధర్, దర్యాప్తు అధికారి వెంకటరాజ గౌడ్‌లను ప్రశంసించారు. నల్గొండ జిల్లాలో మోస్ట్ వాంటెడ్ నిందితుడిని ధైర్యసాహసాలతో పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ విష్ణు, కానిస్టేబుల్ శ్రీకాంత్‌లను ప్రత్యేకంగా అభినందిస్తూ వీరందరికీ డీజీపీ కార్యాలయంలో రివార్డులు అందజేస్తామని ప్రకటించారు.సమర్థవంతమైన పోలీసింగ్‌కు సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు ప్రతి అధికారి నిబద్ధతతో పనిచేయాలని డీజీపీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీజీపీ సి.వి. ఆనంద్‌తో పాటు లా అండ్ ఆర్డర్ డీజీ , సీఐడీ డీజీ , టెక్నికల్ సర్వీసెస్ డీజీ శ్రీనివాసరావు, మల్టీ జోన్ ఐజీలు, డీఐజీలు, కమిషనర్లు, ఎస్పీలు, యూనిట్ అధికారులు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.

## ఎపి, తెలంగాణలో భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్ష కురిసే అవకాశం ఉందని, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. ఎపిలోను యవ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మేఘావృతమైన వాతావరణంతో శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

## పారిపోవడం మా ఇంటా వంటా లేదు

మొదటి పేజీ తరువాయి

లేఖలో నేను ప్రస్తావించినవి అబద్ధాలని నిరూపించగలరా?'.. ను చెప్పినవి అబద్ధాలైతే రాజీనామాకు సిద్ధం. హరీశ్‌రావు సొల్లు పురాణం చెబుతున్నారు. నా ప్రశ్నలకు సమాధానం దాటవేస్తున్నారు. నేను అడిగింది ఏంటి? హరీశ్ చెప్పిందేంటి?. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ కోసం 3 కుర్చీలు వేశాం. హరీశ్‌రావు రాసిన లేఖలో ఏమీ లేదు. ఇప్పటికైనా విలువలతో బతకండి' అని అన్నారు. కాగా, చర్చకు రావాలని పిలిచి పోలీసులతో అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## బీఆర్ఎస్ లెక్కలను మార్చడం లేదు

మొదటి పేజీ తరువాయి

చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. రోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు తీసుకుందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరిన హరీశ్‌రావు, ఇకనైనా అప్పుల అంశంలో తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

**పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు**

**సంగారెడ్డి:** పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి కృష్ణారావు తీరు ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రి జూపల్లి సవాళ్లు నిన్నే చూశాం.. ఏమైందో అందరికీ తెలుసు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది ఆయనే. వెంటనే మాట మార్చి గన్‌పార్క్‌కు వెళ్లారు. గన్‌పార్క్‌కు వెళ్లకుండా పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారు. జూపల్లి వాట్సప్‌లో లేఖ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్లు చేసిన అప్పులు లేఖలో రాశారు. తాము వచ్చాక రూ.1.77లక్షల కోట్లు అప్పు చేశామని జూపల్లే చెప్పారు. ఆర్‌బీఐ వద్ద తెచ్చిన ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మొత్తం చెబుతా. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.1.86లక్షల కోట్లు. ఆర్‌బీఐ తెచ్చిన అప్పులోనే తేడాలు చెప్పారు. ఏం చేయాలో అర్థంకాక డ్యామేజ్ కంట్రోల్ చేసుకుంటున్నారు" అని హరీశ్‌రావు విమర్శించారు.



## పాఠశాలను సందర్శించిన జిల్లా అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తా

**తాండూర్ వుదయం ప్రతినిధి జులై 3 :** తాండూరు మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల జినుగుర్తి శుక్రవారం వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తా ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో అందుతున్న విద్యా ప్రమాణాలు, వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల పఠన, లేఖన నైపుణ్యాలను స్వయంగా పరీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు , ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ప్రణాళికాబద్ధంగా బోధించాలని సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నాగప్ప, గ్రామ సర్పంచ్ మడపతి చరణ్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**వుదయం, అక్బర్‌పేట భూంపల్లి (జులై 3) :** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన గూండా శంకర్ శుక్రవారం హైదరాబాద్‌లోని చెరుకు శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకత్వానికే కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మండల అధ్యక్షుడిగా గూండా శంకర్ పార్టీ అభివృద్ధికి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, నగరం గ్రామ ఉపసర్పంచ్ రమేశ్, జిల్లా కార్యదర్శి ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ పెరిక మధు, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మ్యాపింగ్‌ను తప్పనిసరిగా పూర్తి చేయండి

**రాజేంద్రనగర్ ప్రజలకు కీలక విజ్ఞప్తి**
**కిస్మత్పూర్ 122వ డివిజన్‌లో**
**ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం**
**ప్రజలు చురుకుగా పాల్గొనాలని**
**నీరుడు సర్వేష్ ముదిరాజ్ పిలుపు**
**.బండ్లగూడ జాగీర్ ప్రభుత్వ పాఠశాలలో**
**కొనసాగుతున్న ఓటరు వివరాల మ్యాపింగ్**



**గండిపేట్, జులై 3 (వుదయం):** రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు వివరాల మ్యాపింగ్‌ను తప్పనిసరిగా పూర్తి చేయించుకోవాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ సీనియర్ నాయకుడు నీరుడు సర్వేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అత్యంత విలువైనదని, ఓటరు జాబితాలో వివరాలు సక్రమంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.కిస్మత్పూర్ 122వ డివిజన్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ ప్రభుత్వ పాఠశాల వద్ద ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని ఆయన తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను ధృవీకరించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు ఉంటే వెంటనే పూర్తి చేయించుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదై ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని నీరుడు సర్వేష్ ముదిరాజ్ పేర్కొన్నారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ ప్రత్యేక అవకాశాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని, యువతతో పాటు మహిళలు, వృద్ధులు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు కావడంతో దానిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని నీరుడు సర్వేష్ ముదిరాజ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ బండ్లగూడ జాగీర్ ప్రభుత్వ పాఠశాల వద్ద కొనసాగుతున్న మ్యాపింగ్ కేంద్రాన్ని సందర్శించి తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ తరఫున ఆయన పిలుపునిచ్చారు.

## బాల కార్మికులకు చెక్.. విద్యకు ప్రాధాన్యత

**ఇంటింటి ప్రచారంతో బడి**
**బయట పిల్లలకు విద్యాబాట**
**ముగ్గురు విద్యార్థులను**
**పాఠశాలల్లో చేర్పించిన**
**ఇందువాసి సర్పంచ్ ఈడిగ లక్ష్మి**



**గట్టు జులై 03 (వుదయం బ్యూరో) :** గ్రామంలో ఒక్క చిన్నారి కూడా విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఇందువాసి గ్రామ సర్పంచ్ శ్రీమతి ఈడిగ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి అవగాహన కార్యక్రమం ఫలితాన్నిచ్చింది. నిరక్షరాస్యత రహిత గ్రామ నిర్మాణమే ధ్యేయంగా బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించి, వారి తల్లిదండ్రులను కలిసి విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల లోపు పిల్లలను వ్యవసాయ పనులు, కాటన్ సీడ్ పనులు లేదా ఇతర కూలీ పనులకు పంపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల కార్మిక వ్యవస్థ పిల్లల బాల్యాన్ని, భవిష్యత్తును హరిస్తుందని పేర్కొంటూ, ప్రతి చిన్నారి తప్పనిసరిగా పాఠశాలల్లోనే ఉండేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని కోరారు. వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో విద్యే పిల్లలకు నిజమైన ఆస్తి అని, నాణ్యమైన విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకుని, బడి బయట ఒక్క చిన్నారి కూడా లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బడి మానేసిన ముగ్గురు విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించారు. చిన్న బీచుపల్లి కుమార్తె గాయత్రిని 8వ తరగతిలో, వెంకటేష్ కుమారుడు మల్లికార్జున్ (9 సంవత్సరాలు)ను 2వ తరగతిలో, పల్లి తిమ్మప్ప కుమార్తె అంకితను జెడ్పీహెచ్ఎస్‌లో 8వ తరగతిలో ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి ఈడిగ లక్ష్మి , గ్రామ బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు, కిశోర బాలికల సంఘం నాయకురాలు సుప్రియ, మౌనిక, గ్రామ యువతతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు."ప్రతి చిన్నారి బడిబాట పట్టాలి... బాల కార్మికత్వం పూర్తిగా నిర్మూలించాలి... విద్యావంతమైన ఇందువాసి గ్రామ నిర్మాణమే లక్ష్యం" అని సర్పంచ్ ఈడిగ లక్ష్మి పేర్కొన్నారు.

## చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

**కోహెడ జులై 3 (వుదయం ప్రతినిధి) :** తీగలకుంటపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాభ్యాసానికి శ్రీకారం చుడుతూ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడంతో పాటు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాగుల మహేష్, పంచాయతీ కార్యదర్శి భూక్యా శారదా రాథోడ్, అంగన్వాడీ టీచర్ దానబోయిన సమ్మవ్వ, ఆశా వర్కర్లు వేల్పుల పుష్ప, రేవోజు లావణ్య, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.



## కాపాస్ కాంతి పథకాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే విజయుడు

**వడ్డేపల్లి జూలై 03 (వుదయం ప్రతినిధి) :** జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం లోని వడ్డేపల్లి మండల కేంద్రంలో పత్తి సాగులో ఉత్పాదకతను పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (కాపాస్ కాంతి) 2026–2031' కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అవలంబించడం ద్వారా రైతులు తక్కువపెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడంతో పాటు నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేయవచ్చని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'కాపాస్ కాంతి' పథకాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో మరింత అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (ఎచ్ డి పి ఎస్), క్లోజర్ స్పేసింగ్, ఇంటిగ్రేటెడ్ క్రాప్ మేనేజ్‌మెంట్ (ఐసిఎం) వంటి ఆధునిక పత్తి సాగు విధానాలను వివరించారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా పంట దిగుబడితో పాటు నాణ్యత కూడా మెరుగుపడుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# గ్రేటర్ హైదరాబాద్



## బీఎల్ఓ యాప్ డేటా నమోదు



**రంగారెడ్డి జిల్లా**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా సేకరించిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో స్పష్టంగా, ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎల్.బి.నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న ఇంటింటి ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎల్.బి.నగర్ జోనల్ అధికారి వికాస్ మహతో తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి ఎన్యుమరేషన్ కార్యక్రమం కొనసాగుతోందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేయడంతోపాటు ఆ వివరాలను వెంటనే బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఓటర్లు పూర్తి చేసిన ఫారాలను సేకరించి, అందులో పొందుపరిచిన వివరాలను యాప్‌లో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు, నకిలీ నమోదులు లేదా అనర్హుల పేర్లు లేకుండా అత్యంత పారదర్శకంగా, విశ్వసనీయంగా ఓటరు జాబితాను రూపొందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న సర్వే విధానం, ఫారాల పంపిణీ, యాప్‌లో నమోదు ప్రక్రియ, పూర్తి చేసిన ఫారాల సేకరణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమైన ఆధార పత్రంగా ఉంటుందని పేర్కొన్న కలెక్టర్, ప్రతి నమోదు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన ఓటర్ల పేర్లను సంబంధిత ఆధారాలతో తొలగించడం, ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఈపీఐసీ (EPIC) కార్డులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడం, నివాసం మారిన వారి వివరాలను సక్రమంగా నవీకరించడం వంటి అంశాలను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని తెలిపారు. ప్రతి అర్హుడికి ఒకే ఓటరు గుర్తింపు కార్డు ఉండేలా చర్యలు చేపట్టి, ఖచ్చితమైన, తప్పులేని, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడమే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషిస్తున్నందున వారు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలను నింపే సమయంలో ఓటర్లు సరైన వివరాలను అందించాలని, అవసరమైన పత్రాలను జతచేయాలని, అధికారులు కోరిన సమాచారాన్ని పూర్తిగా అందించడం ద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బీఎల్ఓ యాప్‌లో నమోదయ్యే ప్రతి వివరాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమోదు చేయాలని, సాంకేతికపరమైన పొరపాట్లు, డేటా ఎంట్రీలో తప్పిదాలు, వివరాల లోపాలు చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి అధికారి, బీఎల్ఓ కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు ఎన్యుమరేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, ఎల్.బి.నగర్ మున్సిపల్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) పాల్గొన్నారు.

## షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు కసరత్తు..!

**- పోలీసు రెవెన్యూ తదితర శాఖల అధికారుల పరిశీలన**

**- అధికారులతో కలిసిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**

**షాద్‌నగర్**

పట్టణంలోని ప్రధాన చౌరస్తా విస్తరణ పనులను వేగవంతం చేసేందుకు అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో చౌరస్తా పరిశీలన నిర్వహించారు. రోడ్డు విస్తరణ కోసం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, ఏసీపీ లక్ష్మీనారాయణ, ఆర్డీవో సరిత, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, సీఐ సీతారాం, తహసీల్దార్ నాగయ్య, మున్సిపల్ టీపీఓ పావని, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో సరిత మాట్లాడుతూ, చౌరస్తా విస్తరణలో భాగంగా ఉన్న విగ్రహాలను తరలించే ముందు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయ తీర్మానం చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ అనుమతులతో విగ్రహాలను అనువైన ప్రదేశానికి తరలించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అన్ని శాఖల అనుమతులు, రాజకీయ



పార్టీల సమ్మతితో విగ్రహాల తరలింపు ప్రక్రియ పూర్తి చేసి, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వాటిని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అనంతరం ఆర్ అండ్ బీ అధికారులు రోడ్డు మార్కింగ్ పూర్తి చేసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా విస్తరణ పనులు చేపట్టాలని అన్నారు. దీనిపై స్పందించిన అధికారులు, ప్రభుత్వ ఉత్తర్వులు, గెజిట్ వివరాలను పరిశీలించి రోడ్డు విస్తరణ పరిమితిపై త్వరలో నిర్ణయం ప్రకటించి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. దీంతో షాద్‌నగర్ ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తోపాటు ఎమ్మార్వో నాగయ్య, సామాజిక ఉద్యమకారుడు ఆర్యన్ రాము, బిజెపి నాయకులు మల్చలం మురళి తదితరులు పాల్గొన్నారు..

## బీచుపల్లి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా



**- మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ**

**ఎర్రవల్లి**
**జూలై 03 (వుదయం ప్రతినిధి)**

నడిగడ్డ భక్తుల ఇలవేల్పు అయిన బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. శుక్రవారం బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ ఈవో పురంధర్ కుమార్ అర్చకులు వాల్మీకి పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలలోనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని డీకే అరుణ తెలిపారు. టీటీడీ కళ్యాణమండపం మరమ్మత్తు ఇంకా భక్తులకు అవసరమైన వసతులు కల్పించడానికి ప్రణాళికబద్ధంగా ముందుకు పోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగు..

**- మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి సొంత ఖర్చుతో బోర్‌వెల్ ఏర్పాటు**

**పులిచెర్లకుంట**

తండ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి తన సొంత ఖర్చుతో నూతన బోర్‌వెల్ ఏర్పాటు పనులను శుక్రవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ, తాగునీటి సమస్య పరిష్కారం కోసం సొంత నిధులతో బోర్‌వెల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ముందుకు వచ్చిన మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, రైతులు, యువకులు, మహిళలు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి నరేందర్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు..



## విరిగిన విద్యుత్ స్తంభం.. ప్రమాదపు అంచున బొంతపల్లి కమాన్

**- రేకులపై ఆధారపడి నిలిచిన స్తంభం.. నిత్యం వందల మంది రాకపోకలు**

**- ఫిర్యాదులు చేసినా స్పందించని విద్యుత్ శాఖ అధికారులు**

**- ప్రమాదం జరిగితే బాధ్యత అధికారులదే : కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి**

**గుమ్మడిదల,**
**జూలై 3 (వుదయం):**



ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించడంలో విద్యుత్ శాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి కమాన్ గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభం అడుగు భాగం పూర్తిగా విరిగిపోయి, సమీపంలోని దుకాణం రేకులపై ఆధారపడి నిలిచింది. స్వల్ప గాలి వీచినా లేదా భారీ వాహనం వెళ్లినా కూలిపోయే పరిస్థితి నెలకొనడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, మహిళలు, రైతులు, వ్యాపారులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. రద్దీ సమయంలో స్తంభం కూలితే భారీ ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభానికి అనుసంధానంగా ఉన్న విద్యుత్ తీగలు కూడా ప్రమాదకరంగా ఉండటంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడం విచారకరమని 18వ వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి మండిపడ్డారు. ఫోన్ చేసినా స్పందించకపోవడం, ప్రమాదాన్ని ముందే నివారించేందుకు చర్యలు తీసుకోకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. "ప్రమాదం జరిగిన తర్వాత హడావుడిగా స్పందించడం కాదు... ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి. ఏదైనా అపశృతి చోటుచేసుకుంటే దానికి పూర్తి బాధ్యత విద్యుత్ శాఖ అధికారులదే" అని రాజిరెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని విరిగిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాను సురక్షితంగా మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## ఎమ్మెల్యే గారు ముందు ముక్కు నేలకు రాయండి..!

**షాద్ నగర్**

బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ సిద్ధాపూర్ భూములలో ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రభుత్వం ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు 86 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఈ రోజు కొత్త విషయం కాదని 2026 ఫిబ్రవరి 11న మొదటి జీవో వచ్చిందని అయినా ఇక్కడ ఎమ్మెల్యే శంకర్ ఆ జీవోను ప్రజలకు తెలియకుండా ఇక్కడ ఆందోళనకారులను మభ్యపెట్టడానికి నాటకం ఆడారని ముందుగా సిద్ధపూర్ ప్రజలకు రైతులకు ఆయా గ్రామస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ముక్కు నేలకు రాయాలని షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని స్థానికులతో కలిసి ఆయన సందర్శించారు. హైదరాబాద్‌లో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తరహాలో మరో వ్యర్థాల ప్రాసెసింగ్ ఫెసిలిటీ అందుబాటులోకి తేవడానికి ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ లో 86



ఎకరాల భూమిని ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ (ఎస్.డబ్ల్యూ.ఎం) ఏర్పాటు కోసం జిహెచ్ఎంసికి కేటాయిస్తున్న పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని ఏకో టౌన్ ప్రాజెక్టులో భాగంగా కేటాయించిన భూమిలో ఘన వ్యర్థాల నిర్వహణ సదుపాయం ఏర్పాటు చేసేలా హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ కు అనుమతి ఇచ్చారని విమర్శించారు. గత ఫిబ్రవరి 11వ తేదీన జిహెచ్ఎంసి కి అడ్వాన్స్ పొజిషన్ సర్టిఫికెట్ ద్వారా భూమిని అప్పగించారని ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గత ఫిబ్రవరిలో మొదటి జీవో వచ్చిందని నిన్న రెఫ్టికేషన్ (సవరణ) జీవో విడుదలైందని మరి ముందుగా వచ్చిన జీవో అంశం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తెలియదా? ఒకవేళ తెలిసినా ప్రజల ఉద్యమాలను చల్లారించేందుకు ఆయన డంపింగ్ యార్డ్ ను రానివ్వనని ప్రగల్భాలు పలికారా? అని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి ఉద్యమాలను ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే శంకర్ నీరుగార్చారని ఆరోపించారు. ప్రభుత్వంలో కీలక శాసనసభ్యుడిగా రాష్ట్రస్థాయిలో ఎల్లప్పుడూ ముఖ్యమంత్రితో మంచి సంబంధాలు కలిగిన ఎమ్మెల్యేకు తెలియకుండా ఇదంతా జరిగిందా? అని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు. "ఫ్రెండ్షిప్ అండ్ కో ఆపరేషన్" ఒప్పందంలో భాగంగా ఏకో టౌన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని 2025 ఆగస్టు 1న జిహెచ్ఎంసి కమిషనర్ టిజిఐఐసి ఎండికి లేఖ రాశారనీ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ లోని సర్వేనెంబర్ 252, 258, 361 లోని 150 ఎకరాల భూమిని బదిలీ చేయాలని కోరారు. దీనికి స్పందించిన టిజిఐఐసి ఆయా సర్వే నెంబర్లలో 86 ఎకరాలను ఎలాంటి ఖర్చు లేకుండా జిహెచ్ఎంసి పేరిట బదిలీ చేసేందుకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టిజిఐఐసి వైస్ చైర్మన్ కు అనుమతి ఇచ్చానరన్నారు. దీంతో అడ్వాన్స్ పొజిషన్ సర్టిఫికెట్ ద్వారా భూమిని 2026 ఫిబ్రవరి 11న జిహెచ్ఎంసికి అప్పగించారని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండానే జీవో వచ్చిందా అని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ ఉద్యమం ఇక ఆగదని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చివరకు తన ప్రాణ త్యాగం చేయడానికి అయినా తను సిద్ధమేనని విష్ణువర్ధన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. 24 గంటల లోపు దీనిపై ఎమ్మెల్యే తదితర పాలకులు రాజీనామా చేయాలని వారికి సమయం ఇస్తున్నామని తమకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున మరో ఉద్యమం ప్రారంభం అవుతుందని హెచ్చరించారు..

## ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ

**గుమ్మడిదల,**
**జూలై 3 (వుదయం):**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (SIR) కార్యక్రమంలో యువత, యువజన సంఘాలు, బీఎల్ఏలు చురుకుగా పాల్గొనాలని గుమ్మడిదల తహసీల్దార్ మరియు మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఖచ్చితమైన వివరాలు నమోదుకావాలంటే ప్రతి కుటుంబం తమ వివరాలను సరిచూసుకుని ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారం అందని వారు తమ BLOలను సంప్రదించాలని, 2002 ఓటరు జాబితాలో తమ పేర్లు మరియు కుటుంబ సభ్యుల వివరాలను CEO తెలంగాణ వెబ్‌సైట్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాన్ని జాగ్రత్తగా నింపి కలర్ ఫోటో, చిరునామా ధ్రువీకరణ పత్రం, వయస్సు ధ్రువీకరణ పత్రం జతచేసి తిరిగి BLOకు అందజేసి రశీదు పొందాలని కోరారు.




## 9న చలో సంగారెడ్డి జయప్రదం చేయండి

**సీనియర్ జర్నలిస్ట్ వెంకట్ రెడ్డి**

**ఆందోల్ జోగిపేట్ వుదయం**



ఈనెల 9న సంగారెడ్డి పట్టణంలో జరిగే జర్నలిస్టుల మహా సభను విజయవంతం చేయాలని సీనియర్ జర్నలిస్ట్ వెంకట్ రెడ్డి ఆనంద్ వర్ధన్ కోరారు శుక్రవారం నా!డు జోగిపేట పట్టణంలో చలో సంగారెడ్డి పోస్టర్ను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు జర్నలిస్టుల సమస్యలపై ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతుందన్నారు జిల్లా కమిటీ ఎన్నికలు కూడా అదే రోజు నిర్వహించడం జరుగుతుందన్నారు రాష్ట్ర మంత్రులు ప్రెస్ అకాడమీ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు విరాత్ హాలి అందోల్ ప్రాంతంలోని జర్నలిస్టులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఐజేయు మాజీ సభ్యులు సాయి రెడ్డి గారి వెంకటరెడ్డి జర్నలిస్టులు ఆనంద్ వర్ధన్, సుమన్, సత్యం, అశోక్ పాల్గొన్నారు...

## మెరిట్ విద్యార్థులకు ప్రీతం చేయూత

**శేర్లింగంపల్లి:**
**జూలై 3(ఉదయం ప్రతినిధి)**

శేర్ లింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ లో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సుమారు 18 మంది మెరిట్ విద్యార్థులకు 1,18,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య లేనివాడు వింత పశువు అని విద్యతోనే మనిషి మనుగడకు సార్ధకమవుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరిలో ఎంతో ప్రతిభ దాగుంటుందని దానిని గుర్తించి వెలుగులోకి తీసుకురావడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని ఆయన అన్నారు. తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందుల కారణంగా




చాలామంది విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక పోతున్నారని వారి ప్రతిభ మధ్యలోని ఆగిపోవడం జరుగుతుందని ఆయన వాపోయారు. అటువంటి విద్యార్థులను ఆదుకొని చేయూత నిందిస్తామని ఆయన తెలియజేశారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టిన శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సాంబశివరావు ,విష్ణుమూర్తి, సత్తిబాబు, ప్రసాదు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓపి బ్లాక్ బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గట్టు**
**జూలై 03 (వుదయం బ్యూరో)**

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 20 లక్షల వ్యయంతో ఓపి బిల్డింగ్ నిర్మాణం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరై పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కి డాక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రి ఆవరణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూగట్టు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రికి వచ్చినప్పుడు ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యము చికిత్సను అందించాలని సూచించారు.త్వరగా బిల్డింగ్ నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు గద్వాల తిమ్మప్ప, మోహన్ గౌడ్, హనుమంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంతోష్, కృష్ణ, గోవిందు, రంగన్న, వైద్యులు, వైద్య సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE MVACT CUM III ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O. P. No. 2333 of 2024**

***Between:***
K Jangaiah
**...Plaintiffs**
**AND**
P Madhavi & others
**....Defendants**

1. P Madhavi, W/o P Pandu Goud, Age: Major, Occu: Housewife R/o H.No.2-15, Adibatla (V) Ibrahimpatnam, RR Dist.,
2. P Sai Prudvi, S/o P Pandu Goud, Age: Major, Occu: Student R/o H.No.2-15, Adibatla (V) Ibrahimpatnam, RR Dist.,

Please take notice that the petitioner above named filed the above case against you for grant of compensation for the injuries sustained by him in a motor vehicle accident occurred on 01.04.24 under the limits of PS Vanasthalipuram which was caused by your vehicle. The above case is posted to 17.07.2026 at 10.30 AM in the court above mentioned for your appearance either in person or through an Advocate failing which the matter will be decided by setting you exparte.

***(BY ORDER OF THE COURT)***

Sd/-
**Smt. B.ROJA RAMANI G. JAGANNAADH Advocates**
**H. No. 8-7-91/15//T/P/IV/84 Plot No. 84, P.R. Teachers Colony Nitya Hospital Road, Telangana'X' Roads BN Reddy Nagar, Hyderabad.**
**Cell: 9848922144, 9848064539**




“ రాముడి విరాళాలను దొంగిలించడం తమను తీవ్రంగా బాధిస్తోంది, తరతరాలుగా భక్తుల త్యాగాలు, అంకితభావం కారణంగా శ్రీరామ జన్మభూమిలోని ఈ భారీ ఆలయం రూపుదిద్దుకుందన్నారు. ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఘటన ను ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించి, ఆలయ నిర్వహణలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దాలి. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్నందున నిందితులకు శిక్ష పడే వరకు భక్తులు సంయమనం పాటించాలి. ఈ ఘటనను అవకాశంగా తీసుకొని కొందరు వ్యక్తులు హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారు. ”

ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే

## వే'మన'పద్యం

నిండనదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ! వినురవేమ



# విదేశీ సైబర్ ముప్పును ఎదుర్కొనేదెలా..?

**భారత ప్రభుత్వం ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) వంటి సంస్థల ద్వారా రక్షణ చర్యలను మరింత బలోపేతం చేస్తోంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలంటే సైబర్ భద్రతను జాతీయ భద్రతలో అంతర్భాగంగా పరిగణించాలి. ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో ఆధునిక సైబర్ రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. నైపుణ్యం కలిగిన సైబర్ భద్రతా నిపుణులను తీర్చిదిద్దడంతో పాటు పరిశోధన, సాంకేతిక అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలి. బహుముఖ వ్యూహంతో ముందుకు సాగినప్పుడే దేశం సైబర్ ముప్పులను సమర్థంగా ఎదుర్కోగలదు.**

*ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌పై లక్షల సంఖ్యలో సైబర్ దాడి ప్రయత్నాలు నమోదయ్యాయి. వాటిలో కొన్నింటిలో హ్యాకర్లు నెట్‌వర్క్‌ల్లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. రక్షణ సంస్థలను లక్ష్యంగా చేసుకుని కొన్ని హ్యాకింగ్ గ్రూపులు మాల్వేర్ దాడులు జరిపేందుకు యత్నించినట్లు భద్రతా సంస్థలు గుర్తించాయి. చైనా పరోక్షంగా పాకిస్థాన్‌కు సాంకేతిక సహకారం అందిస్తూ సైబర్ సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియా ద్వారా భారత్‌పై తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఈ వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. హమాస్‌కు మద్దతుగా ఉన్న కొన్ని హ్యాక్టివిస్ట్ గ్రూపులు కూడా భారత్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు, బ్యాంకింగ్ రంగాలపై డీడీవోఎస్ దాడులు, డేటా చౌర్యం, తప్పుడు సమాచార ప్రచారం వంటి చర్యలకు పాల్పడుతున్నాయి. భారత ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు కంపెనీల నుంచి కీలక సమాచారాన్ని సేకరించేందుకు పదేపదే ప్రయత్నాలు జరుగుతున్నాయి.*

ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో దేశాల మధ్య రాజకీయ, భౌగోళిక విభేదాలు ఇక కేవలం దౌత్యం లేదా సైనిక చర్యలకే పరిమితం కావడం లేదు. సైబర్ రంగం కూడా యుద్ధభూమిగా మారింది. ప్రభుత్వాలు, సిద్ధాంతపరమైన సంస్థలు, రహస్య గ్రూపులు తమకు వ్యతిరేకంగా ఉన్న దేశాలపై సైబర్ దాడులు నిర్వహిస్తూ కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ర్యాన్సమ్‌వేర్, మాల్వేర్, డేటా చౌర్యం, గూఢచర్యం వంటి పద్ధతుల ద్వారా ఆయా దేశాల భద్రతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ సవాళ్లను భారత్ కూడా తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఆర్థిక, సాంకేతిక, డిజిటల్ రంగాల్లో వేగంగా ఎదుగుతున్న భారతదేశం సైబర్ నేరగాళ్లకు ప్రధాన లక్ష్యంగా మారింది. ముఖ్యంగా సమాచార సాంకేతికం, పరిశ్రమలు, టెలికమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, ఔషధ రంగాలపై దాడులు పెరుగుతున్నాయి. ఈ దాడుల వెనుక పాకిస్థాన్, చైనా, ఉత్తర కొరియా వంటి దేశాలకు చెందిన హ్యాకింగ్ ముఠాలు ఎక్కువగా ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా రష్యాకు చెందిన కొన్ని సైబర్ నేరగాళ్ల నుంచి కూడా ముప్పు ఎదురవుతోంది. భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) ఇటీవలి కాలంలో ఎక్కువగా సైబర్ దాడులకు గురవుతున్నాయి. పరిమిత వనరులు, సాంకేతిక భద్రతలో లోపాల కారణంగా అవి ఈ దాడులను సమర్థంగా ఎదుర్కోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో దేశ ఆర్థిక స్థిరత్వంపై కూడా ప్రభావం పడుతోంది. ప్రపంచ వేదికపై భారత్ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యర్థి శక్తులు కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు, నెట్‌వర్క్‌లపై మాల్వేర్ దాడులను ముమ్మరం చేస్తున్నాయి. వాటిలో ట్రోజన్ మాల్వేర్ దాడులు అత్యధికంగా నమోదవుతున్నాయి. డేటా సెక్యూరిటీ కౌన్సిల్ విడుదల చేసిన 2024 నివేదిక ప్రకారం మొత్తం మాల్వేర్ దాడుల్లో ట్రోజన్ వాటా సుమారు 43 శాతం ఉంది. అనంతరం ఇన్‌ఫెక్టర్లు, వార్మ్స్ వంటి మాల్వేర్ రకాలు చోటు దక్కించుకున్నాయి. గత ఏడాది రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే తెలంగాణ అత్యధిక మాల్వేర్ దాడులను ఎదుర్కొంది. ఆ తర్వాత తమిళనాడు, ఢిల్లీ ఉన్నాయి. నగరాల పరంగా సూరత్ మొదటి స్థానంలో ఉండగా, బెంగళూరు, హైదరాబాద్ తదుపరి స్థానాల్లో నిలిచాయి.

ఇండోనేషియాకు చెందిన హ్యాకింగ్ గ్రూపులు, అలాగే బంగ్లాదేశ్‌కు చెందిన హ్యాక్టివిస్ట్ సంస్థల నుంచి కూడా భారత్‌పై సైబర్ దాడులు పెరుగుతున్నాయి. ఇజ్రాయెల్–హమాస్, ఇజ్రాయెల్–ఇరాన్ ఘర్షణల అనంతరం రాజకీయ ఉద్దేశాలతో జరిగే సైబర్ దాడుల సంఖ్య కూడా అధికమైంది. వీటిలో ప్రభుత్వ ప్రోత్సాహం పొందిన గ్రూపులు, హ్యాక్టివిస్ట్ సంస్థలు భాగస్వాములవుతున్నాయి. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద


> * పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ అనంతరం సైబర్ రంగంలో ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత ప్రభుత్వ వెబ్‌సైట్ల రూపురేఖలను మార్చే ప్రయత్నాలు, మాల్వేర్ చొప్పించే దాడులు అధికమయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత కీలక మౌలిక వసతులు, ఆర్థిక సంస్థలు లక్ష్యంగా మారే అవకాశం ఉందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (CERT–In) హెచ్చరించాయి.

స్థావరాలపై భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ అనంతరం సైబర్ రంగంలో ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత ప్రభుత్వ వెబ్‌సైట్ల రూపురేఖలను మార్చే ప్రయత్నాలు, మాల్వేర్ చొప్పించే దాడులు అధికమయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత కీలక మౌలిక వసతులు, ఆర్థిక సంస్థలు లక్ష్యంగా మారే అవకాశం ఉందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (CERT–In) హెచ్చరించాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌పై లక్షల సంఖ్యలో సైబర్ దాడి ప్రయత్నాలు నమోదయ్యాయి. వాటిలో కొన్నింటిలో హ్యాకర్లు నెట్‌వర్క్‌ల్లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. రక్షణ సంస్థలను లక్ష్యంగా చేసుకుని కొన్ని హ్యాకింగ్



గ్రూపులు మాల్వేర్ దాడులు జరిపేందుకు యత్నించినట్లు భద్రతా సంస్థలు గుర్తించాయి. చైనా పరోక్షంగా పాకిస్థాన్‌కు సాంకేతిక సహకారం అందిస్తూ సైబర్ సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియా ద్వారా భారత్‌పై తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఈ వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. హమాస్‌కు మద్దతుగా ఉన్న కొన్ని హ్యాక్టివిస్ట్ గ్రూపులు కూడా భారత్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు, బ్యాంకింగ్ రంగాలపై డీడీవోఎస్ దాడులు, డేటా చౌర్యం, తప్పుడు సమాచార ప్రచారం వంటి చర్యలకు పాల్పడుతున్నాయి. భారత ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు కంపెనీల నుంచి కీలక సమాచారాన్ని సేకరించేందుకు పదేపదే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మాల్దీవుల్లో "ఇండియా అవుట్" ప్రచారం ద్వారా భారత వ్యతిరేక భావజాలాన్ని ప్రోత్సహించడం, ప్రాంతీయ రాజకీయాల్లో సైబర్ ప్రచారాన్ని వినియోగించడం కూడా గమనార్హం. బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాల్లో భవిష్యత్తులో కూడా ఇలాంటి సైబర్ ప్రభావం పెరిగే అవకాశాలను నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) వంటి సంస్థల ద్వారా రక్షణ చర్యలను మరింత బలోపేతం చేస్తోంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలంటే సైబర్ భద్రతను జాతీయ భద్రతలో అంతర్భాగంగా పరిగణించాలి. ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో ఆధునిక సైబర్ రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. నైపుణ్యం కలిగిన సైబర్ భద్రతా నిపుణులను తీర్చిదిద్దడంతో పాటు పరిశోధన, సాంకేతిక అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలి. బహుముఖ వ్యూహంతో ముందుకు సాగినప్పుడే దేశం సైబర్ ముప్పులను సమర్థంగా ఎదుర్కోగలదు.



హరిప్రసాద్ దూపాటి

# ఎడారి చీమలు

ఎడారి రహదారుల్లో
ఒక తీతువు పిట్ట
బృందగానం చేస్తుంది
పగిలిన ప్రజాస్వామ్యం
ఫలకలపై ఒక
తెల్లకొంగ
రెక్కల్ని చాచి
ఒళ్ళు విరుచు
కుంటుంది

అక్కడి చలిచీమలన్నీ

చరిత్ర పేజీలను
తడుపుతుందో
ఎన్ని తలలు
శిలాఫలకలౌతాయో
ఎలా ఊహించడం

ఒక మతిలేని
తెల్లని అహంకారం
స్వార్థం మేకతోలు
కప్పుకొని
ఎడారి ఇసుక తిన్నెల

రాతిరి మౌనంగా
వాయులీనమై
పోవచ్చు
చంద్రుడు మబ్బుల
వెనుక
కళ్ళు మూసుకోవచ్చు
కానీ... నీ దౌష్ట్య
పర్వంలో
తెగిపడిన
దేహ శకలాలలోంచి
పగనే ఊపిరి చేసుకొని
పుట్టుకొచ్చే
ఇనుప పక్షులు
ఏదో ఒకరోజు
నీ ఇంటికప్పు
మీద
ఎగురు
తాయేమో
చూడు



చాచిన రెక్కల
కింద

పగలంతా గొంతులు
చించుకుంటున్నాయి
పుట్టలు చెట్లు వదిలి
నక్కల కూతలు
వింటున్నాయి
ఒక్కొక్కటి కలిసి
గుంపులైతున్నయ్

ఇప్పుడు అక్కడి
ప్రతిరాత్రి
ఎన్ని ఊపిరులకు
ఉరి వేస్తుందో
ఎన్ని రక్తపు చుక్కలై


మీద
శాంతి వచనాల
పిల్లిమొగ్గలు వేస్తుంది
కూలిన శ్రమ సౌధాల
సాక్షిగా
శిథిలాల కింద నలిగిన
ఆత్మాభిమానం
సాక్షిగా
అక్కడి ఇసుక
ఇప్పుడు
రక్త తిలకం
దిద్దుకుంటుంది

నిప్పుల్ని దాచుకుని
గురి తప్పని లక్ష్యాలై
నీ పొగరు గురుతుల
సౌధాల వైపు
ఖచ్చితంగా
దూసుకు వస్తాయి
నిన్నటి కాలం పేజీలు
చూడు
నేల రాలిన నీ
అహంకారం
మానని గాయమై
తడారి పోకుండా
నిన్నే చూస్తున్నట్టుంది.

# ఆపత్కాలంలో ఆపద్ధర్మ ప్రధాని నందా

గుల్జారీలాల్ నందా పేరు ఈ తరం వారికి చాలా మంది తెలియక పోవచ్చు. అయన భారత దేశానికి రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధాన మంత్రిగా భాధ్యతలను చేపట్టారు. పదవిలో ఉన్న ప్రధాని ఆకస్మికంగా మరణిస్తే, లోకసభ సభ్యులు మరో నేతను ఎన్నుకుని ఆ పదవిలో సదరు నేత చేరే వరకు తాత్కాలికంగా ప్రధాని పదవిని రాజ్యాంగం ప్రకారం నిర్వహించే పదాధికారిని ఆపద్ధర్మ ప్రధాన మంత్రి అంటారు. అలా నందా మొదటి సారి 1964 లో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మరణం తరువాత13 రోజులు (27 మే 1964 – 9 జూన్ 1964); రెండవసారి 1966లో లాల్ బహదూర్ శాస్త్రి మరణం తరువాత (11 జనవరి 1966 – 24 జనవరి 1966) 13 రోజులు ఈ పదవిని చేపట్టారు. గుల్జారీలాల్ నందా (జూలై 4, 1898 – జనవరి 15, 1998) నిబద్ధత కలిగిన జాతీయ రాజకీయ నాయకుడు, ఆర్థికవేత్త. కార్మిక సమస్యలపై ప్రత్యేకంగా కృషిచేసిన వ్యక్తి. రెండు పర్యాయములు భారతదేశ తాత్కాలిక ప్రధాన మంత్రిగా నెల రోజుల లోపే పదవిలో ఉన్నారు. రెండు సందర్భాలలోనూ లోకసభలో మెజారిటీ సభ్యులు కలిగి ఉన్న భారత జాతీయ కాంగ్రెస్, లోకసభ నాయకుడిని అంటే ప్రధాన మంత్రిగా కొత్త నేత ఎన్నిన్నుకునే వరకు ఈ రెండు సందర్భాలలో దేశ మలి రాష్ట్రపతి సర్వెపల్లి రాధా కృష్ణన్ చేత ప్రమాణ స్వీకారం చేయించబడి, పరిపాలన బాధ్యతలు చేపట్టారు.1997లో అతనికి భారత రత్న పురస్కారం స్వీకరించారు. గుల్జారీలాల్ నందా 1898 జూలై 4న బ్రిటిష్ ఇండియాలో అవిభాజ్య పంజాబ్ ప్రాంతములోని సియాల్‌కోట్ (ప్రస్తుతము పంజాబ్ (పాకిస్తాన్)లో ఉన్నది) పంజాబీ హిందూ కుటుంబంలో జన్మించారు. లాహోర్, అమృత్‌సర్, ఆగ్రా, అలహాబాద్ లలో విద్యాభ్యాసం చేసారు.

ఆయన1920–1921 వరకు ఈయన అలహాబాద్ విశ్వవిద్యాలయములో కార్మిక సమస్యలపై పరిశోధన చేశారు. 1921 లో బొంబాయిలోని నేషనల్ కాలేజీలో ఆచార్య పదవిని పొందారు. అదే సంవత్సరము బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమములో పాల్గొన్నారు. 1922లో అహమ్మదాబాద్ టెక్స్‌టైల్ కార్మిక సంఘము కార్యదర్శిగా చేరి 1946 వరకు అందులోనే కొనసాగారు. 1932లో సత్యాగ్రహము చేసి జైలు కెళ్లారు. మరలా 1942 నుండి 1944 వరకు జైలులో గడిపారు. రిజిస్టరు కాబడిన "అలహాబాదు విశ్వ విద్యాలయ పూర్వ విద్యార్థుల అసోసియేషన్" విడుదలచేసిన 42 సభ్యుల జాబితాలో "గర్వపడ వలసిన పూర్వ విద్యార్థి" గా గౌరవింప బడ్డారు. 1937లో బ్రిటిష్ ప్రభుత్వంలో బొంబాయి శాసనసభకు ఎన్నికైనారు. తరువాత 1937 నుండి 1939 వరకు బొంబాయి



ప్రభుత్వంలో పార్లమెంటు సెక్రటరీ గా (కార్మిక, ఎక్సైజ్ శాఖలు) సేవలనందించారు. 1946 నుండి 1950 వరకు బొంబాయి ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు అతను రాష్ట్ర శాసనసభలో కార్మిక వివాదాల బిల్లును ప్రవేశపెట్టడంలో విజయవంతంగా నాయకత్వం వహించారు. కస్తూర్బా మెమోరియల్ ట్రస్టు లో ఒక ట్రస్టీగా తన సేవలను అందించారు. హిందూస్థాన్ మజదూర్ సేవక్ సంఘ్ కు సెక్రటరీగా, బొంబాయి హౌసింగ్ బోర్డు కు చైర్మన్ గా పని చేశారు. జాతీయ ప్లానింగ్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. "ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్" ను నిర్వహించడంలో ముఖ్యపాత్ర వహించి, తరువాత ఆ సంస్థకు అధ్యక్షునిగా భాధ్యతలు చేపట్టారు.

1947లో నందా జెనీవా, స్విడ్జర్లాండ్ దేశాలలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సభలకు ప్రభుత్వ ప్రతినిధిగా హాజరయ్యారు. ఆ సమావేశంలో "ఫ్రీడం ఆఫ్ అసోసియేషన్ కమిటి"లో పనిచేస్తూ, స్వీడన్, ఫ్రాన్స్, స్విడ్జర్లాండ్, బెల్జియం, యు.కె దేశాలను సందర్శించి ఆ దేశాలలో గల కార్మికులు, వారి గృహ పరిస్థితులను అధ్యయనం చేసారు. మార్చి 1950లో భారత ప్లానింగ్ కమీషన్ లో వైస్ చైర్మన్ గా చేరారు. 1951 సెప్టెంబరులో అతను భారత ప్రభుత్వంలో ప్లానింగ్ మంత్రిగా నియమింప బడ్డారు. ఆయనకు వ్యవసాయం, విద్యుత్ శాఖలను కూడా అదనంగా కేటాయించారు. 1952 సార్వత్రిక ఎన్నికలలో బొంబాయి నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి ప్లానింగ్, వ్యవసాయం, విద్యుత్ శాఖలకు మంత్రిగా నియమితుడయ్యారు. 1955 లో సింగపూర్ లో జరిగిన ప్లాన్ కన్సల్టేటివ్ కమిటీకి భారతీయ ప్రతినిధులకు నాయకత్వం వహించారు. నందా 1957 ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నిక అయి కార్మిక, ఉపాధి, ప్లానింగ్ శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసారు. 1959 లోజెనీవా జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశాలలో పాల్గొన్నారు. తరువాత ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మంగా భాధ్యతలు చేపట్టారు. 1959లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, యుగోస్లేవియా, ఆస్ట్రియా దేశాలకు పర్యటించారు.

> *మార్చి 1950లో భారత ప్లానింగ్ కమీషన్ లో వైస్ చైర్మన్ గా చేరారు. 1951 సెప్టెంబరులో అతను భారత ప్రభుత్వంలో ప్లానింగ్ మంత్రిగా నియమింప బడ్డారు. ఆయనకు వ్యవసాయం, విద్యుత్ శాఖలను కూడా అదనంగా కేటాయించారు. 1952 సార్వత్రిక ఎన్నికలలో బొంబాయి నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి ప్లానింగ్, వ్యవసాయం, విద్యుత్ శాఖలకు మంత్రిగా నియమితుడయ్యారు. 1955 లో సింగపూర్ లో జరిగిన ప్లాన్ కన్సల్టేటివ్ కమిటీకి భారతీయ ప్రతినిధులకు నాయకత్వం వహించారు. నందా 1957 ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నిక అయి కార్మిక, ఉపాధి, ప్లానింగ్ శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేసారు. 1959 లోజెనీవా జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశాలలో పాల్గొన్నారు. తరువాత ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మంగా భాధ్యతలు చేపట్టారు. 1959లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, యుగోస్లేవియా, ఆస్ట్రియా దేశాలకు పర్యటించారు.*

నందా 1962 ఎన్నికలలో లోక్‌సభకు గుజరాత్ లోని శంబర్ కాంత నియోజకవర్గం నుండి తిరిగి ఎన్నికయ్యారు. సామ్యవాద నిర్మాణం కోసం కాంగ్రెస్ ఫోరం ప్రారంభించారు.1962 – 1963 కాలంలో కార్మిక, ఉపాధి శాఖలకు కేంద్రమంత్రిగాను, 1963 – 1966 కాలంలో హోం మంత్రిగానూ పదవులను చేపట్టారు. 1967,1971 లోక్‌సభ ఎన్నికలలో హర్యానాలోని కైతల్ నియోజవవర్గం నుండి ఎన్నికైనారు. 1970 – 1971 కాలంలో రైల్వే శాఖకు కేంద్రమంత్రిగా సేవలనందించారు. గుల్జారిలాల్ నందా రెండు సార్లు ఆపద్ధర్మ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో చైనాతో, పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన కీలకమైన సమయంలో సమయోచితంగా పదవి నిర్వహించారు. నందా 1998 జనవరి 15న తన 99వ యేట మరణించారు.



సంగనబట్ల
9440595494

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

జన జీవన సమస్తం
ప్లాస్టిక్ పీడన మయం
సౌకర్యం పేరున
ప్లాస్టిక్ వినియోగం
జీవనశైలిలో భాగమైంది

కూరగాయలు పాలు
పెరుగు టిఫిన్ క్యారేజ్
వినియోగ వస్తువుల
వాడకంలో సింగిల్
యూజ్ ప్లాస్టిక్ కవర్లు
పెరిగి ప్రాణాంతక మైంది

ఒక్కసారి వాడి పారేసే
ప్లాస్టిక్ సంచి శతాబ్దాల
పాటు భూమికి మోయలేని
బరువు అవుతుంది

చెరువులు నదులను
ముంచేస్తుంది గాలిని
నీటిని విషం చేస్తోంది
సింగిల్ యూస్ ప్లాస్టిక్
చెబుదాం స్వస్తి అప్పుడేకదా

మన భూమికి అసలైన ఆస్తి

ప్లాస్టిక్ కాలుష్యం
మానవ మనుగడకు
ప్రమాదకర మైంది
ప్లాస్టిక్ వ్యర్థాలు
పర్యావరణానికి
ముప్పుగా మారాయి

ప్లాస్టిక్‌ను కాల్చడం
విషవాయువు పెరిగి
ఆహారం నీరు కలుషితమై
మనుషుల ఆరోగ్యందెబ్బతిని
భయంకర రోగాలు
ప్రభలు తున్నాయి వైద్య
ఖర్చులు పెరిగి ఆర్థిక పరిస్థితి
దిగజారుతోంది

ప్రతి ఏటా నాల్గు వందల
మిలియన్ల ప్లాస్టిక్ ఉత్పత్తులు
నింగి నేల నీరు సముద్రాలను
ప్లాస్టిక్ తో నింపుతూ
కాలుష్య కాసారాలకు

ఆవాసాలుగా మారాయి

కర్బన ఉద్గారాలను శిలాజ
ఇంధనాలను తగ్గించాలి
నగరాల్లో అపార్ట్మెంట్ కల్చర్
తగ్గించాలి వికేంద్రీకృత
ఉత్పత్తులను ప్రోత్సాహించాలి

చేనేత రంగానికి చేయూత
ఇవ్వాలి సేంద్రీయ సేద్యం
మట్టి పాత్రల వాడకంపై
అవగాహన పర్యావరణ పై
చైతన్యం పెంచాలి

మానవ స్వార్థం పడగ విప్పింది
భూగోళం కాలుష్య మయమైంది
భూమాతను రక్షించుకోవాలి
కలుషిత కారకాలను నిషేధించాలి

ప్లాస్టిక్ కాలుష్యం మానవాళికి
భూగోళ ఆరోగ్యానికి చేసే హాని
మీద అవగాహన కల్పించడానికి
ఈ ఏడు ప్లాస్టిక్ బ్యాగ్ రహిత
దినోత్సవం (2026) థీమ్
ఒకేసారి ఉపయోగించే
ప్లాస్టిక్ ల నుండి విముక్తి
పొందడం స్థిరమైన భవిష్యత్తు
వైపు అడుగులు వేయడం

ఒక్కసారి మాత్రమే వాడి
పారేసే ప్లాస్టిక్ సంచులు
కవర్లపై ఆధారపడటాన్ని
పూర్తిగా తగ్గించడం

నిత్యజీవితంలో ప్లాస్టిక్ బదులుగా
పర్యావరణ అనుకూలమైన బట్ట
సంచులు జనుపనార సంచులు
మరియు కాగితం సంచులను



వాడేలాప్రజలను ప్రోత్సహించడం

భూమి సముద్రాలు మరియు
వన్యప్రాణులను ప్లాస్టిక్
కాలుష్యం నుండి కాపాడుకుంటూ
స్వచ్ఛమైన సమాజాన్ని
నిర్మించడం.

ప్లాస్టిక్ వాడకం వద్దు
ప్రత్యామ్నాయాల ఉత్పత్తి
వినియోగమే ముద్దు

ప్లాస్టిక్ కాలుష్య రహిత ఉత్పత్తి
విధానాలే పాలకుల విధానం
కావాలి ప్లాస్టిక్ రహిత
సమాజ
స్థాపనకు ప్రభుత్వాలు
పౌర
సమాజం ఉద్యమించాలి

కనుమరుగవ్వాలి
ప్లాటిక్ సంచి
కళకళలాడాలి జనుప
నార సంచి
భూదేవిని రక్షించే మార్గంగా
బట్టసంచి కాగితపు సంచులు
కావాలి ప్రత్యామ్నాయం

మనచేతిలోఉండాలి జనుప సంచి
సంచి ప్లాస్టిక్ వాడితే పృథ్వికి చేటు
ప్రకృతికి జరుగును కోలుకోని వేటు
పారేసే ప్లాస్టిక్ తెచ్చును జబ్బు
జనుప సంచితో ప్రజారోగ్యం
మెరుగు

రండికదలిరండి జనులారా
ప్లాస్టిక్ మహమ్మారిని తరమేద్దాం
చేపడుదాం జనుపనార సంచులు

పునరుత్పత్తి ఇంధన శక్తి వనరుల
వినియోగం పెరుగాలి
బయో ఎనర్జీ సూర్య రష్మి
పవన విద్యుత్ శిలాజ ఇంధన
వనరుల ఉపయోగం పెరగాలి
ప్రత్యామ్నాయ పునరుత్పాదక
వనరుల వినియోగం పెరుగాలి
కాలుష్య రహిత పరిశ్రమలు
బట్ట సంచులు జనపనార
సంచులు చేతబడదాం
సమాజానికి ప్లాస్టిక్ రహిత
సుస్థిర భవిష్యత్తును ఇద్దాం

ఈరోజేమనమంతా ప్రతిజ్ఞ చేద్దాం
పచ్చధనం ప్రకృతిని రాబోయే
తరానికి కానుకగా ఇద్దాం.

నేదునూరి కనకయ్య
9440245771

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# జాతీయం-అంతర్జాతీయం



## సీఎంపై వ్యాఖ్యలు ఎమ్మెల్యే నిర్బంధం

**తమిళనాడు :** టీవీకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ( పై అనుచిత వ్యాఖ్యలు చేసిన డీఎంకే ఎమ్మెల్యే అనితా ఆర్. రాధాకృష్ణన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు బెయిల్ కోసం ఆయన చేసిన అభ్యర్థనను మద్రాస్ హైకోర్టు తోసిపుచ్చడంతో పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. జూన్ 20న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం.కరుణానిధి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విజయ్‌పై రాధాకృష్ణన్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. చిత్ర పరిశ్రమ నుంచి ఆయన రాజకీయ అరంగేట్రాన్ని ఉద్దేశించి వ్యంగ్యంగా మాట్లాడటంతో పాటు ఓ నటి ప్రస్తావన కూడా తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే ఆయనపై కేసు నమోదైంది. తాజాగా హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో పోలీసులు సదరు ఎమ్మెల్యేను అరెస్టు చేశారు. ఈ అరెస్టును డీఎంకే ఎంపీ కనిమొళి ఖండించారు. ప్రతిపక్షాలపై రాష్ట్ర ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడుతోందని ఆమె ఆరోపించారు.

## అయోధ్య కేసు స్పందించిన ఆర్ఎస్ఎస్



**వుదయం డెస్క్,** అయోధ్య రామ మందిర విరాళాల చోరీ ఘటనపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆందోళన వ్యక్తం చేసింది. రాముడి విరాళాలను దొంగిలించడం తమను తీవ్రంగా బాధిస్తోందని ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే విచారం వ్యక్తం చేశారు. తరతరాలుగా భక్తుల త్యాగాలు, అంకితభావం కారణంగా శ్రీరామ జన్మభూమిలోని ఈ భారీ ఆలయం రూపుదిద్దుకుందన్నారు. ఆలయ నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన ను ఒక ప్రత్యేకమైన అంశంగా పరిగణించి, ఆలయ నిర్వహణలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దాలని హోసబలే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌ను కోరారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతున్నందున నిందితులకు శిక్ష పడే వరకు సంయమనం పాటించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను అవకాశంగా తీసుకొని కొందరు వ్యక్తులు హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.

రామ మందిర విరాళాల దుర్వినియోగం కేసు నేపథ్యంలో రాజీనామా చేసిన అయోధ్య ఆలయ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రాలకు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ షోకాజ్ నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆలయ అధికారుల మధ్య జులై 6న జరగనున్న కీలక సమావేశంలో ఈ చర్యలు తీసుకునే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విరాళాల అవకతవకలకు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని వారిని కోరనున్నట్లు తెలిపాయి.

దర్యాప్తు అనంతరం వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

# చైనాకే కిమ్ సవాల్

- డ్రాగన్‌కు డబుల్ డోస్
- బీజింగ్-ప్యాంగ్యాంగ్ వైరం
- చైనా చేతిలో రిమోట్ పనిచేయట్లేదా?



**వుదయం డెస్క్,**
ఒకప్పుడు చైనా చేతిలో రిమోట్ కంట్రోల్‌లా ఉన్న ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ జోంగ్ ఉన్.. ఇప్పుడు ఏకంగా చైనాకే ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అటు రష్యాతో గుట్టుగా నడిపిన ఆయుధాల బేరం.. ఇటు అమెరికాను ముప్పుతిప్పలు పెడుతున్న వైనం.. వీటన్నిటి మధ్య చైనా అసహనం..! అసలు కిమ్ జోంగ్ ఉన్ ఆడుతున్న ఈ గ్లోబల్ మైండ్ గేమ్ ఏంటి? చైనారష్యాల మధ్య ఉత్తర కొరియా ఎలా నలిగిపోతోంది? లేక ఇద్దరినీ వాడుకుంటోందా? అనే ప్రశ్నలు అంతర్జాతీయంగా చర్చకు దారితీస్తున్నాయి.

**జుచే నుంచి హత్యల వరకు..**

ఈ గ్లోబల్ ఈక్వేషన్ అర్థం కావాలంటే.. మనం కొంచెం చరిత్ర పేజీల్లో వెనక్కి వెళ్లాలి. ఉత్తర కొరియా వ్యవస్థాపకుడు, కిమ్ జోంగ్ ఉన్ తాత అయిన కిమ్ ఇల్ సంగ్.. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌తో పోరాడిన గట్టి మిలిటరీ లీడర్. ఆయన దేశాన్ని ఏర్పాటు చేశాక 'జుచే' (Juche) అనే ఒక వింత సిద్ధాంతాన్ని తీసుకొచ్చారు. జుచే అంటే.. 'స్వయం సమృద్ధి' అని అర్థం. అంటే.. ఎవరితోనూ సంబంధం లేకుండా ఒంటరిగా బతకడం, అభివృద్ధి చెందడం. దాంతో.. ప్రపంచమంతా ఇండస్ట్రియల్ ఏజ్‌లో దూసుకుపోతుంటే.. ఉత్తర కొరియా మాత్రం ఒక చీకటి సామ్రాజ్యంగా మిగిలిపోయింది. ఎంతలా అంటే, రాజధాని ప్యాంగ్యాంగ్ మినహా దేశంలో దశాబ్దాల పాటు కరెంట్ కూడా లేని పరిస్థితి. కట్ చేస్తే.. 1990ల్లో సోవియట్ యూనియన్ కుప్పకూలిపోయింది. అప్పటివరకు రష్యా నుంచి కొరియాకు వస్తున్న సాయం ఆగిపోయింది. ఈ పరిణామాలతో కిమ్ ఇల్ సంగ్ ఒక ప్రాక్టికల్ నిర్ణయం తీసుకున్నారు. 'జుచే' వర్కవుట్ కాదని గ్రహించి, దక్షిణ కొరియాతో విలీనం కోసం చర్చలకు సిద్ధపడ్డారు. కానీ, అంతర్జాతీయ ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ విలీనం జరిగితే తమ పదవులు ఊడిపోతాయని భయపడిన అక్కడి మిలిటరీ జనరల్స్.. కిమ్ ఇల్ సంగ్‌ను రహస్యంగా అంతమొందించారు. ఆ తర్వాత వచ్చిన కిమ్ జోంగ్ ఇల్.. కరడుగట్టిన కమ్యూనిస్ట్ భావజాలంతో బతికారు. ఆయన తెచ్చిన అనాలోచిత అగ్రికల్చర్ సంస్కరణల వల్ల దేశంలో ఏకంగా 20 లక్షల మంది ఆకలితో అలమటించి చనిపోయారు.

**కిమ్ హత్యాకాండ..!**

దేశాన్ని నాశనం చేస్తున్న కిమ్ జోంగ్ ఇల్‌ను చూసి మిలిటరీ జనరల్స్ అలర్ట్ అయ్యారు. తర్వాతి తరం అయినా ప్రపంచాన్ని చూసి నేర్చుకోవాలని.. అప్పట్లో చిన్న పిల్లోడైన కిమ్ జోంగ్ ఉన్‌ను స్విట్జర్లాండ్‌కు పంపించి చదివించారు. కానీ, అనుకోకుండా కిమ్ జోంగ్ ఇల్ చనిపోవడంతో.. కేవలం 20 ఏళ్ల చిరు ప్రాయంలోనే కిమ్ జోంగ్ ఉన్ దేశాధినేత అయ్యాడు. కానీ ఇక్కడే అసలైన ట్విస్ట్ ఉంది. మిలిటరీ జనరల్స్ తన తాతను, తండ్రిని ఎలా వాడుకున్నారో కిమ్‌కు బాగా తెలుసు. అందుకే పవర్‌లోకి రాగానే.. తన తండ్రి కాలం నాటి పాత తరం జనరల్‌స్‌ను ఒక్కొక్కరినీ లేపేయడం మొదలుపెట్టాడు. సింగపూర్‌లో ఒకరిని చంపించాడు. రైల్వే మినిస్టర్‌ను ఏకంగా రైలు కిందే వేయించాడు. డిఫెన్స్ అటాచీని యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో షూట్ చేయించాడు. ఇలా భయోత్పాతం సృష్టించి.. టోటల్ పవర్‌ను తన గుప్పిట్లోకి తెచ్చుకున్నాడు కిమ్. కిమ్ అంతర్గతంగా పవర్ స్ట్రాంగ్ చేసుకున్నా.. ఎక్స్‌టర్నల్‌గా చైనా ఆధిపత్యం ఎక్కువైంది. 2017 సమయంలో.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్.. కిమ్‌ను బీజింగ్ పిలిపించుకుని తాతలా క్లాసులు పీకేవారు. చైనా మీడియా కూడా కిమ్‌ను ఒక చిన్న ప్రావిన్స్ లీడర్‌లా తక్కువ చేసి చూపించేది. ఇది ఈ యంగ్ డిక్టేటర్‌కు అస్సలు నచ్చలేదు. చైనా అహాన్ని దెబ్బకొట్టడానికి.. కిమ్ నేరుగా అప్పటి అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌తో చేతులు కలిపాడు. సింగపూర్, వియత్నాంలలో సమ్మిట్స్ జరిగాయి. అయితే, ట్రంప్ స్టేట్ డిపార్ట్‌మెంట్ బ్రీఫింగ్స్ సరిగ్గా చదవకపోవడం వల్ల.. ఆ చర్చలు ఫలించలేదు. అమెరికా చాప్టర్ క్లోజ్ అయింది.

**కలిసొచ్చిన ఉక్రెయిన్ యుద్ధం**

చైనా ఒత్తిడి పెరుగుతోంది. మరి కిమ్ ఏం చేయాలి? సరిగ్గా అప్పుడే వచ్చింది ఉక్రెయిన్ యుద్ధం! 2022లో ఉక్రెయిన్‌పై యుద్ధం వల్ల రష్యా ఒంటరైంది. ఆయుధాల కొరత వచ్చింది. ఇదే అదనుగా కిమ్ రంగంలోకి దిగాడు. దశాబ్దాలుగా దాచి ఉంచిన కోట్ల కొద్దీ ఆర్టిలరీ షాట్‌స్‌ను రష్యాకు ట్రైన్ల ద్వారా పంపాడు. ఎంతలా అంటే, యుద్ధంలో రష్యా వాడిన ఆయుధాల్లో మూడింట ఒక వంతు ఉత్తర కొరియా అందజేసినవే..! అంతేకాదు.. ఏకంగా 10,000 మంది కొరియన్ సైనికులను రష్యా బోర్డర్‌లో రష్యా తరపున యుద్ధం చేయడానికి పంపాడు. దీనికి ప్రతిఫలంగా రష్యా నుంచి కిమ్ ఏం తీసుకున్నాడో తెలుసా? అత్యాధునిక స్పేస్ టెక్నాలజీ..! ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిసైల్ సాంకేతికత! దీనివల్ల ఇప్పుడు ఉత్తర కొరియా అమెరికాలోని ఏ మూలనైనా న్యూక్లియర్ మిసైల్‌తో కొట్టగల సామర్థ్యం సంపాదించింది. అంటే, కిమ్‌కు కావాల్సిన డబ్బు, ఎనర్జీ, టెక్నాలజీ అన్నీ ఇప్పుడు రష్యా ఇస్తోంది. దీంతో చైనా మీద ఆధారపడాల్సిన అవసరం కిమ్‌కు పూర్తిగా తప్పిపోయింది!

**నో విలీనం..**

ఇదీ అసలు మ్యాటర్. ఇప్పుడు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్యాంగ్యాంగ్ ఎందుకు వెళ్లారంటే.. తమ చేతుల్లోంచి జారిపోయి రష్యా గూటికి చేరిన కిమ్‌ను మళ్లీ లొంగదీసుకోవడానికి. కానీ కిమ్ మాత్రం 'తగ్గేదే లే' అంటున్నాడు. ఎలాంటి షరతులు లేకుండా సాయం చేస్తేనే ఓకే అని.. లేదంటే పొమ్మని నిర్మొహమాటంగా చెబుతున్నాడు. ఎందుకంటే కిమ్ ఈ ఏడాది ఒక సంచలన నిర్ణయం తీసుకున్నాడు.

తమ రాజ్యాంగాన్ని మార్చేసి, "ఇకపై దక్షిణ కొరియాతో విలీనం అనే ముచ్చటే లేదు.. మాది విడిగా ఉండే ఒక స్వతంత్ర అణు దేశం" అని డిక్లేర్ చేసేశాడు. చైనా లాంటి ఒక గ్లోబల్ సూపర్ పవర్‌కే చుక్కలు చూపిస్తున్న కిమ్ జోంగ్ ఉన్.. రాబోయే రోజుల్లో ఆసియా పసిఫిక్ రీజియన్‌లో, ముఖ్యంగా గ్లోబల్ ఎకానమీలో ఎలాంటి అలజడి సృష్టిస్తాడో అని అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హంటా వైరస్ గుబులు ఖతం ఎట్టకేలకు ఊపిరి పీల్చుకున్న జనం

**వుదయం డెస్క్,**
ఈ ఘటన ఎంవీ హోండియస్ క్రూయిజ్ నౌకలో జరిగింది. ఈ నౌక ఏప్రిల్ 1న అర్జెంటీనా నుంచి అంటార్కిటికా పర్యటనకు బయలుదేరింది. ప్రయాణం మధ్యలో కొందరు ప్రయాణికులు తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో అస్వస్థతకు గురయ్యారు. పరీక్షలు చేయగా, వారికి ఆండీస్ హంటా వైరస్ అనే అరుదైన వైరస్ సోకినట్లు తేలింది. ఈ వైరస్ సాధారణంగా ఎలుకల ద్వారా వ్యాపిస్తుంది. అయితే ఈ రకమైన వైరస్ అరుదుగా ఒక మనిషి నుంచి మరో మనిషికి కూడా సోకే అవకాశం ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా అప్రమత్తత పెరిగింది. ఈ వ్యాప్తిలో మొత్తం 13 మంది వైరస్ బారిన పడగా, ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బాధితుల్లో బ్రిటన్, అమెరికా, నెదర్లాండ్స్, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్ తదితర దేశాలకు చెందిన ప్రయాణికులు ఉన్నారు. అలాగే భారత్‌కు చెందిన ఇద్దరు సిబ్బంది కూడా ఈ నౌకలో పనిచేశారు. అయితే వారికి



ఎలాంటి లక్షణాలు కనిపించలేదని, ముందుజాగ్రత్తగా పర్యవేక్షణలో ఉంచినట్లు భారత ఆరోగ్య అధికారులు అప్పట్లో వెల్లడించారు. దేశానికి ఎలాంటి తక్షణ ముప్పు లేదని కూడా స్పష్టం చేశారు. వైరస్ వ్యాప్తి గుర్తించిన వెంటనే ప్రపంచ ఆరోగ్య సంస్థ, పలు దేశాల ప్రభుత్వాలు కలిసి చర్యలు చేపట్టాయి. నౌకలో ఉన్న ప్రయాణికులను వారి వారి దేశాలకు ప్రత్యేక ఏర్పాట్లతో పంపించి, 42 రోజుల పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 33 దేశాల్లో వందలాది మంది కాంటాక్టులను గుర్తించి పర్యవేక్షించారు. చివరకు చివరి వ్యక్తి కూడా ఆరోగ్యంగా బయటపడటంతో వైరస్ వ్యాప్తి గొలుసు పూర్తిగా తెగిపోయిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. నిపుణుల ప్రకారం, హంటావైరస్ సాధారణంగా మనుషుల మధ్య సులభంగా వ్యాపించదు. ఎక్కువగా ఎలుకల మూత్రం, విసర్జన, వాటి ద్వారా కలుషితమైన ప్రదేశాల వల్ల సోకుతుంది.

అయితే ఈ ఘటనకు కారణమైన ఆండీస్ హంటావైరస్ మాత్రం అరుదుగా మనిషి నుంచి మనిషికి వ్యాపించే లక్షణం కలిగి ఉండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించింది. ఈ ఘటన ముగియడం ప్రపంచానికి ఊరటనిచ్చినప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి వ్యాధులు వ్యాపించినప్పుడు దేశాల మధ్య వేగవంతమైన సమాచారం, తక్షణ పరీక్షలు, కాంటాక్ట్ ట్రేసింగ్, క్వారంటైన్ వంటి చర్యలు ఎంత ముఖ్యమో మరోసారి ఈ సంఘటన గుర్తు చేసిందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

## కుకీ దొంగతనం: ఉద్యోగి అవుట్

- రూ.1.9 కోట్ల జీతగాడిపై వేటు
- ఫోర్డ్‌లో విచిత్ర ఘటన!

చాక్లెట్ కుకీ దొంగలించాడనే కారణంతో ప్రముఖ వాహన తయారీ సంస్థ ఫోర్డ్ రూ.1.9 కోట్ల జీతం తీసుకునే ఓ ఉద్యోగిని తొలగించింది. ఈ ఘటన అమెరికాలో వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కెంటకీలోని లూయిస్‌విల్లేలో ఉన్న ఫోర్డ్ ట్రక్ ఫ్యాక్టరీలో.. 60ఏళ్ల కర్ట్ క్రోమ్ 11 ఏళ్లుగా పని చేస్తున్నాడు. ఎంతో విధేయతగా సగటున వారానికి 60 గంటలు పనిచేసేవాడినని.. అయినప్పటికీ తప్పుడు ఆరోపణలతో తనను ఉద్యోగం నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాను కంపెనీలో రూ. 1.9 కోట్లు సంపాదిస్తున్నానని.. గతేడాది ఆఫీస్ క్యాంటీన్‌లో సుమారు రూ. 1.14 లక్షలు ఖర్చు చేశానని తెలిపాడు. ఇటీవల కంపెనీలో ఉన్న సమయంలో షుగర్ లెవల్స్ పడిపోతున్నట్లు అనిపించడంతో ఓ చాక్లెట్ కుకీ (రూ.186)ని కొనుగోలు చేశానని పేర్కొన్నాడు.



కొద్ది రోజుల అనంతరం సూపర్‌వైజర్ తనను పిలిచి ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు చెప్పాడని.. కారణమేంటని అడగ్గా కుకీని దొంగలించినందుకు జాబ్ నుంచి తీసేస్తున్నట్లు పేర్కొన్నాడని వెల్లడించాడు

. తాను కుకీని దొంగలించలేదని.. దానిని కొనుగోలు చేసినట్లు తన వద్ద బిల్లు ఉందని చెప్పినప్పటికీబలవంతంగా ఫ్యాక్టరీ ప్రాంగణం నుంచి బయటకు పంపేశారని ఆరోపించాడు.ఐరాస ప్రధాన కార్యాలయం ఎదుట టిబెట్ పతాకంతో వ్యక్తి ఆత్మహత్య

ఆ బిల్లు స్క్రీన్‌షాట్ పంపించిన అనంతరం తాను నిర్దోషిగా తేలడంతో ఉద్యోగానికి తిరిగి రావాలని యూనియన్ ప్రతినిధి పిలిచారని బాధితుడు వెల్లడించాడు. కానీ తనను అవమానించిన చోట పని చేయకూడదని నిర్ణయించుకున్నట్లు అతడు వెల్లడించాడు.

ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఉద్యోగి పట్ల ఫోర్డ్ అధికారుల తీరును నెటిజన్లు విమర్శిస్తున్నారు.

### ట్రంప్‌కు నోబెల్ నామినేషన్!

## బైడెన్ కుమారుడి సంచలన నిర్ణయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను ఆయన విరోధి హంటర్ బైడెన్ నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేశారు. ట్రంప్‌ను విమర్శిస్తూ.. వ్యంగ్యంగా నామినేట్ చేస్తూ హంటర్ బైడెన్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ''నేను అధికారికంగా డొనాల్డ్ జే ట్రంప్‌ను నోబెల్ పీస్ ప్రైజ్‌కు నామినేట్ చేస్తున్నాను. చరిత్రలో ఏ అధ్యక్షుడు ఒకే యుద్ధాన్ని పలు మార్లు ఆపలేదు. మన ప్రియతమ నేత ఇరాన్‌తో యుద్ధాన్ని సీఎన్ఎన్ గణాంకాల ప్రకారం 38 సార్లు ఆపారు. ఇలా గతంలో ఏ అధ్యక్షుడూ చేయలేదు.



ఇప్పుడు ఆయన ఆ యుద్ధాన్ని ముగించడానికి చాలా దూరంలోనే ఉన్నారు. ఈ రికార్డ్ నోబెల్ కమిటీ గుర్తింపునకు అర్హమైందే. ఈ విషయంపై దృష్టి పెట్టినందుకు ధన్యవాదాలు'' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. సాధారణంగా ట్రంప్ ట్రూత్ పోస్టుల ముగింపులో కూడా 'ఈ విషయంపై దృష్టి పెట్టినందుకు ధన్యవాదాలు' అనే వాక్యం వాడుతుండటం గమనార్హం. జోబైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. ఆయన్ను లక్ష్యంగా చేసుకోవడానికి ట్రంప్ తరచూ ఆయన కుమారుడు హంటర్‌పై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టేవారు. తాజాగా హంటర్ పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అమెరికా సిట్టింగ్ అధ్యక్షుల్లో ఇద్దరు మాత్రమే నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు.

వారిలో వుడ్రో విల్సన్ (1920), బరాక్

## చైనీస్ యాప్‌ల తొలగింపు

**దిల్లీ:**
స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి ఇరిక్షాలను షట్‌డౌన్ చేస్తున్న వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. మార్గమధ్యంలో ఆటోల నిలిపివేతకు కారణమవుతున్న మూడు చైనా యాప్‌లను గుర్తించి చర్యలు చేపట్టింది. యాపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లేస్టోర్ నుంచి వాటి తొలగింపునకు ఆదేశాలు ఇచ్చింది. ఇరిక్షాలను నడిరోడ్డుపై షట్‌డౌన్ చేస్తున్నట్లు వీడియోలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో ఈ యాప్‌స్‌ను తొలగించింది. దేశ రాజధాని దిల్లీలో ఇరిక్షా డ్రైవర్లను, డీలర్లను ఈ యాప్‌లు ముప్పు తిప్పలు పెడుతున్నాయి. ఈరిక్షాల బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్లో ని వోల్టేజ్, ఉష్ణోగ్రత, కరెంట్ వంటి వివరాలను తెలుసుకోవడానికి వంటి చైనీస్ మొబైల్ యాప్‌ను ఉపయోగిస్తారు. దీనికి ఎలాంటి పాస్‌వర్డ్, సెక్యూరిటీ అథంటికేషన్ లేకపోవడం వల్ల బ్లూటూత్ రేంజ్‌లో



ఉన్న వారు ఎవరైనా సరే ఆపరేట్ చేయొచ్చు. కేవలం ఒక్క ట్యాప్‌తో వాహనానికి పవర్ సప్లయ్ కాకుండా నిలిపివేయవచ్చు. దీంతో రోడ్డుపై వెళ్తున్న ఈరిక్షాలను యాప్ ద్వారా రిమోట్‌గా ఆఫ్ చేస్తూ డ్రైవర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తమ స్మార్ట్‌ఫోన్ ద్వారా ఆపరేట్ చేస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. అనే మరో రెండు బ్యాటరీ మేనేజ్‌మెంట్ యాప్‌లో కూడా ఇలాంటి లోపమే ఉన్నట్లు తేలింది. ఈ తరహా యాప్‌స్‌ను నిషేధించాలంటూ భాజపా నేత తజిందర్ బగ్గా ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం మూడు యాప్‌స్‌ను తొలగించింది.

## బలూచిస్థాన్‌లో ఘోర ప్రమాదం

**క్వెట్టా/ఇస్లామాబాద్:**
పాకిస్థాన్ దక్షిణ పశ్చిమ రాష్ట్రం బలూచిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు లోయలో పడిపోవడంతో 40 మంది మృతి చెందారు. మరో 8 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. శుక్రవారం ఉదయం క్వెట్టా నుంచి దేశ రాజధాని ఇస్లామాబాద్ వైపు వెళ్తున్న ఈ బస్సు షెరాని-జోబ్ హైవేపై దనసర్ ప్రాంతంలో అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో ఎంతమంది ఉన్నారన్నదానిపై స్పష్టత లేదు. రెస్క్యూ బృందాలు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. బస్సు ఓవర్‌లోడ్ కారణంగానే ప్రమాదం జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. మార్గమధ్యంలో మరో బస్సు చెడిపోవడంతో అక్కడి ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారని వెల్లడించారు. దీంతో ప్రయాణికుల సంఖ్య పెరగడం.. బస్సు అదుపు తప్పి ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

## ఉద్యోగాలపై సైబర్ సెక్యూరిటీ దిగ్గజం నికేష్ అరోరా

భారతీయ అమెరికన్ బిలియనీర్ సీఈఓ, సైబర్ సెక్యూరిటీ దిగ్గజం 'పాలో ఆల్టో నెట్‌వర్క్స్'సీఈఓ నికేష్ అరోరా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐ టెక్నాలజీ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, రాబోయే మూడేళ్లలో కార్పొరేట్ కంపెనీల్లోని కొన్ని కీలక విభాగాల్లో ఉద్యోగుల సంఖ్య సగానికి పడిపోయే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా మార్కెటింగ్, హెచ్ఆర్ , ఫైనాన్స్ విభాగాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ఏఐ పరిజ్ఞానం ఉన్న ఉద్యోగులకు డిమాండ్ పెరుగుతోందని అన్నారు. సగానికిపైగా ఆ ఉద్యోగాలు మాయంఒక పాడ్‌కాస్ట్‌లో నికేష్ అరోరా మాట్లాడుతూ మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్ఆర్ వంటి జనరల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ విభాగాలలో ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (నిర్వహణ ప్రక్రియలు) ఎక్కువగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో రాబోయే అధునాతన ఏఐ అప్లికేషన్ల ద్వారా ఈ పనులను మరింత తెలివిగా, సులువుగా చేయవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీలు వాడుతున్న సాస్ సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్) అప్లికేషన్లకు సొంత అభిప్రాయాలు ఉండవు. కానీ రాబోయే ఏఐ అప్లికేషన్లు స్వతంత్రంగా వ్యవహరిస్తాయి. ఉదాహరణకు, ఒక మార్కెటింగ్ కాపీని చూసి అది బాగో లేదని చెప్తూ, బ్రాండ్‌కు తగినట్లుగా ఎలా మార్చాలో ఏఐ స్వయంగా సూచించగలదు. దీనివల్ల సగటు ఉద్యోగి మరింత స్మార్ట్‌గా పనిచేయగలుగుతాడు. ఫలితంగా, ఎక్కువ మంది ఉద్యోగుల అవసరం ఉండదు.

## సోనమ్ బెయిల్‌పై సుప్రీం కోర్టు అనుమానాలు!

**న్యూఢిల్లీ:**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలు సోనం రఘువంశీకి మంజూరైన బెయిల్‌పై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం నిరాకరించింది. అయితే ఆమెకు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రాథమికంగా తమకు అభ్యంతరాలు ఉన్నాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ శీల్ నాగు ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారించింది. సోనం రఘువంశీకి మంజూరైన బెయిల్‌ను సవాల్ చేస్తూ మేఘాలయ ప్రభుత్వం దాఖలు చేసిన ప్రత్యేక పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ప్రతివాదులకు(సోనమ్‌కు, ఇతరులకు) నోటీసులు జారీ చేసింది. మేఘాలయ ప్రభుత్వం వాదన ఇదే..మేఘాలయ ప్రభుత్వ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఇది ముందే పథకం ప్రకారం జరిగిన హత్య అని, సోనం రఘువంశీ తన ప్రియుడు రాజ్ కుష్వాహా.. మరో ముగ్గురితో కలిసి భర్త రాజా రఘువంశీని హత్య చేసి లోయలో పడేశారని కోర్టుకు తెలిపారు. హత్య అనంతరం సోనం పరారై ఉత్తరప్రదేశ్‌లో అరెస్టయ్యిందని వివరించారు. అయితే, హత్య కేసుకు సంబంధించిన భారతీయ న్యాయ సంహిత (క్షన్ 103(1) (హత్యకు శిక్ష)కు బదులుగా పొరపాటున సెక్షన్ 403(1)గా అరెస్ట్ మెమోలో టైప్ చేయడాన్ని ఆధారంగా తీసుకుని ట్రయల్ కోర్టు బెయిల్ ఇచ్చిందని.. అలాగే హైకోర్టు కూడా ఆ బెయిల్‌ను సమర్థించిందని కోర్టుకు నివేదించారు. అది కేవలం టైపింగ్ పొరపాటు మాత్రమేనని, ఈ ఒక్క కారణంతో బెయిల్ ఇవ్వడం సరికాదని వాదించారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

.. విచారణ సందర్భంగా హైకోర్టు తీర్పుపై తమకు ప్రాథమికంగా కొన్ని సందేహాలు ఉన్నాయని జస్టిస్ సుందరేశ్ వ్యాఖ్యానించారు. నిందితురాలిపై ఉన్న అభియోగాలు తీవ్రమైనవని.. బెయిల్ విషయంలో మేఘాలయా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కొన్ని అనుమానాలు ఉన్నాయని అన్నారాయన. అలాగే అరెస్టు కారణాలను నిందితురాలికి వివరించారని రికార్డుల్లో ఉందని, గతంలో దాఖలైన బెయిల్ పిటిషన్లలో ఈ అంశాన్ని ప్రస్తావించలేదని బెంచ్ ప్రస్తావించింది. కేవలం తప్పుగా సెక్షన్ పేర్కొన్నందుకే బెయిల్ ఇవ్వడం సరైందేనా? అని ప్రశ్నించింది. అయితే, సోనమ్ ఇప్పటికే జైలు నుంచి విడుదలైనందున ఈ దశలో బెయిల్‌పై స్టే విధించలేమని కోర్టు స్పష్టం చేసింది. ''బెయిల్ రద్దు విషయంలో కొన్ని పరిమితులు ఉంటాయి. ఆమె విడుదల కాకపోయి ఉంటే.. బెయిల్‌పై కచ్చితంగా స్టే విధించేవాళ్లం'' అని జస్టిస్ సుందరేశ్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో, బెయిల్ ఉత్తర్వుపై పూర్తి స్థాయిలో విచారణ కొనసాగిస్తామని, తదుపరి విచారణలో ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు తెలిపింది. హనీమూన్ కేసులో జరిగింది ఇదే.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనం రఘువంశీ 2025 మేలో వివాహం చేసుకున్నారు. అనంతరం హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లిన ఈ జంట మే 23న అదృశ్యమైంది. జూన్ 2న ఈస్ట్ ఖాసీ హిల్స్ జిల్లాలోని వైసాడాంగ్ జలపాతం సమీపంలోని లోయలో రాజా మృతదేహం లభించింది. కొద్ది రోజుల తర్వాత ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో సోనం రఘువంశీ కనిపించగా, అనంతరం పలు అనుమానాల నడుమ ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో భర్త హత్యకు సోనం తన ప్రియుడు రాజ్ కుష్వాహాతో కలిసి కుట్ర పన్నిందని, ఇందుకోసం కిరాయి హంతకులను నియమించిందని మేఘాలయ పోలీసులు ఆరోపించారు. ఈ కేసులో సోనం, రాజ్ కుష్వాహాతో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసి 700కు పైగా పేజీల చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 27న ట్రయల్ కోర్టు ఆమెకు బెయిల్ ఇవ్వగా.. జూన్ 29న మేఘాలయ హైకోర్టు సోనం రఘువంశీకి బెయిల్ మంజూరు చేసింది. అరెస్ట్ పత్రాల్లో సెక్షన్‌ను తప్పుగా నమోదు చేయడం సాధారణ టైపింగ్ పొరపాటు కాదని, దర్యాప్తు ప్రక్రియలో లోపాలు ఉన్నాయని పేర్కొంటూ హైకోర్టు బెయిల్‌ను సమర్థించింది. ఇప్పుడు ఆ బెయిల్‌ను సవాల్ చేస్తూ మేఘాలయ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, బెయిల్‌పై స్టే విధించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించినప్పటికీ, హైకోర్టు తీర్పుపై పూర్తిస్థాయి విచారణ కొనసాగించేందుకు అంగీకరించింది.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

# రాష్ట్ర ప్రజల పట్ల బాధ్యత కలిగిన నాయకత్వం అవసరం ఉంది

**జయశంకర్ భూపాలపల్లి జులై 03 (వుదయం జిల్లా ప్రతినిధి)**

**దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వంతో బైపాస్ రోడ్డు పనులు నిలిచిపోయాయి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు అల్లాడుతున్నారు**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

విజన్ లేని నాయకత్వం చేతిలో రాష్ట్ర పాలన ఉందని ప్రభుత్వ పాలన తీరుపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి స్పష్టమైన విజన్, దీర్ఘకాలిక ప్రణాళిక, ప్రజల పట్ల బాధ్యత కలిగిన నాయకత్వం అవసరమని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆ దిశ కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అదేవిధంగా జిల్లాలో కూడా ఎక్కడ చూసినా ప్రభుత్వ వైఖరి ముఖ్యమంత్రి మొదలుకొని కింది స్థాయి వరకు ఒకటే అని అసత్య ప్రచారాలతోటి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. తప్ప వాస్తవాలకు దగ్గరకు పరిపాలన చేయాలనేట్టువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉన్నట్టు కనబడడం లేదు అని అన్నారు అందులో భాగంగా రాష్ట్రంలో జరిగినటువంటి అప్పు కేంద్ర ప్రభుత్వం యొక్క కమిటీ కాగ్ నివేదికలో ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క అప్పు విషయాలు పార్లమెంటులో ఈనాటి కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయడంలో వైఫల్యం చెందుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని కప్పిపుచ్చుకోవడం కోసం గత ప్రభుత్వం అప్పులు చేసింది. మేము ఆపు తీర్చడానికి సమయం సరిపోతుంది అని తప్పించుకోవడానికి దృశప్రచారం చేస్తున్నారు అని ఆరోపించారు. అందులో భాగంగానే మొన్న రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నేను అవసరమైతే తెలంగాణ భవనానికి వస్తా చర్చకు సిద్ధమా అని చెప్పడం జరిగిందని నిన్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ భవనానికి చర్చలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారు అని మళ్లీ మాట మార్చి వేదిక గన్పార్క్ వద్దకు రండి అక్కడ చర్చిద్దాం అని చెప్పి అక్కడికి చేరుకునేటటువంటి మా రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు ని మరియు టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. అని పాలన తీరుపై మండిపడ్డారు ఈ ప్రభుత్వానికి చాతకాక ఇలాంటి దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారని విమర్శించారు. అయ్యా ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల ఏడు నెలల అవుతుందని పాలనలో సమన్వయం లేదు, అభివృద్ధి కార్యక్రమాలు లేవు, ప్రజా సమస్యల పరిష్కారంలో స్పష్టత లేదు అని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, రైతులు, యువత,మహిళలు, ఉద్యోగులు, పేద మరియు మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదే విదంగా భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టు మార్టం గది వద్ద మనుషుల అవయవాలను కుక్కలు పీక్కు తింటున్నాయి. ఇంతకంటే ఘోరం ఎక్కడైనా ఉంటుందా అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు, ప్రజలు అల్లాడుతుంటే ఇక్కడున్న ప్రజా ప్రతినిధులకు కళ్ళు కనబడటం లేదా అని అధికారులు వారు ఏం చేస్తున్నారు అని ఈ వేదికగా నిలదీస్తున్నానని అన్నారు.రాష్ట్రంలో రైతు భరోసా' పథకం ఊసే లేదని, పెట్టుబడి సాయం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని అటకెక్కించారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలన్నీ ఈ ప్రభుత్వంలో పూర్తిగా నిలిచిపోయాయని, అర్హులకు ఏ ఒక్క పథకమూ అందడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస పర్యవేక్షణ లేదు. ప్రజల ప్రాణాలన్నా, మరణించిన వారి దేహా లన్నా ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు స్థానిక ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి ఆసుపత్రి సౌకర్యాలపై, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు అన్నారు. ప్రజలు అధిక ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆనాడు ఢిల్లీలోని కేంద్రమంత్రి నితిన్ ఘట్కారి ని




తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో కలిసి వారిని కలిసి భూపాలపల్లి పట్టణంలో ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్యను వివరించి బైపాస్ రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని బైపాస్ రోడ్డు యొక్క స్థల సేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ గెలవడంతో బైపాస్ రోడ్డు యొక్క పనులు నిలిచిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు భూపాలపల్లి పట్టణంలో అభివృద్ధి మొత్తం మంజూరునగర్ నుండి చెల్పూర్ వైపు వేగంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంగా ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం మంజూరునగర్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాన్ని నిర్మించడం జరిగింది దానికి నిధులు సరిపోకపోవడంతో ఆ పనులు అక్కడే నిలిచిపోయాయి నేటి నియోజకవర్గం ప్రజా ప్రతినిధి ఆ బిల్డింగ్ నిరుపయోగంగా ఉన్నది అక్కడ మార్కెట్ అవసరం లేదు అక్కడ ఇంకా వేరే ఏదైనా యాక్టివిటీ కొరకు ఉపయోగిద్దాం అని మాటలు మాట్లాడడం ఆశ్చర్యకరమని అన్నారు.

## రోడ్లపై పశువులను వదిలివేయడం ఇసుక కంకర పోయడం వల్ల ప్రమాదాలు

**మహాదేవపూర్ జులై 03 (వుదయం ప్రతినిధి)**

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు**

**ఎస్సై సాంబమూర్తి**

రోడ్లపై పశువులను వదిలివేయడం ఇసుక కంకర పోయడం వల్ల ప్రమాదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండల కేంద్రంతో పాటు గ్రామాలలో కొందరు వ్యక్తులు వారి పశువులను రహదారులపై స్వేచ్ఛగా వదిలివేయడం, అలాగే ట్రాక్టర్లు లతోపాటు ఇతర వాహనాల ద్వారా ఇసుక, కంకర తదితర నిర్మాణ సామగ్రిని రోడ్లపై పడే విధంగా తరలించడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అని ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని రహదారులపై పశువుల సంచారం మరియు నిర్మాణ సామగ్రి చెల్లాచెదురుగా ఉండటం రోడ్డు భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారుతున్న అంశమని అందువల్ల పశువుల యజమానులు తమ పశువులను రహదారులపై వదిలివేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. అలాగే ఇసుక, కంకర, మట్టి లేదా ఇతర నిర్మాణ సామగ్రిని తరలించే వాహన యజమానులు రోడ్డుపై పడకుండా భద్రతా చర్యలు పాటించాలి అని రోడ్లపై పడిన ఇసుక, కంకరను వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి అని వెల్లడించారు నిబంధనలను ఉల్లంఘించి ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం కలిగించే వ్యక్తులపై



చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించబడతాయి అని అవసరమైతే సంబంధిత చట్టాల ప్రకారం కేసులు కూడా నమోదు చేయబడతాయి అని ప్రజలందరూ రహదారి భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## గౌడ సోదరుల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అండ

## కాటమయ్య రక్ష కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి జూలై 3 (వుదయం ప్రతినిధి):**

కల్లు గీత కార్మికుల ప్రాణ భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారంపాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అర్హులైన గౌడ సోదరులకు రక్ష కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కల్లు గీత కార్మికులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి చెట్లపైకి ఎక్కి వృత్తి నిర్వహిస్తున్నారని, అలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాటమయ్య రక్ష కిట్లను అందిస్తోందన్నారు. ఈ భద్రతా పరికరాలు ప్రమాదాలను తగ్గించి కార్మికుల ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ముఖ్యమంత్రి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వృత్తి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. గౌడ కులస్థుల అభివృద్ధి కోసం శిక్షణ కార్యక్రమాలు, భద్రతా పరికరాల పంపిణీ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందన్నారు.కల్లు గీత కార్మికులు ప్రభుత్వం అందించిన రక్ష కిట్లను తప్పనిసరిగా వినియోగిస్తూ భద్రతా నియమాలనుపాటించాలని, ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని ఎమ్మెల్యే సూచించారు.రక్ష కిట్లు అందుకున్న గౌడ సోదరులు ప్రభుత్వం తమ భద్రత కోసం తీసుకున్న ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహారావు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అంజి రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాయపర్తి మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ బొమ్మెర కళ్యాణ్ గౌడ్, గట్టికల్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, కల్లు గీత కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భూసేకరణ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల అమలులో వేగం పెంచాలి

**జయశంకర్ భూపాలపల్లి జులై 03 (వుదయం జిల్లా ప్రతినిధి)**

**ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు**

భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల అమలులో వేగం పెంచాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, జెన్కో,సింగరేణి సంస్థలకు జరుగుతున్న భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భూ సేకరణ అంశంపై పిఎన్, పిడి, అవార్డు తదితర ప్రక్రియను సంబంధిత ఆడికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ దృష్ట్యా ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, నిర్వాసితులకు అందించాల్సిన పునరావాస, పునర్నిర్మాణ ప్యాకేజీలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు అందాల్సిన ప్యాకేజీలను ఆలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో అందించాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం ఈ అంశాలకు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, భూసేకరణకు సంబంధించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూ సేకరణ పూర్తి అయితే తక్షణమే ఇరిగేషన్ శాఖకు భూములను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, జెన్కో సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత యూపీఎస్సీ ,సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ములుగు, జూలై 04 (వుదయం ప్రతినిధి) :**

**అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణను ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్ లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్, బంజారాహిల్స్, హైదరాబాద్ ద్వారా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష–2027 కు సంబంధించిన సిసాట్ ఉచిత శిక్షణ కార్యక్రమం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు చెందిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.



కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించకుండా ఉండాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమానికి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుల చివరి తేదీ 12 జూలై 2026 అని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19 జూలై 2026న వరంగల్‌లోని సుబేదారి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులను ఎంపిక చేసి, హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్, బంజారాహిల్స్‌లో ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తుల కోసంtsstudycircle.co.in వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డెవలప్మెంట్ అధికారి కొమురయ్య, ఏవో అల్లం రాజ్ కుమార్, ఎస్ ఓ లాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అవుట్‌సోర్సింగ్ పోస్టుల నియామక పరీక్షలు పారదర్శకంగా నిర్వహణ

**జనగామ, జూలై 03 (వుదయం ప్రతినిధి) :**

**పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జిల్లా స్థాయిలో వివిధ ప్రభుత్వ శాఖల్లో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్న పోస్టుల నియామక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా అవుట్‌సోర్సింగ్ కమిటీ ఛైర్మన్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన నియామక పరీక్షల సరళిని శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించేలా పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించడం జరిగిందన్నారు. జూలై 2న వ్యవసాయ శాఖకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి (AEO)పోస్టుల భర్తీకి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించామన్నారు.జూలై 3న వైద్య శాఖకు సంబంధించిన ల్యాబ్ టెక్నీషియన్, ఎస్‌టీఎల్ఎస్ (STLS) పోస్టుల కోసం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించగా, అనంతరం విద్యా శాఖకు సంబంధించిన (TGSWREIS)లో పార్ట్ టైమ్ టీచర్ల పోస్టుల కోసం మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు పరీక్షను నిర్వహించినట్లు స్పష్టం చేశారు.హాజరు వివరాలు ఇలా ఉన్నాయి.వ్యవసాయ శాఖ – AEO పోస్టులు 111 మంది దరఖాస్తు చేయగా, 94 మంది పరీక్షకు హాజరయ్యారు.వైద్య శాఖ – ల్యాబ్ టెక్నీషియన్ & STLS పోస్టులు 100 మంది దరఖాస్తు చేయగా, 75 మంది పరీక్షకు హాజరయ్యారు.సోషల్ వెల్ఫేర్ విద్యా సంస్థల పార్ట్ టైమ్ టీచర్ పోస్టులు 100 మంది దరఖాస్తు చేయగా, 82 మంది పరీక్షకు హాజరయ్యారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.



## రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో లారీ ట్రాన్స్‌పోర్ట్ రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుంది

**భూపాలపల్లి 03 జూలై (వుదయం విలేకరి)**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో లారీ ట్రాన్స్‌పోర్ట్ రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రా సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి కేంద్రంలో నిర్వహించిన భూపాలపల్లి లారీ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో లారీ ట్రాన్స్‌పోర్ట్ రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక వస్తువులు, నిర్మాణ సామగ్రి వంటి అన్ని రకాల సరుకుల రవాణా లారీ యజమానులు, డ్రైవర్ల ద్వారానే సజావుగా జరుగుతుందని పేర్కొన్నారు. లారీ యజమానులు ఎదుర్కొంటున్న నిర్వహణ వ్యయాలు, విడిభాగాల ధరలు, ఇంధన వ్యయం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గం, జిల్లాలో ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు సంబంధించిన రవాణా అవసరాలు, సరఫరా పనులను స్థానిక లారీ యజమానులకే ప్రాధాన్యత కల్పించే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. భూపాలపల్లి అభివృద్ధిలో భాగంగా గుడెప్పాడ్ నుండి భూపాలపల్లి వరకు ఫోర్‌లేన్ రహదారి నిర్మాణాన్ని మా హయం లోనే హయాంలోనే పూర్తి చేసేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది అని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన లారీ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన అధ్యక్షుడు పులి వేణుగోపాల్, పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, లారీ ట్రాన్స్‌పోర్ట్ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.



## ఇండస్ట్రియల్ పార్కును సందర్శించిన కలెక్టర్

**వినూత్న డిజైన్లు, నాణ్యతతోనే వస్త్ర పరిశ్రమలో అధిక లాభాలు**



**హనుమకొండ, జూలై 03 (వుదయం జిల్లా ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె కాజీపేట మండలం మడికొండ ఇండస్ట్రియల్ పార్కులోని కాకతీయ టెక్స్టైల్ పార్కు, గ్రానైట్ పరిశ్రమలు, ఐటీ సెజ్‌లను అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఉత్పత్తి త్వరగా ప్రారంభించాలి. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌తో పాటు టెక్స్టైల్ పార్కులో ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న యూనిట్లను లీజు పద్ధతిలో కొత్త పారిశ్రామికవేత్తలకు కేటాయించాలన్నారు. మార్కెట్ అనుసంధానం: మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వినూత్న డిజైన్లు, ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన వస్త్రాలు తయారు చేస్తే అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందని సూచించారు. ప్రముఖ రిటైల్ చైన్లతో అనుసంధానమై మార్కెట్‌ను విస్తరించుకోవాలన్నారు. గ్రానైట్, ఐటీ సెజ్ పరిశీలన: ఆధునిక సాంకేతికతతో నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేస్తున్న గ్రానైట్ పరిశ్రమ నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. అనంతరం ఐటీ సెజ్‌ను సందర్శించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని సూచించారు. బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా పరిశ్రమలు పెట్టిన వారికి ప్రభుత్వ సబ్సిడీలు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం నవీన్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి నాయక్, కాజీపేట తహసీల్దార్ రాజు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 3 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా, సకాలంలో జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. రైతులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకుని అవసరమైన యూరియాను ముందస్తుగా బుక్ చేసుకోవడంతో పాటు జిల్లాలో అందుబాటులో ఉన్న నిల్వల వివరాలను కూడా తెలుసుకోవాలని సూచించారు. శుక్రవారం టేకులపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి బొమ్మనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలు, 9వ మైలు తండాలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, టేకులపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.బొమ్మనపల్లి పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగుల్లో యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించిన కలెక్టర్, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలను భౌతిక నిల్వలతో సరిపోల్చి తనిఖీ చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఎరువుల పరిమాణం, రైతులకు పంపిణీ చేసిన బస్తాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న నిల్వలు, రానున్న సరఫరా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతుల మొబైల్ ఫోన్లలో యూరియా బుకింగ్ యాప్ పనితీరును స్వయంగా పరిశీలించి, యాప్ ద్వారా యూరియాను ముందస్తుగా బుక్ చేసుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని వివరించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో ఈ యాప్ కీలక పాత్రపోషిస్తుందని తెలిపారు. యూరియా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించి దాని వినియోగాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.అనంతరం 9వ మైలు తండాలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో కార్యక్రమాన్ని నిర్వహించాలని, బూత్ లెవల్ అధికారులు అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను పూర్తిగా ధృవీకరించి జాబితా నుంచి తొలగించడంతో పాటు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలపై కూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.టేకులపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో కలెక్టర్ పాఠశాల ఆవరణ, వంటశాల, కిచెన్ షెడ్, పరిశుభ్రత, విద్యార్థినులకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. ఆర్వో ప్లాంట్ పనిచేయకపోవడంపై మండల విద్యాశాఖ అధికారిని ప్రశ్నించి, వెంటనే మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక స్వావలంబన

### ఫుడ్ ప్రాసెసింగ్, డెయిరీ యూనిట్ల ప్రారంభించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల, జూలై 03 {వుదయం ప్రతినిధి}:**

మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక ప్రగతికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం బలమైన వేదికగా నిలుస్తోం దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు వచ్చి ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద తంగళ్లపల్లి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంకట సాయి కోల్డ్ ప్రెస్ ఆయిల్ అండ్ ఫ్లోర్ మిల్ యూనిట్,కోవిదా మిల్క్ పాయింట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం యూనిట్ల పనితీరు, ఉత్పత్తులు, ఉపాధి అవకాశాలు, ఆదాయ వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోల్డ్ ప్రెస్ ఆయిల్, పిండి గిర్ని తదితర యంత్రాల తో ఏర్పాటు చేసిన యూనిట్‌కు సుమారు రూ.11.50 లక్షల వ్యయం అయ్యిం దని తెలిపారు. ఇందులో పీఎంఎఫ్ఎం ఈ పథకం కింద రూ.3.50 లక్షల సబ్సిడీ లభిస్తుందని వివరించారు. అదేవిధంగా మహిళా సంఘాల సహకారంతో మరో మహిళ డెయిరీ యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నారని, ఇందుకు మహిళా సంఘాల ద్వారా సుమారు రూ.5 లక్షల రుణం అందించామని తెలిపారు. ఈ కేంద్రంలో పాలు, పాల ఉత్పత్తులు విని యోగదారులకు అందుబాటులో ఉంటా యని చెప్పారు. జిల్లాలో మరిన్ని మహిళలు స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఇటువంటి యూనిట్లు ఉపాధి కల్పించడమే కాకుండా మహిళ ల ఆర్థిక సాధికారతకు బాటలు వేస్తా యని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహిం చిన బ్యాంకర్ల సమావేశంలో మహిళా సంఘాలకు రుణాల మంజూరును వేగవంతం చేయాలని ఆదేశాలు ఇచ్చి నట్లు తెలిపారు.సిరిసిల్లలోని ఆర్‌సెటీ (RSETI) ద్వారా గ్రామీణ మహిళలు, యువతకు ఉచిత రెసిడెన్షియల్ నైపుణ్య శిక్షణ అందుబాటులో ఉందని, ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జునరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింగం, ఇన్‌చార్జి తహసీల్దార్ మురళి, ఇన్‌చార్జి ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ మీర్జా, సర్పంచ్ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల పనులు గడువులోగా పూర్తి చేయాలి...

### నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్

**పూర్తయిన పనులకు రాజకీయ ప్రమేయం లేకుండా వెంటనే బిల్లులు చెల్లించాలి...**

**కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పూర్తి స్థాయిలో విని యోగించాలి...**

**పనులు ప్రారంభం చేయని కేంద్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి శాఖ...**

**జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్**



**జగిత్యాల జులై 03 (వుదయం ప్రతినిధి)**

అమృత్ 2.0 స్వచ్ఛ భారత్ మిషన్ 15వ ఆర్థిక సంఘం జాతీయ ఆరోగ్య మిషన్ ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పీఎంశ్రీ పీఎం కుసుమ్ జాతీయ రహదారులు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధికారులను ఆదేశించారు శుక్రవారం జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు ఎస్పీ చేతన్ నితిన్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ లతో కలిసి నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతిని సంబంధిత శాఖ అధికారులు వివరించారు ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ అమృత్ 2.0 కింద చేపట్టిన తాగునీటి సరఫరా పనులను క్షేత్ర స్థాయిలో మరింత వేగవంతం చేయాలని సూచించారు గత దిశా సమావేశంలో పెండింగ్ పనులు జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించిన ప్పటికీ పనులు ఆశించిన స్థాయిలో పూర్తికాలేదన్నారు ఇకపై ప్రతి సమావేశంలో ప్రాజెక్టు వారీగా భౌతిక ఆర్థిక పురోగతి వ్యయ వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను ఇకపై మరింత కాలం పొడిగించేందుకు అవకాశం ఉండదన్నారు పనులు చేపడుతున్న ఏజెన్సీలతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏజెన్సీలకు వెంటనే నోటీసులు జారీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు స్వచ్ఛ భారత్ మిషన్ యుఐడీఎఫ్ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిచిపోకూడదన్నారు కాంట్రాక్టర్లపై అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ కొనసాగించాలని గడువులోగా పనులు పూర్తి కాకపోతే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చూడాలని సూచించారు సకాలంలో పనులు పూర్తి చేయకపోతే కేంద్ర నిధులు కోల్పోయే ప్రమాదం ఉందని తద్వారా జిల్లా అభివృద్ధి దెబ్బతింటుందన్నారు గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు పనులు పూర్తయినప్పటికీ రాజకీయ కారణాలతో బిల్లులు పెండింగ్‌లో ఉంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొంటూ పూర్తయిన పనులకు రాజకీయ ప్రమేయం లేకుండా వెంటనే బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు ఆనవసర ఒత్తిళ్లు తీసుకువచ్చే వారిని చట్టబద్ధమైన విధానాల గురించి స్పష్టంగా అవగాహన కల్పించాలని ప్రతి నిర్ణయంలో ప్రజా ప్రయోజనమే ప్రధానంగా ఉండాలన్నారు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఏ ప్రజాప్రతినిధి లేదా వ్యక్తి కోసం ఎదురుచూస్తూ వాయిదా వేయరాదని స్పష్టం చేశారు అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు ఉపయోగపడే పనులను సకాలంలో ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు జిల్లాలో 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్ పీ వీ టీకాల కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు 10 వేల మంది బాలికలకు టీకాలు వేయాలనే లక్ష్యం ఉండగా ఇప్పటివరకు 3,300 మందికి మాత్రమే టీకాలు అందినట్లు పేర్కొంటూ ప్రత్యేక కార్యాచరణతో లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు మంజూరైన అన్ని ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు ఆర్మూర్ జగిత్యాల నిజామాబాద్ నాలుగు లైన్ల జాతీయ రహదారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ తుది దశలో ఉందన్నారు మరో రెండు నెలల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశమున్నందున అప్పటిలోగా పెండింగ్‌లో ఉన్న సుమారు 1,200 ఎకరాల భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు జాతీయ రహదారుల భూసేకరణ పరిహార చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేసి సేకరించిన భూమిని వెంటనే సంబంధిత శాఖకు అప్పగించాలని సూచించారు జాతీయ రహదారుల పై ప్రమాదకర ప్రాంతాల (డార్క్ స్పాట్స్) తొలగింపునకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని కేంద్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి శాఖ పనితీరు పేలవంగా అసంతృప్తిగా ఉందని ఆయన పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి రోడ్లు భవనాల శాఖ అధికారులు చురుకుగా సమన్వయం చేసి వెంటనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు జగిత్యాలలో కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు తప్పనిసరిగా 10 ఎకరాల భూమిని కేటాయించాలని సూచించారు అంతకంటే తక్కువ విస్తీర్ణంలో కేవి స్కూల్ నిర్వహించడం ఇబ్బంది గా ఉంటుందని తెలిపారు పీఎం కుసుమ్ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాలపై విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కింద జగిత్యాలలో 38.60 కోట్ల రూపాయలు కోరుట్లలో 41.50 కోట్ల రూపాయలు మెట్‌పల్లిలో 19.40 కోట్ల రూపాయలు రాయకల్‌లో 15.20 కోట్లు రూపాయలు ధర్మపురిలో 23 కోట్ల రూపాయల వ్యయంతో తాగునీటి సరఫరా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు జిల్లా వ్యాప్తంగా 9 ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు సుమారు 165 కిలోమీటర్ల పైప్‌లైన్ గృహ నీటి కనెక్షన్ల పనులు పురోగతిలో ఉన్నాయని ప్రభుత్వం గడువును డిసెంబర్ 2026 వరకు పొడిగించిందని అప్పటిలోగా అన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు అమృత్ 2.0 కింద పట్టణ స్థానిక సంస్థల్లో 18.80 కోట్ల రూపాయల వ్యయంతో ఆరు చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు వాటిని జూన్-2027 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు స్వచ్ఛ భారత్ మిషన్ కింద జగిత్యాలలో 20 లక్షల రూపాయలతో ఆస్పిరేషనల్ టాయిలెట్ బ్లాక్ కోరుట్లలో 2.17 కోట్ల రూపాయలతో టాయిలెట్ బ్లాక్ యంత్రాల కొనుగోలు మెట్‌పల్లిలో 3.30 కోట్ల రూపాయలతో వివిధ పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నట్లు వివరించారు.

## అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### పీ.హెచ్.సీ లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**భూభారతి, మీ సేవ దరఖాస్తులను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలి**

**జులై 15 లోపు ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి (ఓదెల) జూలై-3 (వుదయం ప్రతినిధి)**

మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఓదెల మండలంలో కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొమిర గ్రామంలో భూభారతి దరఖాస్తుల వ్యవసాయ భూముల క్షేత్రస్థాయి పరిశీలన, నూతన తహసీల్దార్ కార్యాలయం, నిరుపయోగంగా ఉన్న ఐకేపీ భవనం,ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ గృహాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులు, సిబ్బంది విధి సమయాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని, ఆరోగ్య సేవలపై ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం కొమిర గ్రామంలో భూభారతి ద్వారా వ్యవసాయ భూములకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన రైతుల దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని, భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు.ఓదెలలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న ఐకేపీ భవనాన్ని పునరుద్ధరించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి కోర్టు భవనంగా వినియోగించే విధంగా తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎం.పీ.డీ.వో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మండలంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను 10 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇతర అభివృద్ధి పనులన్నింటినీ ఈ నెలాఖరులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, భూభారతి, మీ సేవ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఓదెల మండల కేంద్రంలోని ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు. లబ్ధిదారులు నూతి సరోజ, నూతి రజిత నిర్మించుకున్న 2 ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో బిల్లులు అందడంతో సొంత ఇల్లు నిర్మించుకోవడం ఆనందంగా ఉందని లబ్ధిదారులు కలెక్టర్‌కు తెలిపారు.మండలంలో మంజూరైన ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేసి, అన్ని ఇళ్లను జులై 15 వరకు పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పూర్తయిన ఇళ్లలో లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించి ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించేలా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఓదెల తాహసిల్దార్ వనజ,ఎంపీడీవో అనిల్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్ జులై 03 (వుదయం ప్రతినిధి):**

కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ తహసిల్దార్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బి జె పి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్ బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , ఎంఐఎం పార్టీ ప్రతినిది మజీద్ హుమైన్, సయ్యద్ ఇబ్రహీం,టిడిపి పార్టీ ప్రతినిది ఎర్రవెల్లి రవీందర్ , సి పి యం పార్టీ ప్రతినిధి నరేష్, బి ఎస్ పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## భూ సర్వే ప్రక్రియలో రెవెన్యూ గ్రామాల హద్దుల నిర్ధారణతో సమస్యల పరిష్కారం:జిల్లా కలెక్టర్



**మంచిర్యాల/ జూలై 3 (వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రెవెన్యూ గ్రామాల హద్దుల నిర్ధారణతో సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు మండల తహసిల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలోకబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా ప్రస్తుతం మోకాలో వినియోగిస్తున్న రోడ్డు (దారిని) సైతం మ్యాపింగ్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందేలా కృషి చేయాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజామాబాద్, జూలై 03 :**

నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులను ప్రోత్సహిస్తూ జిల్లాలో ఈ సీజన్ లో 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో, ఆయిల్ పామ్ నర్సరీని నిర్వహిస్తున్న ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం నందిపేట మండలం లక్కంపల్లి సెజ్ ప్రాంతంలో గుర్తించిన స్థలం అనుకూలతపై చర్చించారు. భవిష్యత్తులో ఇదే ప్రాంతంలో రిఫైనరీ ఏర్పాటుకు సైతం స్థలం అందుబాటులో ఉండడం, పొరుగు జిల్లాలకు సెంటర్ పాయింట్ కావడంతో లక్కంపల్లి సెజ్ స్థలం ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అయితే ఆయిల్ పామ్ పంటను సేకరించే కలెక్షన్ సెంటర్లను రైతులకు అనువైన ప్రాంతాలలో అందుబాటులో ఉంచాలని ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగును చేపట్టి రైతులు ఆర్థిక అభ్యున్నతి సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా మాక్లూర్, డొంకేశ్వర్, బాల్కొండ, ముప్కాల్, మెండోరా, సిరికొండ మండలాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఒక్కో మండలంలో కనీసం 100 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా చూడాలన్నారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులను కలుస్తూ, ఈ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలన్నారు. పై మండలాలలోని రైతు వేదికలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మద్దతు ధర, సుదీర్ఘ కాలం పాటు ఏటేటా సమకూరే రాబడి, అంతర పంటల సాగుకు గల అవకాశాలు తదితర అంశాలను వివరించాలని, ఆదర్శ రైతులు ఈ పంటను సాగు చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అంకిత భావంతో కృషి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కోసం సరిపడా మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎంతో లాభదాయకమైనందున ఈ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తోందని, ఈ అవకాశాన్ని జిల్లా రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ప్రీ యునిక్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయి కిరణ్, ఉద్యానవన, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో చాకచక్యంగా 24 గంటల్లోనే చోరీ కేసు ఛేదించిన పోలీసులు

### రెండు తులాల బంగారం,14 తులాల వెండి రికవరీ

**పాత ద్విచక్ర వాహనం కూడా స్వాధీనం నిందితుడు అరెస్ట్**

**పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్**



**ధర్మపురి, జూలై 3 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గిన ఒక భారీ చోరీ కేసును స్థానిక పోలీసులు అత్యంత చాకచక్యంగా కేవలం 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తిని వంద శాతం రికవరీ చేసి తమప్రతిభను చాటుకున్నారు. ధర్మపురికి చెందిన లత అనే మహిళ నివాసంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి 2 తులాల బంగారు ఆభరణాలు,14 తులాల వెండి ఆభర ణాలను అపహరించుకు పోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీసులు తక్షణమే స్పందించి కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో ధర్మపురి సీఐ ఎ.రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలుగా విడిపోయా రు.ఎస్ఐ జి. మహేష్, సిబ్బంది ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. సాంకేతిక ఆధారాలు,విశ్వస నీయ సమాచారం తో నిందితుడిని గుర్తించి, 24 గంటల్లోనే వలపన్ని పట్టుకున్నారు. బంగారం 2 తులా ల ఆభరణాలు వెండి 14 తులాల ఆభరణాలు నిందితుడు గతంలో దొంగిలించిన ఒక ద్విచక్ర వాహనం కేసును అత్యంత వేగంగా ఛేదించి, దొంగిలించబడిన సొత్తును పూర్తిగా రికవరీ చేసిన సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ మహేష్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ పురు షోత్తం రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఇళ్లకు తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ప్రజలు విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించా రు. పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్ప ద వ్యక్తు లు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని కోరారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటానికి పాలాభిషేకం



**జన్నారం, జూలై 3 (వుదయం విలేకరి)**

మండలంలోని మహమ్మదాబాద్ నుంచి రొటీగూడ గ్రామానికి వెళ్లే 3.90 కిలో మీటర్ల రోడ్డుకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా హ్యామ్ రోడ్డు మంజూరు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి సీతక్క చిత్రపటాలకు కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ నియోజకవర్గంలో మారుమూల గ్రామాలు, తండాలు, గూడేల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుని సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. రొటీగూడ రోడ్డుపై గుంతలు ఏర్పడి గ్రామస్తులు, ఆటో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్యకర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.హామీ ఇవ్వకుండానే ఎమ్మెల్యే చొరవతో3.90కి.మీ. బీటీరోడ్డు మంజూరైందని సీనియర్ నాయకులు తెలిపారు. మా ఎమ్మెల్యే ఏ పనైనా చేతల్లోనే చేసి చూపిస్తారు.ఇలాంటి నాయకుడు దొరకడం మా అదృష్టమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్క లక్ష్మణ్,మాజీ ఉప సర్పంచ్ భారతపు సత్యనారాయణ, సర్పంచ్ అభ్యర్థి గోనె గట్టయ్య, ఏఎంసీ డైరెక్టర్ పులిశెట్టి లావణ్య నాగేష్, యాతం నాగేష్, కయ్యం శ్రీనివాస్, ఒడ్డెటి కళావతి, శానిగారాపు నాగేష్, కయ్యం రామన్న, పల్లె రాజన్న, సిలివేరి మల్లేష్, సిలివేరి సత్తయ్య, గోనె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, జూలై 3 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామంలోని రైతు కాటిపల్లి రామ్‌మోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 8 ఎకరాల్లో చేపట్టిన ఆయిల్ పామ్ మొక్కల నాటకాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. జిల్లాలో 2022-23 సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు ప్రారంభమైందని,ప్రస్తుతం 885 మంది రైతులు 2,533 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 1,300 ఎకరాల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే 1,000 ఎకరాలకు రైతులను గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు జిల్లాలో 48 మంది రైతులకు చెందిన 180 ఎకరాల్లో కోత పూర్తై 76 మెట్రిక్ టన్నుల తాజా పండ్ల గుత్తులు ఉత్పత్తి కాగా, రైతులు మొత్తం రూ.18,07,508 ఆదాయం పొందినట్లు తెలిపారు. ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో జిల్లా వ్యాప్తంగా 19 మంది రైతులు 53.83 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు రాయితీలు అందిస్తోందన్నారు. ప్రతి ఎకరానికి సుమారు 50 మొక్కలు అవసరమవుతాయని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ.20 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## శ్రీ రామ జీవ సేవాసదన్ గోశాలను సందర్శించిన విద్యార్థులు

- గోవు ప్రాశస్త్యంపై అవగాహన – గోశాల ప్రాంగణంలో మొక్కల నాటడం

**పటాన్చెరు (వుదయం):**

సంగారెడ్డి జిల్లా నందిగామలోని శ్రీ రామ జీవ సేవాసదన్ గోశాలను శ్రీ జన్ గ్లోబల్ స్కూల్ (అమీన్‌పూర్-బంధంకొమ్ము), అక్షయ ఫౌండేషన్ స్కూల్ (నల్లగండ్ల)కు చెందిన విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోవు ప్రాశస్త్యం, గోసంరక్షణ ఆవశ్యకత, భారతీయ సంస్కృతిలో గోవు స్థానం గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి అనుపమ మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తక విద్యతో పాటు భారతీయ సంప్రదాయాలు, ప్రకృతి పరిరక్షణ, జీవరాశుల పట్ల ప్రేమాభిమానాలను పెంపొందించుకోవాలని సూచించారు.గోసేవకులు ఆర్.వి.ఎస్. రవి మాట్లాడుతూ, గోవు భారతీయ సంస్కృతికి ప్రతీక అని, గోసంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. గోవుల ద్వారా సమాజానికి అందే పాలు, పంచగవ్య ఉత్పత్తులు, సేంద్రీయ వ్యవసాయానికి గోవుల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు.నందిగామ గ్రామ సర్పంచ్ విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు గోసంరక్షణ కూడా సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు సేవాభావంతో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గోశాల ప్రాంగణంలో విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. మొక్కలను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు గిరిధర్, రాజేష్, నందిగామ గ్రామ సర్పంచ్ విక్రమ్ గౌడ్, గోసేవకులు ఆర్.వి.ఎస్. రవి, పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి అనుపమ, ఉపాధ్యాయులు, సిబ్బంది, బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

- వెలమలపల్లిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నాగర్ కర్నూల్ జులై 03 (వుదయం బ్యూరో)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సజావుగా, డిజిటలైజేషన్ నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడుఅచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం వెలమలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలోని 20వ పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరు చనమనోని మల్లేష్ ఇంటికి స్వయంగా వెళ్లిన కలెక్టర్, ఇంటింటికి నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నింపిన దరఖాస్తుల స్వీకరణ, వివరాల ధ్రువీకరణ, డిజిటలైజేషన్ తదితర కార్యక్రమాల పురోగతిని స్వయంగా పరిశీలించారు. గ్రామంలో 348 మంది ఓటర్లకు 100% ఫారాల పంపిణీ పూర్తయిందని, ఐదుగురి ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. వంగూరు మండల పరిధిలో 33,395 మంది ఓటర్లకు గాను ఇప్పటివరకు 90% పంపిణీ ప్రక్రియ పూర్తి చేసినట్లు తహసీల్దార్ కలెక్టర్‌కు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. గ్రామంలో ఒక్క ఇంటిని కూడా వదిలిపెట్టకుండా సమగ్ర సర్వే నిర్వహించి, ప్రతి అర్హ ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చూడాలని సూచించారు. ఓటర్లు నింపిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పొరపాట్లు లేకుండా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఓటరు పేర్లు,



చిరునామాలు, వయస్సు, కుటుంబ సభ్యుల వివరాలు, గుర్తింపు పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, చిన్నపాటి తప్పిదాలు భవిష్యత్తులో సమస్యలకు దారితీస్తాయని కలెక్టర్ హెచ్చరించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంటి వద్ద అందుబాటులో లేని ఓటర్లను మరోసారి సంప్రదించి ఫారాలు స్వీకరించాలన్నారు. ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్‌వోలు సహాయం చేయాలని, ప్రతి బూత్ పరిధిలో రోజువారీ పురోగతిని సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, వంగూరు తహసీల్దార్ మురళీమోహన్, ఇతర అధికారులు ఉన్నారు.

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా చిలుకూరి మహేందర్ రెడ్డి

- అధిష్టానం నమ్మకం.. నర్సారెడ్డి అండ.. మహేందర్ రెడ్డికి కీలక బాధ్యతలు!

**సిద్దిపేట, జూలై 3 (వుదయం బ్యూరో):**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ రాజకీయం సరికొత్త జోష్‌ను సంతరించుకుంది. పార్టీ బలోపేతమే లక్ష్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు తూకుంట ఆంక్ష రెడ్డి సహకారంతో జిల్లా నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. మొత్తం 26 మందితో కూడిన ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీల జంబో జాబితాను విడుదల చేయగా.. ఇందులో సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ నేత చిలుకూరి మహేందర్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా అత్యంత ప్రాధాన్యత లభించింది. సీనియారిటీ జాబితాలో ఆయనకు రెండవ స్థానం కల్పించడం విశేషం.

***ఆ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ సహకారంతోనే..!**

ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా నూతన ఉపాధ్యక్షులు చిలుకూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. తన రాజకీయ ఎదుగుదలకు కారణమైన నేతలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.నా సేవా నిరతిని, పార్టీ పట్ల నాకున్న నిబద్ధతను గుర్తించి, నాకు ఈ కీలక పదవి దక్కేలా పూర్తి అండగా నిలిచిన గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాబోయే రోజుల్లో



జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు నా వంతు శాయశక్తులా కృషి చేస్తాను.

***కార్యకర్తలే నా బలం.. అందరికీ రుణపడి ఉంటా*!**

పదవులు బాధ్యతను పెంచుతాయని పేర్కొంటూ.. తనను వెన్నంటి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరినీ మహేందర్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో నాయకుడికి కార్యకర్తలే కొండంత బలమని, తనను ఆదరించి ఆశీర్వదించిన ప్రతి ఒక్క నాయకుడికి, ప్రతి సామాన్య కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. మహేందర్ రెడ్డి నియామకంతో జగదేవపూర్ మండలం సహా గజ్వేల్ నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. విధేయతకు దక్కిన అరుదైన గౌరవం.. గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జైత్రయాత్రకు చిలుకూరి మహేందర్ రెడ్డి నియామకం ఒక దిక్సూచి! ఇకపై క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా సరికొత్త శకం ప్రారంభం!

## సంగారెడ్డి బీఆర్ఎస్ సమావేశంలో హరీశ్ రావు విమర్శలు

- చీము, నెత్తురు ఉంటే మంత్రి జూపల్లి రాజీనామా చేయాలి"
- సంగమేశ్వర–బసవేశ్వర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకపోతే పాదయాత్రలు చేస్తామని హెచ్చరిక

**సంగారెడ్డి, జూలై 3:వుదయం:**

సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం, సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి టి. హరీశ్ రావు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తన వ్యాఖ్యలపై రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెప్పిన అప్పుల లెక్కలు, మంత్రి జూపల్లి చెప్పిన లెక్కలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించిన హరీశ్ రావు, "అసెంబ్లీ సాక్షిగా సీఎం చెప్పింది నిజమా? మంత్రి చెప్పింది నిజమా?" అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేసిన ఆయన, లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో భారీ ఉద్యమాలు, పాదయాత్రలు చేపడతామని హెచ్చరించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించడం లేదని విమర్శించారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ఇప్పటికీ విడుదల కాలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేవారమని చెప్పారు.ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించిన హరీశ్ రావు, సంగారెడ్డి జిల్లాలోనే సుమారు 700 ఎకరాలు, రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఎకరాల భూములపై కుట్ర జరుగుతోందని అన్నారు.అలాగే ఎన్నికల హామీలైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధాప్య పెన్షన్ పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పీఆర్సీ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్తో పాటు ఎమ్మెల్యేలు మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఈనెల 5 వరకు రైతు భరోసా దరఖాస్తుల నమోదు గడువు

**మహబూబ్ నగర్, జూలై 3 (వుదయం ప్రతినిధి) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులు తమ దరఖాస్తులను జూలై 5వ తేదీలోగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి, లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయాలలో నమోదు చేసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు గోవింద్ నాయక్ తెలిపారు.

15062026 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్‌లో పట్టాదారు పాస్‌బుక్ కలిగి ఉండి రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తు చేసుకునే సమయంలో రైతులు ఈ క్రింది పత్రాలను తప్పనిసరిగాపట్టాదారు పాస్‌బుక్,ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ ప్రతిలిపి ,రైతు భరోసా దరఖాస్తు పత్రం,అర్హులైన పట్టాదారులు, అటవీ హక్కుల,పట్టాదారులు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా ఈ అవకాశాన్ని కోల్పోకుండా 5జూలై 2026లోగా తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సంయుక్త వ్యవసాయ సంచాలకులు విజ్ఞప్తి చేశారు.

## వర్షాలు కురవాలని పేటల భజన కార్యక్రమాలు



**నారాయణపేట జూలై 3 (వుదయం ప్రతినిధి)**

వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న చినుకు వాన రాకపోవడంతో నారాయణపేట భక్త మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను శుక్రవారం ప్రారంభించారు. స్థానిక గౌడుగు గేరి అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి భజన కార్యక్రమాలను ప్రారంభించారు. అక్కడ నుండి పాదయాత్రగా బయలుదేరి సింగర్ బేస్ తదితర ఆలయాలలో పూజా కార్యక్రమాలను నిర్వహించి పట్టణంలోని వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రైతులు పంట పొలాలను చదును చేసుకుని విత్తనాలు వేయడంతో చినుకు వాన కోసం ఎదురుచూస్తున్నారు. వారి బాధలు తీరాలని భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భక్త భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రేమతో పిలిస్తే పలికే దేవుడు సాయి

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్....

**వుదయం న్యూస్ శివ్వంపేట జులై 3....**

మెదక్ జిల్లా శివంపేట మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోని జిన్నారం శివకుమార్ గౌడ్ శ్రీ సాయిబాబా గురించి ఆయన వుదయం దినపత్రికతో ఆయన ముచ్చటిస్తూ .బాబా దయతో 'సాయి' నామస్మరణ భాగ్యం లభించింది మనకు. ఈ విశ్వంలో 'సాయికి సమానమైన పదం, భాష, భావం మరొకటి లేవు. ఆ పిలుపొక్కటి చాలు.. భవసాగరాన్ని తరింపచేయటానికి, మానవ జన్మను భూమ్మీదే సార్థకం చేయగల పావన నామం 'శ్రీ సాయి'. శ్రీ సాయిబాబా అరవై ఏళ్ల పాటు షిరిడీలోనే ఉండి తన బోధనలతో మానవాళికి మంచి జీవన విధానాన్ని అలవర్చడానికి కృషిచేశారు.బాబా వేషధారణ చిత్రంగా ఉండేది. పొడవాటి కఫనీ (లాల్చీ) వేసుకునేవారు. తలకొక గుడ్డ (పాగా) చుట్టుకునే వారు. నిత్యం 'అల్లా మాలిక్' (దేవుడే సర్వాధికారి) అంటుండేవారు. షిరిడీలోని పాడుబడిన మసీదు బాబా నివాసమైంది. ఈ కారణంగా బాబాను ముస్లిం అని కొందరు భావించేవారు. బాబా తనుండే మసీదును 'ద్వారకామాయి' అని పిలిచేవారు. అక్కడికి దగ్గర్లో తులసి మొక్కలు నాటి, నీళ్ళుపోసి పెంచేవారు. నిత్యం మసీదు గోడల నిండా దీపాలను వెలిగించి అలంకరించేవారు. ఈ కారణంగా కొందరు బాబాని హిందువని అనుకునేవారు. అన్ని మతాల వారు బాబాను ఆశ్రయించేవారు. బాబా జీవించిన కాలంలో హిందూముస్లిం ల మధ్య వైషమ్యాలు తీవ్రంగా ఉండేవి. బాబా రెండు మతాల మధ్య సామరస్యాన్ని కుదిర్చారు. ఒకేరోజు షిరిడీ ప్రజల చేత ఉరుసు ఉత్సవాలు, శ్రీరామనవమి ఉత్సవాలు చేయించి దైవమొక్కటే అని చాటారు. అందరి అభిమతాన్ని తీర్చడమే కదా దైవం సంకల్పంఅని వివరించారు.



## తాండూరు అభివృద్ధి మన అందరి బాధ్యత




- ప్రజలకు మంచి చేయడమే మన ఎజెండా
- ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**తాండూరు వుదయం ప్రతినిధి జులై 3 :**

తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి అధ్యక్షత వహించినా మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ హాల్‌లో జరిగిన చర్చలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే పట్టణాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లగలమని స్పష్టం చేశారు.ప్రజలకు మంచి చేయడమే మన ఎజెండాసమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ప్రజలకు మంచి చేయడమే మన ఏకైక ఎజెండా కావాలి. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారికి మౌలిక వసతులు కల్పించడమే మన ప్రాధాన్యత. వ్యక్తిగత కక్ష సాధింపు రాజకీయాలతో కాలయాపన చేస్తే ప్రజలను ఎప్పటికీ సంతృప్తి పరచలేం. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి, ఆ తర్వాత అందరి లక్ష్యం ప్రజా సేవ మాత్రమే అయి ఉండాలి" అని హితవు పలికారు.

**సమస్యల పరిష్కారానికి పెద్దపీట**

పట్టణంలోని ప్రధాన సమస్యలైన డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, అంతర్గత రహదారుల నిర్మాణంపై కౌన్సిల్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రి విజన్ లో ప్రతి కౌన్సిలర్ కోఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని అర్హులైన ప్రతి పౌరుడి ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలనిహితాబు పలికారు

ఈ సమావేశంలో మున్సిపల్ , వైస్ అబ్దుల్ రజాక్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి మౌలిక వసతుల కల్పన



**వనపర్తి జులై 3 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని కూడా అమలు చేయనున్న ప్రభుత్వం : దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

శుక్రవారం కొత్తకోట మండలం రాయినిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం, అలాగే అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరై కిచెన్ షెడ్ ప్రారంభించి, నూతన తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రస్తుతం అధిక డిమాండ్ ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు పోషకాహారం అందించి వారి ఆరోగ్యంతో పాటు విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

రాయిని పేట పాఠశాలకు జిల్లా కలెక్టర్ తన నిధుల నుంచి రూ.23.80 లక్షలు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని, ఇందుకు ప్రత్యేకంగా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే కృత్రిమ మేధస్సు (AI) విద్యను కూడా ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాయిని పేట ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతమైన ఉపాధ్యాయ బృందం పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను మరింత సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, రాయినిపేట సర్పంచ్ భాగ్యలక్ష్మి, డి ఎస్ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మ పురస్కారాలకు ప్రతిభావంతుల వేట

- పద్మ అవార్డులు–2027కు నామినేషన్ల ఆహ్వానం
- జూలై 15లోగా దరఖాస్తులు.. అర్హుల పేర్లను సిఫారసు చేయండి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జూలై 03 (వుదయం బ్యూరో)**

దేశానికి, సమాజానికి విశిష్ట సేవలు అందించిన అసాధారణ ప్రతిభావంతులను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్ఠాత్మక పద్మ అవార్డులు-2027 (పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ) కోసం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. అర్హులైన



వ్యక్తుల పేర్లను విస్తృతంగా సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.గుర్తింపు పొందని ప్రతిభావంతులు, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నిస్వార్థంగా సేవలందిస్తున్న వ్యక్తులు, మహిళా సాధికారత, బాలల సంక్షేమం, సామాజిక సేవ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి ఈసారి ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజినీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమలు తదితర రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని పద్మ అవార్డులకు సిఫారసు చేయవచ్చని పేర్కొన్నారు. నామినేషన్లు, సిఫారసులను జూలై 15, 2026లోగా కేంద్ర ప్రభుత్వ రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. నిర్దేశిత నమూనాలో అభ్యర్థి వివరాలతో పాటు ఆయన అందించిన విశిష్ట సేవలు, సామాజిక సేవా కార్యక్రమాలపై సమగ్ర నివేదికను జతచేయాలని తెలిపారు.

ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు సంబంధించిన మార్గదర్శకాలు awards.gov.inలో, పద్మ అవార్డుల నిబంధనలు padmaawards.gov.inలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జిల్లాకు చెందిన అర్హులైన వ్యక్తులు లేదా వారి పేర్లను సిఫారసు చేయదలచిన వారు పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలను జూలై 15లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు యూనిఫామ్ అందేనా

- బడి ప్రారంభమై 15 రోజులు గడిచిన విద్యార్థులకు అందని రెండు జతల బట్టలు
- విద్యార్థులకు ఏకరూప దుస్తుల సరఫరా పై గందరగోళం

**వికారాబాద్, జూలై 3 (వుదయం బ్యూరో):**

విద్యార్థుల మనోభావాల్లో తారతమ్యాలు లేకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందించడానికి శ్రీకారం చుట్టింది. 2026 27 విద్య సంవత్సరానికి 85.157 మంది విద్యార్థులకు రెండు జతలు చొప్పున ఏకరూప దుస్తులు అందజేయడానికి ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేసే కార్యక్రమం కార్యరూపం దాల్చలేదు. గత ఏడాది విద్యా సంవత్సరంలో జూన్ రెండు నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులతో పాటు నోట్ బుక్స్ వర్క్ బుక్స్ పాఠ్యపుస్తకాలను అందజేశారు. కానీ ఈ ఏడాది 15 రోజులు గడిచిన నోట్ బుక్స్ వర్క్ బుక్స పాఠ్యపుస్తకాలు మినహా ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందలేదు. గత ఏడాది ఇచ్చిన రెండు జతల బట్టలతో విద్యార్థులు పాఠశాలకు వచ్చి చదువుకుంటున్నారు. వేసవి సెలవుల్లో కొందరి విద్యార్థుల ఏకరూప దుస్తులు చిరిగిపోయిన కారణంగా ఒకే జత ఏకరూప దుస్తులు వేసుకొని పాఠశాలకు వస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ఏకరూప కలర్ దుస్తులను మార్చివేసింది. ప్రతి ఏడాది విద్య సంవత్సరానికి మండల సమాఖ్య మహిళల ద్వారా మార్చ్ ఏప్రిల్ లో బట్ట ఇచ్చి విద్యార్థులకు రెండు జతల బట్టలను కుట్టించి సమయానికి అందించేవారు. ఈ ఏడాది అలా జరగలేదు. కనీసం విద్యార్థుల ఏక రూప దుస్తుల కోసం బట్ట కొనుగోలు చేయలేదు. ఇప్పటికిప్పుడు డ్వాక్రా మహిళలకు బట్ట అందజేస్తే జిల్లాలోని అన్ని పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారుచేసి ఇవ్వడానికి కనీసం రెండు నెలల వ్యవధి పడుతుంది. గత ఏడాది ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులను ప్రభుత్వం అందజేసింది. కానీ ఇప్పుడు ఇంటర్ వరకు చదువుతున్న బాల బాలికలకు ఏకరూప దుస్తులు అందజేయాలని నిర్ణయించింది. . వారికి దుస్తులు తయారు చేయడంలో డ్వాక్రా మహిళలు నిమగ్నమయ్యారు. కానీ మున్సిపాలిటీలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ విద్యార్థులకు ఏకరూప దుస్తుల కోసం ప్రభుత్వం బట్టను అందజేయలేదు. దీంతో ఆ ప్రెసిడెంట్షియల్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇప్పట్లో అందే అవకాశం లేదు.



**విద్యార్థులకు యూనిఫాం అందించడంలో జాప్యం.. మండల విద్యాధికారులు**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు ఏకరూప రెండు జతల దుస్తులు అందించడంలో జాప్యం జరుగుతుందని వివిధ మండలాలకు చెందిన విద్యాధికారులు తెలియజేశారు. గత ఏడాది జూన్ రెండు నాటికి పుస్తకాలు నోట్ బుక్స్ రెండు జతల ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందించినట్లు తెలియజేశారు. ఎందుచేత ఈ ఏడాది ఏకరూప దుస్తుల సరఫరా లో జాప్యం జరుగుతుందో తమకు తెలియదని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లాలోని అన్ని మండల విద్యాధికారుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు వివరించారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న

- ఎంపీ. డికె. అరుణమ్మ

**అలంపూర్, జూలై 03 (వుదయం ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లాలో అల్లంపూర్ ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని మహబూబనగర్ పార్లమెంటు సభ్యురాలు డికె.అరుణమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా డికె.అరుణమ్మకి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించారు.అనంతరం బాల బ్రహ్మేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. డికె.అరుణమ్మ కి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేసి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డికె. అరుణమ్మ



మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు దేశ ప్రజలందరి పై ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, రాజగోపాల్, నాయకులు కృష్ణం రాజు, నాగేశ్వర్ రెడ్డి, రఘు గౌడ్, శరత్, నాగ మల్లయ్య, తదితరులు హాజరయ్యారు.

# పంటల సాగు కోసం నిజాంసాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి


## మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



నిజాంసాగర్ జులై 3 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద ఖరీఫ్ లో పంటల సాగు కోసం నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మహమ్మద్‌నగర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో నిజాంసాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఏ సీజన్‌లోనూ సాగునీటి కొరత రాకుండా అవసరమైన సమయంలోనే నీటిని విడుదల చేసేవారని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు సాగునీటి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు.
ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు నారుమళ్లను సిద్ధం చేసుకుని నాట్లు వేసేందుకు ఎదురుచూస్తున్నారని, అయితే ప్రధాన కాలువలో నీరు లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. మండలంలో అత్యధికంగా వరి సాగు జరుగుతుందని, ఈ నేపథ్యంలో రైతులు సమయానికి నాట్లు వేసుకునేలా వెంటనే కాలువలకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వంతో పాటు నీటిపారుదల శాఖ అధికారులను రైతుల తరఫున కోరుతున్నట్లు తెలిపారు. ఇంకా రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయకపోతే రైతులు ఆందోళన బాట పట్టే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతుల పక్షాన, బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, గున్కుల్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు వాజిద్ అలీ, పార్టీ నాయకులు దఫేదర్ విజయ్ కుమార్, లింగాల రామచందర్, మహేందర్, మిడత సాయిలు, పోత గౌడ్, మనీష్ రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రముఖ పర్యాటక కేంద్రంగా రాజు గోండుల కోట

- చారిత్రకతకు భంగం కలగకుండా పునరుద్ధరణ చేపట్టాలి
: కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్:జూలై 03 (వుదయం ప్రతినిధి)ఉట్నూర్‌లోని చారిత్రక రాజు గోండుల కోటను దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందుతో కలిసి కోటను సందర్శించిన ఆయన, పరిసరాలను పరిశీలించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
అనంతరం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గోండు రాజుల చరిత్రకు ప్రతీకగా నిలిచిన ఈ కోటను చారిత్రకతకు ఎలాంటి భంగం కలగకుండా పునరుద్ధరించాలని సూచించారు. దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించేలా ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని, భావితరాలకు గోండు రాజుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసే అత్యాధునిక మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోట ప్రాంగణంలో గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక వేదిక, గిరిజన హస్తకళలు, సంప్రదాయ ఉత్పత్తుల విక్రయానికి మార్కెటింగ్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్నారుల కోసం పార్కు, క్రీడా ప్రాంగణం, సందర్శకుల కోసం విశ్రాంతి భవనాలు, రూఫింగ్ షెడ్లు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, ఉద్యానవనాలు, విద్యుద్దీపాల అలంకరణ, పచ్చదనం వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు.
సందర్శకులు కోట చరిత్రను సులభంగా తెలుసుకునేలా సమాచార ఫలకాలు, దిశానిర్దేశక బోర్డులు, డిజిటల్ సమాచార వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. కోట అభివృద్ధితో స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఉట్నూర్ ప్రాంతం పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.
ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రాజు గోండుల కోట అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆర్కియాలజీ డైరెక్టర్ అర్జున్ రావు, అదనపు డైరెక్టర్ నరసింహులు, డీడీ సాగర్, ఓఎస్డీ రాజు, పర్యాటక శాఖ అధికారి రవికుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తానాజీ, ఏపీఓ (పిబిటిజి) ఆత్రం భాస్కర్, డిప్యూటీ డీఈఓ చందన్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కామన్‌పల్లి ఎంపీపీఎస్ లో ఆన్‌లైన్ క్లాసులపై రివ్యూ

అమెరికా నుంచి బోధించిన లెసన్స్‌పై దిక్సూచి ఫౌండేషన్ సమీక్ష



జన్నారం, జూలై 3(వుదయం విలేకరి) దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికా నుంచి ఆన్‌లైన్‌లో బోధిస్తున్న లెసన్స్‌పై శుక్రవారం కామన్‌పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అమెరికా నుంచి బోధించిన పాఠాలను సమీక్షించి, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమల శ్రీనివాస్,ఏఏపీసీ చైర్మన్ గందం లక్ష్మి,సర్పంచ్ పెరం శ్రీనివాస్,ఉప సర్పంచ్ భరత్ నాయక్, ఉపాధ్యాయులు షఫీక్, గోవింద్,అంగన్‌వాడీ టీచర్ కాంత పాల్గొన్నారు.



# 1988-89 బ్యాచ్ స్నేహితుడి కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం

మంచిర్యాల/ రామకృష్ణాపూర్/ జూలై 03 (వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి పాఠశాలలో తదువుకున్న తమ తోటి పూర్వ విద్యార్థి రామ మురళి కుమార్తె వివాహ వేడుకకు 1988-89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సుమారు 57 వేల ఆర్థిక సహాయం అందించి తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు .చదువుకున్న రోజుల నుంచి నేటి వరకు తమ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని అవసరంలో ఉన్న తోటి మిత్రులకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. బ్యాచ్ సభ్యుల సహకారాన్ని రామ మురళి కుటుంబసభ్యులు అభినందించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో చేతి బాలరాజు, గడ్డం రాజు, సలిగంటి శ్రీనివాస్, కోమాకుల శ్రీనివాస్, తోట మల్లేష్, బీరవెల్లి రమేష్, కేడివి ప్రసాద్, ఈ. రవీందర్, సుధాకర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వర్షాలకు కూలిన గుడిసె..

## -సాయం కోసం వృద్ధురాలి వేడుకోలు



మంచిర్యాల/ రామకృష్ణాపూర్/ జూలై 03(వుదయం ప్రతినిధి) క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు శ్రీనివాస్ నగర్‌కు చెందిన పాశం భూదమ్మ (భర్త లేట్ గౌరయ్య) గత 40 సంవత్సరాలుగా ఒక చిన్న గుడిసెలోనే కాలం వెళ్లదీస్తోంది. ఉన్నంతలో ఆ నీడలోనే బతుకులీడుస్తున్న ఆమెకు ప్రకృతి వైపరీత్యం మరింత శాపంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆమె నివాసముంటున్న గుడిసె ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. గుడిసెకు ఒకవైపు ఉన్న గోడ పూర్తిగా కూలిపోవడంతో పాటు, పైకప్పు (దూలాలు, కప్పు) కూడా కిందపడిపోయింది. దీంతో ఆ వృద్ధురాలు ఒక్కసారిగా నిరాశ్రయురాలైంది. తలదాచుకోవడానికి కనీస స్థలం లేక, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని స్థితిలో తీవ్ర భయాందోళనల మధ్య కాలం గడుపుతోంది.

**ఆదుకోవాలని వేడుకోలు..**

కూలిపోయిన ఇంటిని నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆ వృద్ధురాలు కన్నీరుమున్నీరవుతోంది. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి, తనకు తక్షణ ఆర్థిక సహాయం అందించి, నివాస యోగ్యమైన నీడను కల్పించాలని ఆమె దీనంగా వేడుకుంటోంది.

# గిరిజన విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణించాలి

- ఉట్నూరులో 'ప్రాజెక్ట్ ఎక్స్‌పో-2026' ప్రారంభించిన కలెక్టర్



ఆదిలాబాద్:
చదువుకే పరిమితం కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని గిరిజన విద్యార్థులు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ఉట్నూరులోని ప్రభుత్వ ఐటీఐ--అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన లి'ప్రాజెక్ట్ ఎక్స్‌పో--2026'లిను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వినూత్న సాంకేతిక ప్రాజెక్టులను కలెక్టర్, ఐటిడిఏ పీఓ పరిశీలించి వాటి పనితీరు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన ప్రాజెక్టులు ప్రశంసనీయమని కలెక్టర్ అభినందించారు. నేటి పోటీ ప్రపంచంలో పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. టాటా భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా అందుతున్న శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఐటిడిఏ పీఓ మంద మకరంద్ మాట్లాడుతూ.. యువత పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుని ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థాయిలో కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధికి ఐటిడిఏ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, ఐటిడిఏ పీఓ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మోహన్ సింగ్, జిల్లా కార్మిక శాఖ అధికారి ముత్యం, ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధికారులు, శిక్షకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరాలి: ఎంపీ గోడం నగేశ్

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా 3 జూలై 2026 (వుదయం ప్రతినిధి)
జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ గోడం నగేశ్ అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో గత ఏడాది కాలంగా వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ పనులు, భౌతిక, ఆర్థిక పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు, ఈజీఎస్, మెటీరియల్ వర్క్స్, 'ఏరువాక--మన ఊరు మన చేను' కార్యక్రమం, బ్యాంకు లింకేజీ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వ్యవసాయ శాఖ ద్వారా పీఎంకేఎస్‌వై అమలు, యూరియా నిల్వలు, విద్యుత్ శాఖ మౌలిక సదుపాయాలు, వైద్య ఆరోగ్య శాఖ నేషనల్ హెల్త్ మిషన్, విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్, పీఎం శ్రీ, మధ్యాహ్న భోజన పథకం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్, ఉద్యానవన, అటవీ, గిరిజన సంక్షేమ, క్రీడలు, పౌర సరఫరాలు, బీఎస్ఎన్ఎల్, నేషనల్ హైవే, లీడ్ బ్యాంక్ తదితర శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖ పనితీరును విడివిడిగా సమీక్షించి సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలని, అభివృద్ధి పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద అర్హులైన ప్రతి జాబ్‌కార్డు దారుకు ఉపాధి కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు, అటవీ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, రేషన్ బియ్యం పారదర్శకంగా పంపిణీ చేయాలని తెలిపారు.
నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పనుల్లో సమాన పనిదినాలు, సమాన వేతనం అమలు చేయాలని, అనుమతులు లభించిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులకు యూరియా యాప్ వినియోగంపై క్షేత్రస్థాయిలో సహాయం అందించాలని పేర్కొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నచోట పరిష్కారం చూపాలని, నిర్మాణాల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, భైంసా సమీప జాతీయ రహదారిపై ప్రమాదకర బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, బాసర వంతెనను ప్రమాదరహితంగా తీర్చిదిద్దాలని కోరారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ మ్యాప్‌లు లేని 14 గ్రామాల్లో సర్వేలు, 70 గ్రామాల్లో రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. శాఖల వారీగా అధికారులు తమ పురోగతిని వివరించారు. జిల్లాలో 1.74 లక్షల జాబ్‌కార్డుదారులకు ఉపాధి కల్పిస్తున్నట్లు, ఇందిరమ్మ ఇండ్ల కింద 2,136 గృహాలు పూర్తిచేసి రూ.146 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకానికి రూ.17.74 కోట్లు వ్యయం చేసినట్లు, 20 పీఎం శ్రీ పాఠశాలలకు రూ.1.34 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లాలో 2.49 లక్షల రేషన్ కార్డుల ద్వారా ప్రతి నెల ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు, 41,950 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వివరించారు. పీఎం కిసాన్ పథకం కింద 53 వేల మంది రైతులకు రూ.32 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.
ఈ సమావేశంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్‌వో రాథోడ్ రమేష్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ప్లాంటేషన్ పనులను ప్రారంభించిన డిఎఫ్ఓ బాలమణ

బెజ్జూర్ (వుదయం ప్రతినిధి )బెజ్జూర్ రేంజ్ పరిధిలోని పాపన్నపేట బీట్ లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీశాఖ అధికారిని బాలమని మొక్కలు నాటి పనులు ప్రారంభించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ప్లాంటేషన్లలో నాటిన మొక్కలకు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు అనుగుణంగా మొక్కలు నాటి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ అప్పయ్య , ఎఫ్ ఆర్ ఓ శ్రావణ్ కుమార్, ఎఫ్ఎస్ఓ సఫియా బేగం ఎఫ్ బి ఓ గోపాల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వద్దు-జూట్ బ్యాగ్ లు ముద్దు

- జన్నారం ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ వికాస్



జన్నారం,జూలై 3(వుదయం విలేఖరి) పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు వద్దని-ప్రతి ఒక్కరు బట్ట(జూట్) సంచులు వాడాలని జన్నారం రేంజ్ అధికారి వికాస్ అన్నారు. ప్లాస్టిక్ రహిత దినోత్సవ సందర్భంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని జన్నారం గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో వికాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు భూమిలో కరగడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని,అదే ఒక బట్ట సంచి కేవలం 6 నెలల్లోనే భూమిలో కరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ బట్ట సంచులే వాడాలని కోరారు. అనంతరం జన్నారం గ్రామస్తులకు బట్ట సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ భోజ నాయక్, సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్,రాజలింగం తదితరులు పాల్గొన్నారు.




## అమెరికా, ఐరోపా టికెట్ల ధరలు తగ్గాయ్: ఎయిరిండియా




విమాన ఇంధన (ఏటీఎఫ్) ధర బాగా పెరిగినప్పుడు అంతర్జాతీయ విమాన టికెట్లపై విధించిన ఇంధన సర్‌ఛార్జీని టాటా గ్రూప్ సంస్థ ఎయిరిండియా తాజాగా కొంతమేర తగ్గించింది. ముడిచమురు ధర పశ్చిమాసియా యుద్ధం ముందుస్థాయికి తగ్గడం ఇందుకు కారణం. ఫలితంగా అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) దేశాలకు వెళ్లి, వచ్చే విమానాల్లో టికెట్ల ధరలు కొంతమేర తగ్గుతున్నాయి.

# మారుతీ సుజుకీ నూతన ప్లాంటు ప్రారంభం




మారుతీ సుజుకీ ఇండియా హరియాణాలోని ఖర్కోడాలో ఏర్పాటు చేసిన నాలుగో తయారీ కేంద్రాన్ని మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనాయే తకాయిచి గురువారం ప్రారంభించారు. దిల్లీలో జరిగిన భారత్–జపాన్ సంయుక్త ఆర్థిక వేదిక నుంచి ఇద్దరు నేతలు ఈ ప్లాంటును దృశ్యమాధ్యమ పద్ధతిలో (వర్చువల్‌గా) ప్రారంభించారు. సభనుద్దేశించి సుజుకీ మోటార్ కార్పొరేషన్ డైరెక్టర్, అధ్యక్షుడు తోషిహిరో సుజుకీ మాట్లాడుతూ కంపెనీ నిర్మించిన అత్యంత అధునాతన కార్ల తయారీ కేంద్రం ఇది అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏడాదికి 5 లక్షల వాహనాల తయారీ సామర్థ్యంతో నిర్మించగా, క్రమంగా 10 లక్షల వాహనాలకు పెంచడం ద్వారా ఈ ప్లాంటు ప్రపంచంలోనే అతిపెద్ద కార్ల తయారీ కేంద్రాల్లో ఒకటిగా నిలవనుందని.. భారత్–జపాన్ భాగస్వామ్యం–మేకిన్ ఇండియా చొరవకు నిదర్శనమని తెలిపారు.

## మిగులు పండ్లు, గుజ్జుతో ఇథనాల్ ఉత్పత్తి



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పండ్ల మిగులును వినియోగించుకుని, ఇథనాల్ తయారీ కోసం సాంకేతిక, వాణిజ్య సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సీఎస్ఐఆర్–ఎన్ఐఐఎస్‌టీ, హైదరాబాద్‌కు చెందిన బయోటెక్ స్టార్టప్ 3కజిన్‌ల్యాబ్స్ (3సీఎల్) ఒప్పందం కుదుర్చుకున్నాయి. తిరువనంతపురంలో సీఎస్ఐఆర్ డైరెక్టర్ డాక్టర్ సి.ఆనందరామకృష్ణన్, 3సీఎల్ ఎండీ పి.శ్రీనివాస్ ఈ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. పండ్ల గుజ్జు, రసాల నుంచి ఇథనాల్ ఉత్పత్తి చేసే ప్రక్రియను వాణిజ్యపరంగా విస్తరించేందుకు 150–200 లీటర్ల సామర్థ్యంతో పైలెట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు. వృథా అయ్యే పండ్లకు విలువ చేకూర్చడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వ ఇథనాల్ కలిపిన పెట్రోల్ కార్యక్రమానికి ఇది దోహదం చేస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## పబ్లిక్ ఇష్యూకు రత్నదీప్ సూపర్‌మార్కెట్స్




హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆహార, నిత్యావసరాల రిటెయిల్ సంస్థ రత్నదీప్ రిటెయిల్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. రూ.400 కోట్లు సమీకరించే లక్ష్యంతో తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు అనుమతి కోరుతూ ముసాయిదా పత్రాలను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ఐపీఓలో తాజా షేర్ల జారీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా ప్రమోటర్లు సందీప్ అగర్వాల్, మనీశ్ భార్తియా, మితేశ్ భార్తియా, యాస్ అగర్వాల్, కవితా అగర్వాల్ తమ వాటా షేర్లలో కొంతమేర (1.49 కోట్ల షేర్లు) విక్రయించనున్నారు. ఐపీఓకు ముందే (ప్రి–ఐపీఓ) రూ.70 కోట్ల విలువైన షేర్లను కంపెనీ జారీ చేసే అవకాశం ఉంది. ఇందులో షేర్లకు పూర్తి స్థాయిలో స్పందన లభిస్తే... ఐపీఓలో తాజా షేర్ల పరిమాణం తగ్గుతుంది. నిధుల వినియోగం: సమీకరించే నిధుల్లో రూ.260 కోట్లను రత్నదీప్, నేషనల్‌మార్ట్ పేరుపై కొత్త విక్రయ కేంద్రాలు తెరిచేందుకు; రూ.40 కోట్లను రుణాల చెల్లింపునకు, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనుంది. కార్యకలాపాలు.. ఆదాయాలు: 2026 మార్చి 31 నాటికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో రత్నదీప్‌కు మొత్తం 190 విక్రయ కేంద్రాలున్నాయి. రత్నదీప్ (సూపర్ మార్కెట్లు), రత్నదీప్ సెలెక్ట్ (ప్రీమియం ఫుడ్ స్టోర్లు), నేషనల్ మార్ట్ (హైపర్ మార్కెట్), స్టైల్ మార్ట్ (అందుబాటు ధరల్లో దుస్తుల కోసం) పేర్లతో వీటిని నిర్వహిస్తోంది. 2025–26లో రూ.2,223 కోట్ల ఆదాయంపై రూ.36 కోట్ల లాభం ఆర్జించినట్లు రత్నదీప్ రిటెయిల్ తెలిపింది. పోటీ సంస్థలు: రత్నదీప్ పోటీ సంస్థలైన అవెన్యూ సూపర్ మార్ట్స్ (డి–మార్ట్), విశాల్ మెగా మార్ట్, స్పెన్సర్ రిటెయిల్, ట్రెంట్ ఇప్పటికే స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. లీడ్ మేనేజర్లు: రత్నదీప్ రిటెయిల్ ఐపీఓకు మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్స్, యాక్సిస్ కేపిటల్, డీఏఎం కేపిటల్ అడ్వయిజర్స్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## మూడో రోజూ లాభాల్లోనే..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. ఐటీ, రియాల్టీ, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్స్ సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 78,152.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,502.12) లాభాల్లో ప్రారంభమైంది.



ఆరంభంలో 600 పాయింట్ల మేర లాభాల్లో కదలాడిన సెన్సెక్స్.. మధ్యాహ్నం తర్వాత కాస్త క్షీణించింది. చివరికి 261.79 పాయింట్ల లాభంతో 77,763.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 95.15 పాయింట్ల లాభంతో 24,270.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4179 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## మూడేళ్లలో పూర్తిస్థాయి ఎంఎఫ్ ఉత్పత్తులు




స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఎస్ఐఎఫ్) విభాగంలోకి ప్రవేశించిన తర్వాత, వచ్చే మూడేళ్లలో పూర్తిస్థాయి మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) ఉత్పత్తులు తీసుకురావాలని జియో బ్లాక్‌రాక్ భావిస్తోంది. గిఫ్ట్ సిటీ ద్వారా మరిన్ని ఎస్ఐఎఫ్‌లు, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు), ఆఫ్‌షోర్ ఇన్వెస్ట్‌మెంట్ ఉత్పత్తుల్లోకీ విస్తరించడానికి సిద్ధమవుతున్నట్లు జియో బ్లాక్‌రాక్ ఏఎంసీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ (సీఐఓ) రిషి కోహ్లి వెల్లడించారు. తమ తొలి ప్రిజం హైబ్రిడ్ లాంగ్–షార్ట్ ఫండ్‌ను ప్రవేశపెట్టిన తర్వాత, వచ్చే ఏడాదిలో ఈక్విటీ లాంగ్–షార్ట్ విభాగంలో కనీసం మరో ఎస్ఐఎఫ్‌ని ప్రారంభించాలని కంపెనీ యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రిజం ఎస్ఐఎఫ్ అనేది మల్టీ–స్ట్రాటజీ హైబ్రిడ్ పథకం. ఫండ్ స్థాయి రిస్క్‌ను 2 శాతానికి పరిమితం చేస్తూనే, 9–11% వార్షిక రాబడి అందించేలా రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. ఎస్ఐఎఫ్‌ల కోసం రూ.10 లక్షల కనీస పెట్టుబడి పరిమితి ఉన్నందున, ఈ ఉత్పత్తిని సంప్రదాయ మ్యూచువల్ ఫండ్‌లు, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) మధ్యగా ఉండే 'మిస్సింగ్ మిడిల్'గా ఆయన అభివర్ణించారు. జియో బ్లాక్‌రాక్ ప్రస్తుతం రూ.18,000 కోట్ల విలువైన ఆస్తులను నిర్వహిస్తోంది. ఇందులో రూ.12,500 కోట్లు డెట్ – ఆదాయ పథకాల రూపంలో ఉండగా, రూ.5,500 కోట్లు ఈక్విటీ పథకాల్లో ఉన్నాయి. ఈ ఏఎంసీ వద్ద 14 పథకాలు ఉన్నాయి. కాగా ఎస్ఐఎఫ్ దీని 15వ ఉత్పత్తి. ఈ నెల 13న ఎన్ఎఫ్ఓ ముగియనుంది. స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ పరిశ్రమ సుమారు రూ.14,000 కోట్ల ఆస్తుల స్థాయికి చేరుకుందని, ప్రతి నెలా రూ.500 కోట్లకు పైగా విస్తరిస్తోందని కోహ్లి వెల్లడించారు. జియో బ్లాక్‌రాక్ ఏఎంసీ ముకేశ్ అంబానీ ఆధ్వర్యంలోని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, అంతర్జాతీయ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థ బ్లాక్‌రాక్ మధ్య కుదిరిన ఉమ్మడి భాగస్వామ్య సంస్థ. త్వరలో ఈటీఎఫ్‌నూ ప్రవేశపెట్టాలని భావిస్తోంది. గిఫ్ట్ సిటీ కోసం 10 అవుట్‌బౌండ్ ఉత్పత్తులను ఎంపిక చేసింది.




## రెండో స్థానంలో ప్రజ్ఞానంద



గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జరుగుతున్న జాగ్రెబ్ అంచె టోర్నీలో భారత స్టార్ ప్రజ్ఞానంద ఉమ్మడిగా రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ర్యాపిడ్ విభాగం తొలి గేమ్‌లో టాప్ సీడ్ విన్సెంట్ కీమర్ (జర్మనీ)పై గెలిచిన ప్రజ్ఞానంద.. తర్వాత మాక్సిమ్ లాగ్రెవ్ (ఫ్రాన్స్), దొమ్మరాజు గుకేశ్‌లతో గేమ్‌లను డ్రాగా ముగించాడు. ఫిరౌజా అలీరెజా (ఫ్రాన్స్) 5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ప్రజ్ఞానంద, లాగ్రెవ్ (ఫ్రాన్స్), కీమర్, అనీష్ గిరి (నెదర్లాండ్స్) తలా 4 పాయింట్లతో ఉమ్మడిగా రెండో స్థానంలో ఉన్నారు. గుకేశ్, బొగ్డాన్ డానియెల్ (రొమేనియా) చెరో మూడు పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు.


# ధోని, జకోవిచ్..

## అరుదైన లక్షణం కలిగిన ప్లేయర్లు: దీప్తి శర్మ



టీమ్‌ఇండియాకు మూడు ఐసీసీ ట్రోఫీలను అందించిన ఏకైక కెప్టెన్ ఎంఎస్ ధోని కాగా.. 24 గ్రాండ్ స్లామ్‌లను సాధించిన టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్. వీరిద్దరిలో కామన్‌గా ఓ అద్భుతమైన లక్షణం ఉందని టీమ్‌ఇండియా మహిళా క్రికెటర్ దీప్తి శర్మ తెలిపారు. టీ20 ప్రపంచ కప్ కోసం దీప్తి శర్మ ఇంగ్లాండ్‌లోనే ఉన్నారు. టీమ్‌ఇండియా లీగ్ స్టేజ్‌లోనే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. అయితే, తన జీవితంలో తొలిసారి వింబుల్డన్ మ్యాచ్‌ను చూసినట్లు దీప్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జకోవిచ్, ధోని మధ్య సారూప్యతలను వెల్లడించింది. "జకోవిచ్ విషయంలో ప్రతి ఒక్కరూ అతడి మానసిక బలం గురించి మాట్లాడతారు. ఎప్పుడూ ఎవరికీ తలొగ్గే రకం కాదు. పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా సరే చివరి వరకూ పోరాడతాడు. ఇదే నైజం ఎంఎస్ ధోనిసర్‌లోనూ చూశా. చాలా ప్రశాంతంగా ఉంటూ క్లిష్టమైన సవాళ్లను అధిగమించాడు. ఎంత ఒత్తిడి ఉన్నా సరే ఎదుర్కొన్న తీరు మాత్రం అద్భుతం. మరే క్రికెటర్‌లోనూ ఇలాంటి గుణం కనిపించలేదు. చాలా సులువుగా ఒత్తిడిని హ్యాండిల్ చేస్తాడు. ఈ గుణాన్ని ధోని, జకోవిచ్‌లో మాత్రమే చూశా. వారిద్దరి నుంచి మనం నేర్చుకోవాల్సిన కీలక అంశం ఇదే" "వింబుల్డన్ లో మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడాలని అనుకొనేదాన్ని. ఇప్పటికి కుదిరింది. ఇలాంటి అద్భుతమైన వేదికపై మ్యాచ్‌ను చూడటం ఎంతో గొప్పగా అనిపిస్తోంది. నేను చాలా సార్లు టీవీల్లో చూశా. కానీ, తొలిసారి ప్రత్యక్షంగా చూడటం మాత్రం బాగుంది. ఇక్కడి వాతావరణం, ప్రేక్షకుల హడావుడి, ప్రతి షాట్‌కు వచ్చే ఎనర్జీ ఆస్వాదించా. నా ఫేవరెట్ టెన్నిస్ ప్లేయర్ జకోవిచ్. అతడిని ఫాలో అవుతూ ఉంటా. మైదానంలో, బయట అతడి పోరాటం ఎప్పుడూ స్ఫూర్తిదాయకమే. ఫెదరర్, నాదల్ రఫేల్ వంటి దిగ్గజ ప్లేయర్ల ఆటను చూస్తూ పెరిగా. వారి ఆటనూ ఆస్వాదించా. అయితే, ఇప్పుడు నా ఫేవరెట్ మాత్రం జకోవిచ్. వింబుల్డన్ మ్యాచ్‌ను సచిన్ తెందుల్కర్, రవిశాస్త్రి, సునీల్ గావస్కర్‌తో కలిసి వీక్షించాలనుంది. వారికి ఆటపట్ల ఉన్న నాలెడ్జ్ సూపర్" అని దీప్తి ఓ ఇంటర్వ్యూలో వివరించారు.

## కరీంనగర్ హ్యాట్రిక్



టీజీ20 లీగ్‌లో కరీంనగర్ డైమండ్స్ జోరు కొనసాగిస్తోంది. గురువారం ఆ జట్టు రంగారెడ్డి రైజర్స్‌పై 58 పరుగుల తేడాతో నెగ్గి, టోర్నీలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన రాహుల్ రాదేశ్ (72; 37 బంతుల్లో 7×4, 4×6)తో పాటు హృషికేశ్ సింహ (60; 38 బంతుల్లో 5×4, 3×6) బ్యాట్‌తో మెరవడంతో మొదట కరీంనగర్ 5 వికెట్లకు 230 పరుగుల భారీ స్కోరు సాధించింది. తన్మయ్ అగర్వాల్ (29), సాత్విక్ రెడ్డి (24), చందన్ సహాని (20) రాణించారు. రైజర్స్ బౌలర్లలో తనయ్ జడ్డు 2 వికెట్లు తీశాడు. అనంతరం నారాయణ తేజ (3/25), రత్లావత్ దినేశ్ (2/25), శుభమ్ (2/38)ల ధాటికి తడబడిన రంగారెడ్డి 20 ఓవర్లలో 9 వికెట్లకు 172 పరుగులే చేయగలిగింది. ఆదిత్య జవ్వాజి (48; 31 బంతుల్లో 4×4, 3×6), ఆర్యన్ కరియప్ప (30 నాటౌట్; 20 బంతుల్లో 1×4, 2×6) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌లో అనురాగ్ నల్గొండ నైట్స్, మెదక్ ఫాల్కన్స్.. రాత్రి జరిగే మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్, వరంగల్ వారియర్స్ తలపడనున్నాయి. కరీంనగర్ డైమండ్స్: 230/5 (రాదేశ్ 72, హృషికేశ్ 60, తన్మయ్ 29, సాత్విక్ 24; తనయ్ జడ్డు 2/48, తనయ్ త్యాగరాజన్ 1/32, నితిన్ సాయి 1/49); రంగారెడ్డి రైజర్స్: 172/9 (ఆదిత్య 48, కరియప్ప 30 నాటౌట్, జ్ఞాన ప్రకాశ్ 23; నారాయణ తేజ 3/25, దినేశ్ 2/25, శుభమ్ 2/38, ఆశిష్ 1/19, సతీశ్ కుమార్ 1/24).

## వైభవ్‌ను ఎప్పుడు బరిలోకి దింపుతారు?..



వైభవ్ సూర్యవంశీ అరంగేట్రంపై క్రికెట్ ప్రపంచం ఇప్పుడు రెండుగా చీలిపోయింది. కొందరేమో అతడిని వెంటనే తుది జట్టులోకి తీసుకోవాలని కోరుతుంటే.. మరికొందరేమో డ్రెస్సింగ్ రూమ్‌ను అలవాటు చేయాలని సూచిస్తున్నారు. సంజు శాంసన్ వరుసగా మూడు మ్యాచుల్లో విఫలం కావడంతో.. వైభవ్‌ను ఎంపిక చేసేందుకు ఇదే మంచి తరుణమని మరికొందరి వాదన. అంతర్జాతీయ క్రికెట్‌కు వైభవ్ సిద్ధమే కానీ.. అరంగేట్రం చేయడానికి అందరికీ ఒకటే ప్రాసెస్ ఉంటుందని భారత అసిస్టెంట్ కోచ్ డస్కటే వెల్లడించాడు. ప్రిన్స్ యాదవ్, సూర్యాంశ్ డెబ్యూ చేసిన సంగతి తెలిసిందే. ఆ వ్యాఖ్యలపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ విభేదించాడు. వైభవ్‌కు మద్దతుగా నిలిచాడు. 'వైభవ్‌ను ఎప్పుడు బరిలోకి దింపుతారు? ఐర్లాండ్‌తో సిరీస్ అతడికి మంచి అవకాశం. కానీ, ఆడించలేదు. అది అత్యంత దురదృష్టకరం. సూర్యవంశీ కూడా ఇతర ఆటగాళ్ల మాదిరిగానే అరంగేట్ర ప్రక్రియను అనుసరించాల్సిందేనని చెప్పిన భారత కోచ్‌తో నేను విభేదిస్తున్నాను. ఐపీఎల్‌లో అతడి ఆటను చూశాక.. ఇంకా ఆగడం ఎందుకు? ఐర్లాండ్‌పై ఆడిస్తే బాగుండేది. కాస్త అనుభవం వచ్చేది కదా. ఆ సిరీస్‌ను భారత్ ఓడిపోయింది. ఇంగ్లాండ్‌తో తొలి టీ20 రద్దు అయింది. ఇలాంటప్పుడే టీమ్‌ఇండియా బలంగా పుంజుకోవాలి. యూకేలో దూకుడుగా ఆడేందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను అమలు చేయాలి. అక్కడ కూడా 250 లేదా 260 పరుగులు చేయలేరు. ఆ పిచ్‌లపై 160 రన్స్ కూడా మంచి స్కోరే అవుతుంది. అందుకు తగినట్టుగా వ్యూహాలను అమలు చేయాలి" అని డివిలియర్స్ సూచించాడు.

## నేనెప్పుడూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోను: క్రిస్టియానో రొనాల్డో

క్రిస్టియానో రొనాల్డో అంతర్జాతీయ ఫుట్‌బాల్ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతాడని అతడి సోదరి చేసిన పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. వరల్డ్ కప్ ముగిసేలోపే నిర్ణయం ప్రకటిస్తాడని అందులో ఆమె పేర్కొంది. రౌండ్ 32లో క్రొయేషియాతో మ్యాచ్‌కు ముందు ఆమె ఈ పోస్టు చేయడంతో ఏమవుతుందోనని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే.. క్రొయేషియాపై పోర్చుగల్ విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌కు చేరుకుంది. మ్యాచ్ అనంతరం రొనాల్డో మాట్లాడుతూ.. తన రిటైర్‌మెంట్‌పై వస్తోన్న ప్రచారాన్ని ఖండించాడు. వరల్డ్ కప్ తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశాడు. "నేనెప్పుడూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోను. ఏదైనా సరే టోర్నీ ముగిసిన తర్వాతే డిసైడ్ చేస్తా. క్రొయేషియా ఆటగాడు లూకాతో కలిసి నేను చాలా ఏళ్లుగా ఆడా. మా వయసు కూడా దాదాపు ఒకటే. అతడు దిగ్గజ ఆటగాడు. ఇప్పటికీ ఉత్సాహంగా ఉన్నాడు. ఇప్పటికే ఈ విషయం అతడికి చాలా సార్లు చెప్పా. అతడిని ఇలా చూడటం చాలా సంతోషంగా అనిపించింది" అని క్రిస్టియానో తెలిపాడు. క్రొయేషియాపై గోల్



కొట్టిన రొనాల్డో (15).. ప్రపంచ కప్‌ల్లో అత్యధిక గోల్స్ చేసిన నాలుగో ప్లేయర్‌గా కొనసాగుతున్నాడు. లియోనెల్ మెస్సి (19), ఎంబాపె (18) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. ప్రిక్వార్టర్స్‌లో స్పెయిన్‌తో పోర్చుగల్ తలపడనుంది. క్రొయేషియాతో (POR vs CRO) మ్యాచ్‌లో తమకు వీడియో అసిస్టెంట్ రిఫరీ నిర్ణయాలు అనుకూలంగా రావడం అదృష్టంగా భావిస్తున్నామని పోర్చుగల్ కోచ్ రాబెర్టో మార్టినెజ్ వ్యాఖ్యానించాడు. "వీఏఆర్ నిర్ణయాల్లో పొరపాటే లేదు. అదృష్టవశాత్తూ మాకు అనుకూలంగా వచ్చాయి. మాకు పెనాల్టీ కిక్ రావడంలో ఎలాంటి తప్పుడు నిర్ణయం లేదు. క్రొయేషియా కోచ్ శ్రమను నేను అర్థం చేసుకోగలను. కానీ, ఈ మ్యాచ్‌లో ఒక్కరే విజేతగా నిలుస్తారనేది కాదనలేని వాస్తవం" అని మార్టినెజ్ తెలిపాడు.

# వుదయం సినిమా

MOVIE TIME!

## రాజకీయ నాయకుడు - మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు



వుదయంసినిమా: ఎన్టీఆర్ జీవితాన్ని పాఠ్యగ్రంథంగా చేర్చాలి, టీడీ జనార్ధన్ ఓ అరుదైన నిబద్ధత కలిగిన ఆంధ్రుల ఆరాధ్య దైవంగా వెండితెరపై మూడున్నర దశాబ్దాల పాటు వెలిగి తెలుగువారి గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించిన నందమూరి తారక రామారావు రాజకీయ నాయకుడిగా రాష్ట్ర దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని, అటువంటి వ్యక్తి పేరిట నెలకొల్పిన అవార్డును నిజాయితీపరుడు, నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుడు టిడి జనార్ధన్ కు అందించడం సముచితమని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

## 'జైలర్ 2' బాక్సాఫీస్ వేటకి సిద్ధమైన తలైవా



వుదయం సినిమా: సూపర్‌స్టార్ రజనీకాంత్ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'జైలర్' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంతటి ఘనవిజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్ మూవీకి సీక్వెల్‌గా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'జైలర్ 2'. సన్ పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంపై ట్రేడ్ వర్గాలతో పాటు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన నిర్మాణానంతర (పోస్ట్ ప్రొడక్షన్) పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ గురువారం సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను దసరా కానుకగా అక్టోబరు 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేసింది. సరిగ్గా పండుగ సీజన్‌లో తలైవా బాక్సాఫీస్ బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల వద్ద వినోదాల పండుగ ఖాయమని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. 'జైలర్' పార్ట్ 1 ను మించేలా దర్శకుడు నెల్సన్ ఈ సీక్వెల్‌ను మరింత పవర్‌ఫుల్‌గా ముస్తాబు చేసినట్లు సమాచారం.

## 'ది ప్యారడైజ్' రిలీజ్ ఎప్పుడంటే ?



వుదయం సినిమా: నేచురల్ స్టార్ నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ప్యారడైజ్'. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ మధ్య రిలీజ్ చేసిన గ్లిమ్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది ప్యారడైజ్. అయితే ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 21న విడుదల చేయాలని చిత్ర బృందం భావించింది. కానీ షూటింగ్ పెండింగ్ కారణంగా పోస్ట్ పోన్ అయింది.నెక్స్ట్ రిలీజ్ ఎప్పుడనేదానిపై ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు మేకర్స్. అయితే 'ది ప్యారడైజ్' రిలీజ్ డేట్‌పై ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్ కు ఒక కీలక అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 25 శుక్రవారం నాడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల చేయడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తుందట. దీనికి ఒక రోజు ముందే అంటే సెప్టెంబర్ 24 గురువారం నాడే భారీ స్థాయిలో ప్రీమియర్ షోస్ ప్లాన్ చేస్తున్నారు. రిలీజ్ కు కావాల్సిన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాల్సిందిగా కోరింది. అయితే చిత్రానికి సంబంధించి మిగిలి ఉన్న పనులన్నీ అనుకున్న సమయానికి పూర్తయితేనే ఈ తేదీల్లో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండటంతో మేకర్స్ ప్లాన్ చేసినట్లుగానే సెప్టెంబర్ 25న థియేటర్లలో ఈ సినిమా సందడి చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

## విశ్వంభర.. రిలీజ్ డేట్ ఫిక్స్..!



వుదయం సినిమా: నేచురల్ స్టార్ నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ప్యారడైజ్'. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ మధ్య రిలీజ్ చేసిన గ్లిమ్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది ప్యారడైజ్. అయితే ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 21న విడుదల చేయాలని చిత్ర బృందం భావించింది. కానీ షూటింగ్ పెండింగ్ కారణంగా పోస్ట్ పోన్ అయింది.నెక్స్ట్ రిలీజ్ ఎప్పుడనేదానిపై ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు మేకర్స్. అయితే 'ది ప్యారడైజ్' రిలీజ్ డేట్‌పై ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్ కు ఒక కీలక అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 25 శుక్రవారం నాడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల చేయడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తుందట. దీనికి ఒక రోజు ముందే అంటే సెప్టెంబర్ 24 గురువారం నాడే భారీ స్థాయిలో ప్రీమియర్ షోస్ ప్లాన్ చేస్తున్నారు.

## "బాలన్ - ది బాయ్ " సినిమాపై ప్రశంసలు కురిపించిన లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం



వుదయం సినిమా: గ్రాండియర్ ఫిలిం మేకింగ్ కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మించిన మూవీ "బాలన్ ది బాయ్". ఈ చిత్రానికి "ఆవేశం" ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్ తో "మంజుమ్మెల్ బాయ్స్" చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహించారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరించారు. ఇటీవలే ఈ సినిమా హిందీతో పాటు మలయాళం, తెలుగు, కన్నడ, తమిళంలో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. "బాలన్ ది బాయ్" సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ డిస్ట్రిబ్యూట్ చేసింది. ఈ సినిమా తెలుగులో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. హీరో నాగచైతన్యతో పాటు పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు "బాలన్ ది బాయ్" సినిమాకు సపోర్ట్ గా నిలిచారు. మలయాళంలో డైరెక్టర్ ప్రియదర్శన్ అప్రిషియేట్ చేశారు. మరోవైపు కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, జ్యోతిక దంపతుల ప్రశంసలు అందుకుందీ మూవీ. తాజాగా లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం ""బాలన్ ది బాయ్" సినిమా స్పెషల్ స్క్రీనింగ్ కు హాజరైన డైరెక్టర్ మణిరత్నం ఈ చిత్రాన్ని తిలకించారు. ఈ సినిమా స్క్రిప్ట్ ను, నటీనటుల పర్ ఫార్మెన్స్ ను మణిరత్నం అభినందించారు. మణిరత్నం ప్రశంసలు ఎంతో విలువైనవిగా భావిస్తున్నట్లు మూవీ టీమ్ ప్రకటించారు. ఇండియన్ సినిమా గర్వించే దర్శకుడు మణిరత్నం నుంచి తమ సినిమాకు ప్రశంసలు రావడం సంతోషంగా ఉందని "బాలన్ ది బాయ్" టీమ్ తెలిపారు.



## 'శ్రీనివాస మంగాపురం' జూలై 30న థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్

వుదయంసినిమా: సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్‌బాబు అన్న కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని అజయ్ భుపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానిని కూడా ఈ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో సీనియర్ నటుడు డాక్టర్ మోహన్ బాబు పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నారు. నిర్మాత పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అశ్విని దత్ సమర్పిస్తున్నారు. ఆకట్టుకునే ప్రచార చిత్రాలు, వీడియోలతో ఈ సినిమా ఇప్పటికే మంచి ఆదరణను పొందుతోంది.

ఈ రోజు చిత్ర బృందం సినిమా విడుదల తేదీని ప్రకటించింది. ఈ చిత్రం జూలై 30న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటివరకు విడుదలైన మూడు పాటలు, టీజర్లు, పోస్టర్లకు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది.

అజయ్ భూపతి శ్రీనివాస మంగాపురంను సరికొత్తగా తెరకెక్కిస్తున్నారు. తన మార్క్ ఇంటెన్సిటీకి అందమైన ప్రేమ కథ, పవర్‌ఫుల్ యాక్షన్‌ను జోడిస్తూ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటల్లో జయకృష్ణ ఘట్టమనేని, రాషా తడానీ తమ క్యూట్ లుక్స్‌తో పాటు ఆకట్టుకునే నటనతో మంచి ఇంప్రెషన్ క్రియేట్ చేశారు.ఈ చిత్రం అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందుతోంది. జయకృష్ణ ISC సినిమాటోగ్రఫీని నిర్వహించగా, జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. మాధవ్ కుమార్ గుళ్ళపాటి ఎడిటర్‌గా వ్యవహరిస్తుండగా, సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైనర్.

రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడంతో ప్రచార కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయడానికి చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

## 'ఏముందో ఏమో' సాంగ్ రిలీజ్

వుదయం సినిమా: సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న థ్రిల్లింగ్ 'కామాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ PVT LTD బ్యానర్ పై వడ్డేపల్లి శ్రీ వాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ హార్ట్ టచింగ్ మెలోడీ ప్రేమ, ఎదురుచూపుల భావాలను ఎంతో అందంగా ఆవిష్కరిస్తుంది.




## 'సిగ్మా' జూలై 31 గ్రాండ్ గా రిలీజ్

వుదయం సినిమా: లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ నిర్మిస్తున్న 'సిగ్మా' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దర్శకుడిగా జేసన్ సంజయ్ అరంగేట్రం చేస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్ హీరోగా నటిస్తున్నారు. తాజాగా సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జూలై 31న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కె.ఎం. తమిళ్ కుమరన్ మాట్లాడుతూ... "సిగ్మా ఇప్పుడు ఫైనల్ షేప్ తీసుకుంటుండటం మాకు ఎంతో సంతృప్తిని ఇస్తోంది. జేసన్ సంజయ్‌ను దర్శకుడిగా పరిచయం చేయడం మా కోసం ఎంతో ప్రత్యేకమైన అనుభవం. ఇది ఆయన తొలి చిత్రం అయినప్పటికీ, ప్రతి దశలో ఆయన చూపించిన స్పష్టత, నమ్మకం, క్రమశిక్షణ, అనుభవజ్ఞుడైన దర్శకుడిని తలపించాయి. సందీప్ కిషన్‌తో పాటు నటీనటులు, సాంకేతిక నిపుణులు, చిత్ర బృందం అందరూ ఎంతో అంకితభావంతో పనిచేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు 'సిగ్మా'ను తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం."దర్శకుడు జేసన్ సంజయ్ మాట్లాడుతూ... "డబ్బింగ్ పూర్తి కావడం మా ప్రయాణంలో ఎంతో సంతృప్తినిచ్చే మైలురాయి. ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు 'సిగ్మా'ను తీసుకురావడానికి మరో అడుగు దగ్గరయ్యాం. నా విజన్‌ను నమ్మి, పూర్తి సృజనాత్మక స్వేచ్ఛ ఇచ్చిన మా నిర్మాత సుభాస్కరన్ సర్, జి.కె.ఎం. తమిళ్ కుమరన్ సర్, లైకా ప్రొడక్షన్స్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. వారి ప్రోత్సాహం వల్లనే నేను అనుకున్న విధంగా ఈ సినిమాను తెరకెక్కించగలిగాను. సందీప్ కిషన్, నటీనటులు, సాంకేతిక బృందం, యూనిట్ సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడు మా పూర్తి దృష్టి పోస్ట్ ప్రొడక్షన్ పనులపైనే ఉంది. అవి శరవేగంగా జరుగుతున్నాయి. జూలై 31న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు 'సిగ్మా'ను తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం."

భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న 'సిగ్మా'లో సందీప్ కిషన్ సరసన ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు థాసన్, యోగ్ జాపీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ కె.ఎల్ ఎడిటింగ్, హరిహరసుధన్ విజువల్ ఎఫెక్ట్స్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.